www.suryaa.com
18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 28 జూలై 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 277
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం శుద్ధ చవితి రా.11.52 వరకు, పుబ్బ రా.7.04 వరకు వర్జ్యం రా.2.43 నుంచి 4.25 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.30 నుంచి 1.22 వరకు తిరిగి 3.06 నుంచి 3.58 వరకు

## నేషనల్ స్పేస్‌డే నాటికి
# సలహాలివ్వండి

● నమో యాప్ ద్వారా సూచనలు పంపండి
● శుభాంశు శుక్లా ప్రయాణం దేశ ప్రజలకు గర్వకారణం
● పిల్లల్లో సైన్స్, అంతరిక్షం గురించి కొత్త ఉత్సుకత
● 124వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోడీ



దేశమంతటా పిల్లల్లో అంతరిక్షం పట్ల కొత్త ఉత్సుకత పెరుగుతోందని నేడు అంతరిక్ష రంగంలో 200కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీ బాత్ 124వ ఎపిసోడ్‌లో ప్రసంగించిన ప్రధాని, ఇటీవల అంతరిక్షం నుంచి తిరిగి వచ్చిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాపై ప్రశంసలు కురిపించారు. ఆయన ప్రయాణం దేశ ప్రజలకు గర్వకారణమన్నారు.

---

థాయ్‌ల్యాండ్-కంబోడియా
## యుద్ధాం ఆపేశా


6 లో

● అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన
● ఇరుదేశాల మధ్య హైటెన్షన్ వాతావరణం
● శాంతి చర్చలకు గ్రీన్ సిగ్నల్

థాయ్‌ల్యాండ్- కంబోడియా మధ్య హైటెన్షన్ వాతావరణం కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగ ప్రవేశం చేశారు. తన మధ్యవర్తిత్వంతో ఈ యుద్ధాన్ని విరమింపజేస్తున్నట్లు ప్రకటించారు.

---

## కొత్త పాలసీలతో పెట్టుబడులకు
# ఏపీ అనుకూలం



2 లో

పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ కు చెందిన కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమల్లో ఉన్నాయని వెల్లడించారు.

● డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీలో విస్తృత అవకాశాలు
● సింగపూర్‌లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్న హైకమిషనర్ శిల్పక్ ఆంబులే
● ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడి
● సింగపూర్‌లో భారత హై కమిషనర్‌తో భేటీలో సీఎం బాబు

---

## ప్రధాని మోడీకి
# వాజ్‌పేయితో పోలికా?

● ఇప్పటి బీజేపీలో చాలా మార్పులు వచ్చాయి ● నలుగురు సభ్యులతో కార్గిల్ సమీక్ష కమిటిని ఏర్పాటు చేయాలన్న తీరు వాజ్‌పేయిది ● ఆపరేషన్ సింధూర్‌పై చర్చిస్తామంటే పారిపోతున్న వైనం మోడీది ● ప్రధానులు వేరు, బీజేపీ పార్టీ వేరు అంటూ జైరాం రమేష్ వ్యాఖ్యలు


6 లో

## షేక్ హసీనాకు భయపడుతున్న యూనస్

● ఇప్పటికే హసీనా బంగ్లాదేశ్‌ను విడిచిపెట్టి ఏడాది ● అయినా పాలక పక్షాన బెదిరింపులకు పాల్పడుతున్న తీరు ● ఎన్నికలు నిష్పక్షికంగా నిర్వహించాలని పెరుగుతున్న డిమాండ్

---

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

---

## గృహ నిర్మాణంపై
# సింగపూర్ సంస్థ ఆసక్తి

● ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఎవర్సెండై సంస్థ ప్రతిపాదన ● తొలిరోజు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస సమావేశాలు ● ఏపీలో పెట్టుబడి అవకాశాల్ని వినియోగించుకోవాలన్న సీఎం



2 లో

---

## పేదల ఆరోగ్యానికి కూటమి
# ప్రభుత్వం ప్రాధాన్యత

● ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం ● గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో వైద్యారోగ్యశాఖ వెంటిలేటర్‌పై ఉంది ● వైసీపీ నేతలు ప్రజారోగ్యాన్ని గాలికొదిలి ప్రజల ఆస్తులను దోపిడీ చేశారు : మంత్రి డోలా


2 లో

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు నెల్లూరు జిల్లా కందుకూరులో రాజేష్ చిల్డ్రన్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి మంత్రి డా.స్వామి ప్రారంభించారు.

---

## తెలుగుజాతి ఎక్కడైనా
# వెలుగుజాతే

కర్మభూమిలో ఎదగండి... జన్మభూమి కోసం నిలవండి

● సింగపూర్ అంటే అభిమానం... అందుకే అమరావతిలో భాగస్వామి చేయాలనుకున్నా ● గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దేందుకే సింగపూర్ వచ్చా ● సింగపూర్ నుంచి ఏపీకి నేరుగా విమాన సర్వీసుల కోసం ప్రయత్నం ● తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం బాబు

విదేశాల్లో స్థిరపడి...సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మరిచిపోకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా తొలి రోజున ఆదివారం స్థానికంగా ఉన్న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో తెలుగు డయాస్పొరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొన్నారు.


3 లో

---

## అంతా ఇంతే!



మళ్లీ పాత హైటెక్ బాబును చూస్తున్నాం!

---

గంగైకొండ చోళపురంలో
## ప్రధాని ప్రత్యేక పూజలు



● గంగా జలంతో అభిషేకం
● తమిళనాడులో ప్రధాని రెండు రోజుల పర్యటన
● వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభించనున్న ప్రధాని మోడీ

వివరాలు-6లో

---

## ప్రభుత్వం మంచి
# ప్రజలకు తెలియాలి

● పథకాల అమలుకు కార్యకర్తలే వారధి కావాలి
● సీఎం చంద్రబాబు పెట్టిన పీ4లో అందరూ భాగస్వాములు కావాలి ● ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో 20 ఏళ్లు వెనకపడ్డాం ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేసే మంచి రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలియజేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.


2 లో

---

## వెంకన్న సన్నిధిలో
# వెంకయ్య


2 లో

భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించిన భారత మాజీ ఉప రాష్ట్రపతి

భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడు తో కలిసి ఆదివారం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో ముచ్చటించారు. అన్నప్రసాదాలు రుచికరంగా, శుభ్రంగా ఉన్నాయని భక్తులు ఆయన వద్ద ఆనందాన్ని వ్యక్తం చేశారు.

---

## పీ-4కు స్పందన ఏదీ?



● సీఎం ముందుకొచ్చినా స్పందించని మంత్రులు, ఎమ్మెల్యేలు ● ముందుకొచ్చిన విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు ● ఇద్దరు పేద బాలికలను దత్తత చేసుకున్న చలసాని
● ఐఐటీ సీటు సాధించిన విద్యార్థులకు సాయం ప్రకటించిన మంత్రి సారథి

వివరాలు-2లో



# ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ విష ప్రచారం

ప్రకాశం /తూర్పు నాయుడుపాలెం, జూలై 27 : ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ, బ్లూ మీడియా అదే పనిగా విషం చిమ్ముతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు మంత్రి స్వామి పంపిణీ చేశారు. కొండపి నియోజకవర్గంలోని 83 మంది లబ్ధిదారులకు రూ.72 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం.ఆర్.ఎఫ్ తో పేదల ప్రాణాలు కాపాడుతున్నారు. పెద్ద మొత్తంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తూ పేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నారు. ప్రజలకు మంచి చేస్తున్న మా ప్రభుత్వంపై వైసీపీ,బ్లూ మీడియా విషం చిమ్ముతోంది. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మేం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుంటే బ్లూ మీడియా పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.143 కోట్లతో హాస్టల్లకు మరమ్మతులు చేస్తున్నాం. 80 శాతం పనులు పూర్తయ్యాయి. వైసీపీ హయాంలో హాస్టల్లకు కనీసం మెయింటెనెన్స్ నిధులిచ్చిన పాపానపోలేదు. గత 5 ఏళ్లలో ఒక్కరోజైనా జగన్ విద్యార్థుల సంక్షేమం గురించి ఆలోచించాడా? హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెట్టాలన్న ఆలోచన జగన్ కి ఎందుకు రాలేదు? మే విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం పెడుతున్నాం. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మొటిక్ కిట్స్ ఇవ్వనున్నాం. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లాకొక ప్రత్యేక వైద్యాధికారిని నియమించాం. గత విద్యా సంవత్సరంలో అనారోగ్యానికి గురైన సుమారు 20 మందికి పైగా విద్యార్థులను ప్రత్యేక వైద్యం అందించి ప్రాణాలు కాపాడాం.

# కొత్త పాలసీలతో పెట్టుబడులకు ఏపీ అనుకూలం

● డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీలో విస్తృతంత అవకాశాలు ● సింగపూర్‌లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్న హైకమిషనర్ శిల్పక్ ఆంబులే ● ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ కంపెనీల ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడి ● సింగపూర్‌లో భారత హై కమిషనర్‌తో భేటీలో సీఎం బాబు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోర్టులు, గ్రీన్ ఎనర్జీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ కు చెందిన కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా ప్రోగ్రెసివ్ పాలసీలు అమల్లో ఉన్నాయని వెల్లడించారు. సింగపూర్ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుతో సింగపూర్‌లో భారత హై కమిషనర్ శిల్పక్ ఆంబులే మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సింగపూర్ ప్రభుత్వంలో, పారిశ్రామిక వేత్తల్లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని భారత హై కమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. వివిధ రంగాల్లో సింగ పూర్ సాధించిన ప్రగతి, వృద్ధి, ఆ దేశంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పాలసీలు, సింగపూర్‌లో భారతీయుల కార్యకలాపాల గురించి భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. ఆరోగ్య రంగం, గ్రీన్ హైడ్రోజన్, ఏవియేషన్, సెమి కండక్టర్స్, పోర్టులు, పారిశ్రామిక రంగాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలపై తెలియజేశారు. భారత్‌తో సింగపూర్ ప్రభుత్వం మంచి సంబంధాలను కలిగి ఉందని శిల్పక్ అంబులే వివరించారు. భారత్‌లో ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు సింగపూర్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని భారత హైకమిషనర్ ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ గతంలో సింగపూర్‌తో కలిసి అమరావతి ప్రాజెక్టును చేపట్టామని.. కొన్ని కారణాల వల్ల రాజధాని ప్రాజెక్టు నుంచి సింగపూర్ వైదొలిగిందని అన్నారు. 2019-24 మధ్య జరిగిన పరిణామాలు దీనికి కారణమయ్యా యన్నారు. ప్రస్తుతం తన పర్యటనలో గతంలో జరిగిన అపో హల్ని తొలగించి రికార్డులను సరిచేసేందుకు ప్రయత్నిస్తానని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అలాగే ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త పాలసీలను, అవకాశాలను భారత హై కమిషనర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే విశాఖలో ఎన్టీపీసీ, కాకినాడలోనూ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు పట్టాలెక్కాయని సీఎం వివరించారు. అలాగే ఇండియా క్వాంటం మిషన్‌లో భాగంగా అమరావతిలో తొలి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలియజేశారు. విశాఖలో దిగ్గజ ఐటీ కంపెనీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకించి రాయలసీమలో డిఫెన్సు, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ సంస్థలు ఏర్పాటు చేసేందుకు అనువైన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. సింగపూర్ నుంచి భారత్‌కు పెట్టుబడులు రావాలని దీనికి ఏపీ గేట్ వేగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఏపీలో పెట్టుబడులకు అవసరమైన సహకారాన్ని అందించాలని సీఎం చంద్రబాబు కోరారు. మరోవైపు సింగపూర్‌లో 83 శాతం మేర పబ్లిక్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని భారత హై కమిషనర్ వివరించారు. దీనిపై ఏపీలో చేపడుతున్న హౌసింగ్ ప్రాజెక్టుల గురించి మంత్రి నారాయణ వివరించారు. అలాగే విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, భవిష్యత్ ఆలోచనల్ని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ భారత హై కమిషనర్‌కు వివరించారు. ఏపీలో ఇప్పటికే ఏర్పాటు అవుతున్న ప్రముఖ విద్యా సంస్థల గురించి తెలిపిన మంత్రి ఏపీకి త్వరలో తరలివచ్చే ప్రతిష్టాత్మక విద్యా సంస్థల ఏర్పాటుకు సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు.

**ఏపీ టెక్ నిపుణులకు ప్రత్యేక డిమాండ్**

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టెక్ నిపుణులకు ఆగ్నేయాసియాలో ప్రత్యేకించి సింగపూర్‌లో డిమాండ్ ఉందని భారత హై కమిషనర్ సీఎంకు వివరించారు. అమెరికా తరహాలోనే ఆగ్నేసియాలోని సింగపూర్ లాంటి దేశాల విద్యార్థుల్ని, టెక్ నిపుణుల్ని ఆకర్షిస్తున్నాయని స్పష్టం చేశారు. ఈ అంశంపై సింగపూర్‌లోని భారత రాయబార కార్యాలయం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని ముఖ్యమంత్రికి తెలియచేశారు.

సింగపూర్ నుంచి ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాల గురించి ఆయన వివరించారు.

ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, షిప్ బిల్డింగ్, పోర్టు కార్యకలాపాల నిర్వహణ, డేటా సెంటర్ల ఏర్పాటు, ఫార్మా తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎంకు వివరించారు.

సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా పసిఫిక్ దిగ్గజ కంపెనీలు ఎస్టీటీ, కెప్పెల్, కాపిటాల్యాండ్, ఈక్వినిక్స్, పీఎస్ఏ తదితర సంస్థల విస్తరణకు అవకాశాలు ఉన్నట్టు వెల్లడించారు. ఏఐ, స్టార్టప్‌లు, వైద్య పరికరాల రంగంలో పరిశోధన, ఏపీ, సింగపూర్ యూనివర్సిటీల మధ్య భాగస్వామ్యం కుదుర్చుకునే అంశంపైనా సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# గృహ నిర్మాణంపై సింగపూర్ సంస్థ సుర్బానా జురాంగ్ ఆసక్తి

● ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఎవర్సెండై సంస్థ ప్రతిపాదన ● తొలిరోజు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస సమావేశాలు ● ఏపీలో పెట్టుబడి అవకాశాల్ని వినియోగించుకోవాలన్న సీఎం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్టు గ్లోబల్ అర్బన్ ఇన్ఫ్రా కంపెనీ సుర్బానా జురాంగ్ స్పష్టం చేసింది. సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆ సంస్థ ప్రతినిధి చెర్‌ఎక్లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో గృహ నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు ముందుకు రావాలని సీఎం సుర్బానా సంస్థను ఆహ్వానించారు. ఏపీలో హౌసింగ్ ఫర్ ఆల్ ప్రాజెక్టుల్లో భాగం కావాలని సీఎం సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టులపై ప్రధానంగా దృష్టిసారించామని ముఖ్యమంత్రి ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 20 పోర్టులు, 15 ఎయిర్ పోర్టులు అందుబాటులోకి వస్తున్నాయని.. లాజిస్టిక్ హబ్ గా ఏపీ తయారవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రాంతాలను ఇండస్ట్రియల్ టౌన్ షిప్‌లుగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ఆలోచనలను వారి ముందుంచారు.

**ఏపీలో పెట్టుబడికి ఎవర్సెండై ఆసక్తి**

మలేషియాకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎవర్సెండై కార్పొరేషన్ భేర్హాద్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తాన్‌శ్రీ ఏ. కె. నాథన్ ముఖ్యమంత్రితో సమావేశం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీతో పాటు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు అంశంపై ఇరువురి మధ్యా చర్చ జరిగింది. ఈ ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్టరీని విశాఖ లేదా కృష్ణపట్నం లో ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ఎవర్సెండై ఛైర్మన్ వివరించారు. దాదాపు 2 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ఫ్యాబ్రికేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు ఎవర్సెండై ప్రతిపాదించింది. ఈ కొత్త ఫ్యాక్టరీను వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతంలో ఏర్పాటు చేసి దేశమంతటా ఫ్యాబ్రికేషన్ ఉపకరణాలను రవాణా చేసేందుకు వీలుగా ఎవర్సెండై ఆలోచన చేస్తోంది. ప్రతిపాదిత పెట్టుబడి ద్వారా రాష్ట్రానికి పరిశ్రమల్లో వృద్ధి, ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంది. అటు అమరావతి రాజధాని నిర్మాణంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోనూ భాగస్వామ్యం అవుతామని ఎవర్సెండై ఆసక్తిని తెలిపింది. అలాగే రాష్ట్రంలోని ఐఐటీ తిరుపతి, ఐఐఐటీ శ్రీ సిటీ వంటి సంస్థలతో కలిసి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ సెంటర్ స్థాపనపైనా ఎవర్సెండై ఛైర్మన్ ముఖ్యమంత్రితో చర్చించారు. గతంలో బుర్జ్ ఖలీఫా, పెట్రోనాస్ టవర్ సహా చెన్నై లోని డీఎల్ఎఫ్ డౌన్ టౌన్ తారామణి ప్రాజెక్టు, గుజరాత్ లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఫ్యాబ్రికేషన్ పనుల్లోనూ పాల్గొన్నట్టు ఎవర్సెండై వివరించింది.

# సీఎం మానస పుత్రిక (పి-4)పై కనిపించని స్పందన

● సీఎం ముందుకొచ్చినా స్పందించని మంత్రులు, ఎమ్మెల్యేలు ● ముందుకొచ్చిన విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, మంత్రి పార్థసారథి ● ఇద్దరు పేద బాలికలను దత్తత చేసుకున్న చలసాని, ● ఐఐటీ సీటు సాధించిన విద్యార్థులకు సాయం ప్రకటించిన మంత్రి సారథి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు అమలులోకి తీసుకువచ్చిన పీ-4 పట్ల శాసన సభ్యుల నుంచి స్పందన కనిపించడం లేదు. ఈ పథకం అమలు పట్ల ప్రజాప్రతినిధులు ఇంత వరకు పెద్దగా దృష్టి సారించ లేదు. ఒకరిద్దరు ఆ పథకం గురించి ప్రస్తావించకుండానే పేదలకు, మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ సొంత నగదు ఖర్చు చేస్తామని ముందుకు వచ్చారే కానీ పీ-4 పథకం పట్ల ఆసక్తి కనపరచలేదు. దీనిపై ఇంత వరకు ఎవరూ బహిరంగ ప్రకటన చేయలేదు. కూటమి ప్రభుత్వంలో ఆర్థికంగా వెసులుబాటు కలిగిన మంత్రులు, శాసన సభ్యులు, ప్రభుత్వ కార్పొరేషన్ల పదవులు నిర్వహిస్తున్న వారి సంఖ్యకు కొదవే లేదు. ఈ పథకం అమలు ద్వారా రెండు రకాల ప్రయోజనాలు కలిగే అవకాశం ఉన్నప్పటికీ, ఇంత వరకు స్పందించకపోవడం పట్ల రాజకీయ పార్టీల్లో చర్చ కొనసాగుతుంది. ఈ పథకానికి ఖర్చు చేసే మొత్తానికి ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు లభించనున్నది. రెండోది ముఖ్యమంత్రి తన సొంత పథకంగా ప్రకటడించడంతో ఆయన నుంచి కూడా మెప్పు పొంద వచ్చు. అయితే స్పందన నామమాత్రంగానే కనపడుతోంది. ఈ పథకం వల్ల రాష్ట్రంలో పేదరికం రూపురేఖలు మారిపోతాయని సీఎం చంద్రబాబు అంటున్నారు. ఆగస్టు 15 వ తేదీనాటికి 15 లక్షల మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేయాలనే లక్ష్యంతో ఆయన అడుగులు వేస్తున్నారు. అంటే.. దాతల ఔదార్యాన్ని స్వీకరించే వారన్నమాట. పేదలకోసం సొమ్ములు ఇచ్చే వారిని మార్గదర్శి అని వ్యవహరిస్తున్నారు. తాను కూడా మార్గదర్శిగా ఉంటానంటూ.. కుప్పం నియోజకవర్గంలో తాను 250 కుటుంబాలను దత్తత తీసుకుంటానని చంద్రబాబు ప్రకటించారు. అయితే ఆయన అనుకుంటున్న లక్ష్యం చేరడానికి ఆగస్టు 15 లోగా ఇంకా కనీసం రెండు లక్షల మంది మార్గదర్శులు ముందుకు రావాలని అధికారులు లెక్కలు తేలుస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా మార్గదర్శులను ఎంపిక చేసే బాధ్యతను కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలని చంద్రబాబునాయుడు అంటున్నారు. అసలు సమస్య ఇక్కడే వస్తోంది. నిజానికి, తెలుగుదేశం పార్టీ, ఇతర కూటమి పార్టీ ఎమ్మెల్యేలు స్థానికంగా పారిశ్రామికవేత్తలను, సంపన్నులను సంప్రదించి.. పీ4లోకి భాగస్వాములను చేయడానికి సుముఖంగా లేరు. ఇలాంటి పని చేస్తే తమకు ఆ పారిశ్రామిక వేత్తల నుంచి తమకు అవసరమైన సమయంలో సాయం లభించకపోవచ్చనే భాధ శాసన సభ్యుల్లో కనపడుతోంది. ఇప్పటి వరకు ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఇద్దరు కూటమి నేతలు తమ వంతు సహకారం అందించారు. వారు కూడా ఈ పథకం గురించి బహిరంగంగా ప్రస్తావించలేదు. విజయ డయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తన పుట్టిన రోజు సందర్భంగా పేదలకు తన వంతుగా సాయం చేస్తానని ప్రకటించారు. ఇద్దరు అనాథ బాలికలను పూర్తిగా దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఆదివారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించదలిచినట్టు ప్రకటించారు. దేశంలోని ఐఐటీల్లో సీట్లు పొందిన ఏపీ మెరిట్ విద్యార్థులకు తాను ఆర్థికంగా సాయం చేస్తానని వెల్లడించారు. సీటు పొందిన ఎస్టీ విద్యార్థికి రూ.1,00,000చ ఎస్సీ విద్యార్థికి రూ.75,000, బీసీ విద్యార్థికి రూ.50,000, ఓసీ విద్యార్థికి రూ.25,000 లు ఇస్తానని ప్రకటించారు. ఈ విద్యార్థులు పట్టదలతో చదివి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని తన వంతుగా ఈ కార్యక్రమం చేపట్టానని మంత్రి సారథి ప్రకటించారు. అయితే ఏపీలో ఆర్థికంగా వెసులుబాటు కలిగిన కూటమి శాసన సభ్యులు ఇంత వరకు దీనిపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం రాజకీయంగా చర్చనీయాంశం అయింది.

# కూటమి ప్రభుత్వం చేసే మంచి ప్రజలకు తెలియాలి

● పథకాల అమలుకు కార్యకర్తలే వారధి కావాలి ● సీఎం చంద్రబాబు పెట్టిన పీ4లో అందరూ భాగస్వాములు కావాలి ● ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో 20 ఏళ్లు వెనకపడ్డాం ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చేసే మంచి రాష్ట్రంలోని ప్రజలందరికీ తెలియజేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని జె.పంగలూరు మండలం, చందలూరు గ్రామంలో ఆదివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనలో సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేశారు. చందలూరు గ్రామంలో దాతల సహాయంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ కళా వేదికను ప్రారంభించారు. పది మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటీలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... పేదల సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. కిలో రెండు రూపాయిల బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు వంటి వాటిని దేశంలోని ఎన్నో రాష్ట్రాలు ఇప్పటికీ అమలు చేస్తున్నాయని కొనియాడారు. చందలూరు గ్రామంలో రోడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, చందలూరు - గంగవరం బీటీ రోడ్డుకు రూ. 2 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. అదే విధంగా పీటీఎం సమావేశం సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డైనింగ్ హాల్ నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు చేశామని పేర్కొన్నారు.

కూటమి పాలన : ఏర్పడిన 15 నెలల కాలంలో సంక్షేమ పథకాలు అర్హులకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసు కోవడమే సుపరిపాలన తొలి అడుగు ముఖ్య ఉద్దేశమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. పెన్షన్, తల్లికి వందనం, దీపం గ్యాస్ పథకం వంటివి అర్హులందరికీ అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది చూడాలన్నారు. సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా గ్రామ పెద్దలతో పాటు కూటమి నేతలు కూడా బాధ్యత తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రధాని మోదీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. టీడీపీ కార్యకర్తలందరూ వారధిలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పథకాలు ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రి లోకేష్ విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. కుటుంబంలోని చదువుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులందరికీ తల్లికి వందనం ద్వారా రూ.13000 వేలు జమ చేశారని తెలిపారు. రాజకీయాలకు సంబంధం లేకుండా బ్యాగులు, పుస్తకాలపై ఎటువంటి బొమ్మలు లేకుండా నాణ్యమైన వస్తువులు విద్యార్థులకు అందించామని మంత్రి స్పష్టం చేశారు.

సమాజంలో ఉన్నత స్థితిలో : ఉన్నవారు, అవకాశం ఉన్న వారందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన పీ4 పథకంలో భాగస్వాములు కావాలని మంత్రి గొట్టిపాటి పిలువునిచ్చారు. అద్దంకి నియోజకవర్గంలో తన స్నేహితులు, దాతలు, సీఎస్ఆర్ నిధుల సహాయంతో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశామని తెలిపారు. అన్నీ ప్రభుత్వాలే చేయలేవన్న మంత్రి., పీ4 పథకం ద్వారా పేదలు, అట్టడుగు వర్గాల వారికి సహాయం చేయాలని కోరారు. టీడీపీ ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. 2014 నుంచి 19 వరకు చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక వెనకబడిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు అధికారం అప్పగిస్తే రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లారని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలకే రోడ్లపైకి వచ్చిన వైసీపీ మూకలు నానా యాగీ చేస్తున్నారని మండి పడ్డారు. అధికారం ఉంది కదా అని అన్నీ వదిలేస్తే ప్రమాదంలో పడతామని ఆయన హెచ్చరించారు. అందుకే ప్రభుత్వం చేసే అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు వైసీపీ అసత్య, విష ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత ప్రతి టీడీపీ కార్యకర్త తీసుకోవాలన్నారు.



## శ్రీవారి సేవలో సీఎస్ దంపతులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ దంపతులు ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈ ఓ వెంకయ్య చౌదరి ప్రధాన కార్యదర్శి కి శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించిన భారత మాజీ ఉప రాష్ట్రపతి



తిరుమల : భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్ నాయుడు తో కలిసి ఆదివారం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులతో ముచ్చటించారు. అన్నప్రసాదాలు రుచికరంగా, శుభ్రంగా ఉన్నాయని భక్తులు ఆయన వద్ద ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవలను కూడా ప్రశంసించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, టీటీడీ అందిస్తున్న అన్నప్రసాదం ఎంతో శుచిగా, రుచిగా ఉందని తెలిపారు. శ్రీవారి సేవకులుగా భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ సహభక్తులకు సేవలందించడం ఆనందదాయకమైన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అలిపిరి మెట్ల మార్గం ద్వారా నడుచుకుంటూ, గోవిందుడిని దర్శించుకున్న మంత్రి నిమ్మల



తిరుమల, మేజర్ న్యూస్, జూలై 27 : తిరుమల ఆధ్యాత్మికతను, పవిత్రతను కాపడేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మెట్ల మార్గం ద్వారా తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. దైవ దర్శనానికి వచ్చే లక్షలాది భక్తులకు, అన్నదానం తో పాటు, ఇతర అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక, తిరుమల పవిత్రతను కాపడేలా, పూర్వ వైభవం వచ్చిందని ప్రజలు చెబుతున్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ లు త్వరిత గతిన పూర్తి అయి, యువతకు లక్షలాది ఉద్యోగాలు, రాష్ట్రం సుభిక్షం గా ఉండాలని గోవిందుడిని వేడుకున్నాను. గోవిందుని ఆశీసులతో గత ఏడాది రాయలసీమ లో రిజర్వాయర్లు అన్ని నిండి, ప్రజలు సుఖ సంతోషాల తో ఉన్నారు అని తెలిపారు. 25 ఏళ్ళ చరిత్రలో మెదటి సారి జులై లో శ్రీశైలం నుండి కృష్ణా జలాలు విడుదల చేసామన్నారు. హంద్రీనీవా ద్వారా 3850 క్యూసెక్కుల కృష్ణా జలాలను అడివిపల్లి రిజర్వాయర్ నింపి, నీవా కాలువ ద్వారా భవిష్యత్ లో తిరుపతి కి తాగు, పారిశ్రామిక అవసరాలకు అందిస్తాం. శ్రీశైలం మల్లన్న చెంత నుండి కృష్ణా జలాలను తీసుకొచ్చి, బాలాజీ రిజర్వాయర్లను అన్నింటిని నింపి, తిరుమలకు వచ్చే భక్తులకు తాగు నీటి కొరత లేకుండా గోవిందుని చెంతకు తరలిస్తాం అని తెలిపారు.

## పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

● ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం ● గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో వైద్యారోగ్యశాఖ వెంటిలేటర్‌పై ఉంది ● వైసీపీ నేతలు ప్రజారోగ్యాన్ని గాలికొదిలి ప్రజల ఆస్తులను దోపిడీ చేశారు : మంత్రి డోలా




నెల్లూరు/కందుకూరు, జూలై 27 : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు నెల్లూరు జిల్లా కందుకూరులో రాజేష్ చిల్డ్రన్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి మంత్రి డా.స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ..... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్య సౌకర్యాలు అందిస్తున్నారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలోకి రాని వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధితో ఆదుకుంటున్నారన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనేదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. గత ఐదేళ్లలో వైసిపి వైద్య శాఖను వెంటిలేటర్ పై ఉంచి పేదల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి ప్రజలు ఆస్తుల్ని దోపిడీ చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో వైద్య శాఖ వెంటిలేటర్ పై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్య శాఖలో శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.




# అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో అక్రమాలు..

## బాధ్యులపై చర్యలకు మంత్రి ఆదేశం

**అమరావతి:** అనకాపల్లిలోని ఎన్టీఆర్ ప్రభుత్వాసుపత్రిలో 2020లో జరిగిన అక్రమాలకు సంబంధించి 22 మంది డాక్టర్లు, నర్సులపై విచారణ చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఆ ఏడాది ఫిబ్రవరిలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టగా అవినీతి బయటపడింది. ఆ కేసుకు సంబంధించి ఏసీబీ అధికారులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న మంత్రి సత్యకుమార్.. చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆస్పత్రిలో ఇన్ పేషంట్లపై తప్పుడు లెక్కలు, మందుల వినియోగాన్ని సరిగా చూపించకపోవడం, అవినీతి, పాలనా వైఫల్యాలు, పర్యవేక్షణ లోపాలు ఉన్నట్లు ఏసీబీ తమ నివేదికలో పేర్కొంది. దీంతో డీసీహెచ్ఎస్‌తోపాటు మరో తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపై తక్షణమే విచారణ చేపట్టాలని, ఏసీబీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు తెచ్చేందుకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.



# కర్మభూమిలో ఎదగండి... జన్మభూమి కోసం నిలవండి

## సింగపూర్ అంటే అభిమానం... అందుకే అమరావతిలో భాగస్వామి చేయాలనుకున్నా..

- తెలుగుజాతి ఎక్కడైనా వెలుగుజాతే.. 120 పైగా దేశాల్లో తెలుగుప్రభ
- గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దేందుకే సింగపూర్ వచ్చా
- సింగపూర్ నుంచి ఏపీకి నేరుగా విమాన సర్వీసుల కోసం ప్రయత్నం
- ప్రతి దేశ రాజధానిలోనూ వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి
- తెలుగు డయాస్పొరా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ముఖ్యమంత్రికి హర్షధ్వానాలతో ఆత్మీయ స్వాగతం




**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** విదేశాల్లో స్థిరపడి...సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మరిచిపోకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా తొలి రోజున ఆదివారం స్థానికంగా ఉన్న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో తెలుగు డయాస్పొరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్ సహా మలేషియా, థాయ్ ల్యాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు హాజరయ్యారు. సీఎం సభా ప్రాంగణానికి రాగానే సభకు హాజరైన వారంతా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు. మా తెలుగు తల్లి గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని.. తన సింగపూర్ పర్యటన ఉద్దేశ్యాలను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ”ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల జీవితాలను మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా 120 పైగా దేశాల్లో తెలుగు ప్రజలు స్థిరపడ్డారు. ఏ దేశానికైనా వెళ్లి.. గట్టిగా తెలుగులో మాట్లాడితే అక్కడున్న తెలుగు వారు ఓ పది నిమిషాల్లోనే పోగయ్యే పరిస్థితి వచ్చేసింది. ప్రపంచంలోని చాలా దేశాలకు తెలుగు వాళ్లు వెళ్లడమే కాదు.. ఆయా దేశాల్లోని స్థానికులకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అమెరికాలో ఉండే స్థానికులకంటే.. తెలుగు వారి తలసరి ఆదాయం చాలా ఎక్కువగా ఉంది. నాదెళ్ల సత్య లాంటి వాళ్లు మైక్రో సాఫ్ట్ లాంటి ప్రముఖ కంపెనీలకు సీఈఓలుగా ఉన్నారు. ప్రపంచంలోని చాలా కంపెనీలకు సేవలు అందిస్తూ.. మన తెలుగు వాళ్లు వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. సింగపూర్ లో 40 వేల మంది తెలుగు వాళ్లు నివాసం ఉంటున్నారు. తెలుగు వాళ్లు ఏయే దేశాల్లో స్థిర పడ్డారో.. ఆ దేశం వారికి కర్మభూమి..అవకాశాలు కల్పించిన ఆ దేశాభివృద్ధి కోసం పని చేయాలి. అదే సమయంలో పుట్టిన గడ్డను తెలుగు వాళ్లు మరువ కూడదు. భారతదేశం.. ఆంధ్రప్రదేశ్ వారి జన్మభూమి. ఆ జన్మభూమి అభివృద్ధి కోసం తెలుగు వాళ్లు పని చేయాలి. పెట్టుబడులు పెట్టాలి. అక్కడి పేదలకు చేయూత అందించాలి. భారత దేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు కట్టిన పన్నులతో మీరు ఈ స్థాయికి ఎదిగారు.. ఎన్నో అవకాశాలు పొందారు. కాబట్టి జన్మభూమి అభివృద్ధికి కృషి చేయడం.. పెట్టుబడులు పెట్టడం అనేది బాధ్యతగా తీసుకోవాలి. నేను ఏ దేశం వెళ్లినా... అక్కడి తెలుగు వారిని తప్పకుండా కలుస్తాను.” అని సీఎం చెప్పారు.

**గత ప్రభుత్వ నిర్వాకం వల్ల సింగపూర్ తో గ్యాప్ వచ్చింది**

“సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం.. గౌరవం. నీతి, నిజాయితీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలా కాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు సింగపూర్ వచ్చి ఎంజాయ్ చేసి వెళ్తారు.. కానీ ఏపీ సీఎం మాత్రం ఇక్కడికి వచ్చి తాను చేసిన మంచి పనులను అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ చెప్పారు. ఇలాంటి సింగపూర్ ప్రభుత్వంతో ఏపీకి గ్యాప్ వచ్చింది. నేను అడిగిన వెంటనే ఉచితంగా అమరావతి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. సింగపూర్ ప్రభుత్వం చాలా దేశాల్లో టౌన్ షిప్ లు కట్టింది. కాబట్టి సీడ్ క్యాపిటల్ నిర్మాణం సింగపూర్ ప్రభుత్వానికే అప్పగించాను. కానీ 2019లో ప్రభుత్వం మారి సింగపూర్ ను తప్పు పట్టే పరిస్థితి తీసుకువచ్చారు. వాటిని సరిదిద్ది.. రికార్డులు సరి చేయడానికే సింగపూర్ వచ్చాను. ఏపీ బ్రాండును సింగపూర్ లో తిరిగి నెలకొల్పడానికే వచ్చాను. మన రాష్ట్రంలో ఏ ఒక్కరు తప్పు చేసినా.. తెలుగు వాళ్లే చేశారంటారు. ఆ అభిప్రాయాన్ని సింగపూర్ ప్రభుత్వంలో.. సింగపూర్ కంపెనీల్లో తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాను. సింగపూర్ కు కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నానని వారికి చెబుతున్నాను. సింగపూర్ ప్రభుత్వం మళ్లీ సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చు. జరిగిన వాస్తవాలను మాత్రం వారికి తెలియచేస్తాను. 2019లో కూడా మన ప్రభుత్వమే కొనసాగి ఉంటే.. అమరావతి సింగపూర్ స్థాయికి చేరేది. కానీ 2019 ఎన్నికల్లో గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలి. ఈ బాధ్యత నా మీదే కాదు..మీ మీద కూడా ఉంది.” అని చంద్రబాబు భావోద్వేగంగా స్పందించారు.

**పీ4కు సహకరించండి...పెట్టుబడులతో రండి**

“గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం. సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. పోర్టులు ఎక్కువగా నిర్మించుకోవచ్చు. పోర్టు ఆధారిత పరిశ్రమలు పెద్ద ఎత్తున నెలకొల్పవచ్చు. ఏపీలో 20 పోర్టులు వస్తాయి..15-20 ఎయిర్ పోర్టులకు అవకాశం ఉంది. అద్భుత అభివృద్ధికి ఆస్కారం ఉంది. భారత దేశానికే లాజిస్టిక్స్ హబ్ గా ఆంధ్రప్రదేశ్ ఉంటుంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సంస్థలతో కలిసి పని చేస్తున్నాం. చాలా మంది తెలుగు వాళ్లు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాంటి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పెట్టుబడులు పెట్టేలా ..సర్వీస్ ప్రొవైడర్లుగా ఉండొచ్చు.. మీరు ఏం చేయాలనుకున్నా.. పూర్తిగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. ఒకప్పుడు తెలుగు వారు విదేశాల్లో ఉద్యోగులుగా మాత్రమే ఉండేవారు. కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగారు. ఆయా దేశాల్లో తెలుగు వాళ్లు ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచన చేస్తాం. ఎన్నార్టీ విభాగం ద్వారా సేవలు అందిస్తాం. ఐటీనే కాదు.. పారిశ్రామికవేత్తలను కూడా ప్రమోట్ చేస్తాను. వివిధ దేశాల్లోని పారిశ్రామికవేత్తలతో తెలుగు పారిశ్రామికవేత్తలను భాగస్వాములు చేసేందుకు ప్రయత్నిస్తాం. వారి మధ్య ఎంఓయూలు కుదుర్చుకునేలా చొరవ తీసుకుంటాం. పారిశ్రామిక వేత్తలను ఏపీ గౌరవిస్తుంది. సంపద సృష్టిస్తేనే.. ప్రభుత్వానికి ఆదాయం.. ఇది జరిగితేనే సంక్షేమం చేయగలం. పీ4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు నో పావర్టీ మిషన్ ప్రారంభించాను. మీ మీ గ్రామాల్లోని పేదలను దత్తత తీసుకోండి. విదేశాల్లో స్థిరపడిన తెలుగు వాళ్లు.. పీ4లో భాగస్వాములుగా ఉంటే.. నాకు అంతకు మించిన ఆనందం వేరొకటి ఉండదు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విదేశాల్లో ఉన్న తెలుగు వారు మా కోసం పని చేశారు. చేయని తప్పుకు 53 రోజులు జైల్లో ఉన్నాను. దేశ విదేశాల్లో నా కోసం పనులు వదిలిపెట్టి ఆందోళనలు చేశారు. నా గురించి విదేశాల్లో స్థిరపడ్డ తెలుగువాళ్లు పడిన ఆందోళన.. తపన.. నేను ఎన్నటికీ మరువలేను. ఎన్నికల్లో కూడా స్వచ్ఛందంగా వచ్చి పార్టీ కోసం పని చేశారు. వారి రుణాన్ని నేను తీర్చుకోలేను.” అని చంద్రబాబు నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు.

**ఏపీలో వెంకన్న ఉండడం మన అదృష్టం**

“బాలాజీ మన రాష్ట్రంలో ఉండడం అదృష్టం. ఎన్ని కష్టాలున్నా.. వేంకటేశ్వరస్వామిని తలుచుకుని సంకల్పం తీసుకుంటే సమస్య పరిష్కారమై పని అయిపోతుంది. ఎన్నార్టీలకు తిరుమల వెంకన్న దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రతి దేశ రాజధానిలో వేంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి. సింగపూర్ నుంచి ఏపీలోని విజయవాడ, విశాఖ, తిరుపతికి నేరుగా విమానాలు వచ్చేలా చేస్తాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం. సింగపూర్ లో బెంగాలీ, హిందీ, తమిళ్ రెండో భాషగా ఉన్నాయి. తెలుగు కూడా రెండో భాషగా పెట్టాలని కోరుతున్నాను. ఇక్కడే ఉన్న భారత హైకమిషనర్ ఈ మేరకు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.” అని చంద్రబాబు చెప్పారు.

### సరైన నాయకుడు ప్రధాని మోదీనే..

“ప్రస్తుతం భారత దేశానికి ప్రజలే ఆస్తి. గతంతో పోల్చుకుంటే ప్రపంచ వ్యాప్తంగా భారత దేశానికి గౌరవం పెరిగింది. ఈ సమయంలో దేశానికి సరైన నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. దేశంలో చాలా మంది ప్రధానులు..చాలా మంది సీనియర్ లీడర్లను చూశాను. రైట్ టైమ్, రైట్ ప్లేస్, రైట్ లీడర్ నరేంద్ర మోదీ. మోదీ మనకు పెద్ద వరం. అమెరికాకు చెందిన ఓ సంస్థ చేసిన సర్వేలో మోదీ ప్రపంచంలోనే పాపులర్ లీడరుగా నెంబర్-1 స్థానంలో నిలిచారు. ప్రధానికి 75 శాతం అప్రూవల్ రేటింగ్ ఉంది. దేశానికి గుర్తింపు, సుస్థిరత మోదీ వల్లే వచ్చింది. ఇలాంటి సమయంలో ఆకాశమే హద్దుగా దూసుకెళ్లాలి. నరేంద్ర మోదీ వికసిత్ భారత్ నినాదంతో వెళ్తున్నారు. నేను స్వర్ణాంధ్ర సంకల్పంతో ముందుకెళ్తున్నాను.” అని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న సింగపూర్ భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ.. తెలుగు డయాస్పొరా కార్యక్రమం చూస్తోంటే.. చంద్రబాబు రాక కోసం సింగపూర్ లోని తెలుగు ప్రజలు చాలా కాలంగా వేచి చూస్తున్నట్టుందని అన్నారు. వివిధ రంగాల్లోని పెట్టుబడులకు ఏపీ స్వర్గధామంగా ఉంటుందని చెప్పారు. భారత దేశ, ఏపీ టూరిజం అభివృద్ధికి సింగపూరులో సెటిల్ అయిన తెలుగు వాళ్లు పనిచేయాలని సూచించారు. ఆద్యంతం సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో యువతకు 40శాతం సీట్లు

**కేటాయించేందుకు కూటమి సర్కారు సిద్ధం**
**అనకాపల్లిలో హోంమంత్రి అనిత ప్రకటన**



**అనకాపల్లి:** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం సారిపల్లిపాలెంలో పీఏసీఎస్ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు నియోజకవర్గంలో 40 శాతం సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. యువతకు పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తుందని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి కూటమి నాయకులంతా సహకరించాలని కోరారు.

## రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ప్రారంభం కానున్న గ్రామస్థాయి వ్యవసాయ యంత్ర సర్వే

**రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు వెల్లడి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాష్ట్రస్థాయిలో గ్రామస్థాయి వ్యవసా య యంత్ర సర్వేలు త్వరలో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు ఢిల్లీ రావు. వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వ్యవసాయ యంత్రాల సమగ్ర సర్వేను త్వరలో ప్రారంభించి ఆగస్టు 31వ తేదీలోపు పూర్తిచేయాలని .వ్యవసా శాఖ అధికా రులను ఆదేశించారు. ఈ మేరకు ఢిల్లీ రావు మాట్లాడుతూఈ సర్వేను రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ సహాయకులు నిర్వహించనున్నారు. ఇది రైతులు, సంస్థలు, ఎఫ్‌పిఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ,ప్రైవేట్ సంస్థల వద్ద ఉన్న యంత్రాలను అవి రాయితీపై లేదా స్వయంగా కొనుగోలు చేశారా అనే విషయాలపై సర్వే చేస్తారని తెలిపారు. **ఢిల్లీ రావు విలేకరులతో మాట్లాడుతూ:** ఈ సర్వే ద్వారా పంట విస్తీర్ణం,పంట కాలం ఆధారంగా గ్రామ స్థాయిలో అవసరమయ్యే వ్యవసాయ యంత్రాల లభ్యతను అంచనా వేస్తాం. ఇది మూస ధోరణిలో కేటాయింపు విధానంగా కాకుండా, లిగ్రామ అవసరాల ఆధారంగాలి ప్రత్యేక బడ్జెట్ ప్రణాళికలు రూపొందించేందుకు దోహదం చేస్తుందన్నారు. సర్వేలో యంత్రాల యజమాన్యం, వినియోగం,వాటి వాడకపు పరిస్థితి వంటి వివరాలను సర్వేలో సేకరిస్తారు. . ఇవి వాస్సర్ లాబ్స్ రూపొందించిన ఎపిఎయిమ్స్ 2.0 వెర్షన్ లోని వ్యవసాయ సమాచార యాజమాన్య వ్యవస్థ లోకి డిజిటల్ రూపంలో అనుసంధానం చేస్తారు.దీని ద్వారా యంత్రాల ప్రణాళిక, పర్యవేక్షణ , బడ్జెట్ కేటాయింపులలో నాణ్యత కు సాధ్యమవుతుందని ఢిల్లీ రావు చెప్పారు. **దీని ముఖ్య ఉద్దేశాలు ఇలా ఉన్నాయి:** ఈ విధానం ద్వారా వ్యక్తిగత, సంస్థాగత, రైతు సేవా కేంద్రాల స్థాయిలో యంత్రాల వివరాలను డిజిట లీకరణ చేయవచ్చున్నారు. పంట సీజన్, వ్యవసాయ వాతావరణ పరిస్థితుల ప్రకారం యంత్రాల అవసరాన్ని గుర్తించటం , అందుబాటులో వున్న పరికరాలను బేరీజు చేస్తూ విశ్లేషణ చేయవచ్చు అన్నారు.ఆస్టమ్ హైరింగ్ సెంటర్లుకు డేటాను అనుసంధానం చేయటానికి మార్గం సుగమం అవుతుందని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న లేదా తక్కువగా వినియోగించే యంత్రాలను గుర్తించి వాటిని పునర్వినియోగానికి ఉపయోగించుకోవచ్చు అన్నారు.రాయితీపై యంత్రాల సరఫరా వంటి పాలసీ రూపకల్పన చేయడానికి వీలు పడుతుందని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ సబ్ మిషన్ పథకం , పీఎం-కిసాన్ వంటి కేంద్ర పథకాలతో యంత్రాలను అనుసంధానం చేయవచ్చని ఢిల్లీ రావు తెలిపారు. నేల తయారీ ,నీటి నిర్వహణ (డ్రిప్, స్ప్రింక్లర్), పిచికారి పరికరాలు ,కోత, కోత అనంతర పరికరాలు తదితర వివరాలను ఈ సర్వేలో. సేకరిస్తారని చెప్పారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి దృష్టిలోని లక్ష్యం , ఆకాంక్ష ప్రకారం, %వ%- సిహెచ్ సి. ప్లాట్‌ఫారంతో ఈ సర్వే సమాచారాన్ని అనుసంధానం చేసి, రైతుల యంత్రాలను యూబర్ తరహా విధానంలో బుక్ చేసుకునే విధానాన్ని అమలు చేయడంపై దృష్టి కేంద్రీకరించామని చెప్పారు భవిష్యత్ ప్రణాళికలను కూడా ఢిల్లీ రావు.వెల్లడించారు: ఎఫ్ ఎం ఐ ఎస్ సర్వే డేటాను కృతిమ మేధస్సు ఆధారిత పంట సలహా వ్యవస్థలతో అనుసంధానం. చేస్తామని చెప్పారు. సి.హెచ్.సి సేవలకు నిజ సమయ బుకింగ్, చెల్లింపు ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయటానికి ఈ సర్వే భవిష్యత్తులో దోహద పడుతుందని ఢిల్లీ రావు వెల్లడించారు.డ్రోన్ ఆధారిత స్ప్రేయింగ్ యంత్రాల విస్తరణకు ఉపయోగపడుతుంది. వ్యవసాయ యంత్రాల సర్వేను భవిష్యత్ అవసరాల దృష్టితో రూపొందించిన వ్యవసాయ డిజిటల్ పథకం”గా పేర్కొన్నారు. ఇది సమర్థవంతమైన వనరుల వినియోగం, ఆధునిక యంత్రాల ప్రవేశం ద్వారా రైతులకు ఉపయోగపడే కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు.జిల్లా వ్యవసాయ అధికారులు ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా ఆగస్టు 31 నాటికి పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఢిల్లీ రావు ఆదేశించారు.

## రాష్ట్రంలో పోర్టులు-నగరాలు క్రీడల అభివృద్ధే అజెండా..

- సింగపూర్ రెండో రోజు పర్యటనకు సీఎం చంద్రబాబు సన్నద్ధం
- ఎయిర్ బస్, హనీవెల్, ఎవర్వోల్ట్ ప్రతినిధులతో సమావేశాలు
- సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షోలో ప్రసంగించనున్న సీఎం



**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ఐదు రోజుల పర్యటన కోసం సింగపూర్ వెళ్లిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవా రం రెండోరోజు పర్యటనలో సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సహా... పలు సంస్థల అధిప తులతో సమావేశం కానున్నారు. నగరాల అభివృద్ధి, క్రీడలు, పోర్ట్ ఆధారిత పరిశ్రమలపై వారితో చర్చిస్తారు. భారత కాలమాన ప్రకారం ఉదయం 7 గంటలకు ట్రెజరీ బిల్డింగ్‌లో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి డాక్టర్ టాన్ సీ లెంగ్‌తో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పారిశ్రామిక సహకారంపై చర్చిస్తారు. ఉదయం 8.30 గంటలకు ఎయిర్‌బస్ సంస్థ ప్రతినిధులు కృతీవాస్, వేంకట్ కట్కూరి తోనూ... అలాగే ఉదయం 9 గంటలకు హనీవెల్ సంస్థ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు జరిగే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. ‘నైపుణ్యాల నుంచి సామర్థ్యాల వైపు మరలడం : కార్మిక శక్తిని వేగవంతం చేయడం‘ అంశంపై చర్చిస్తారు. ఇందులో నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్, నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్శిటీ, సింగపూర్ యూనివర్శిటీ ఆఫ్ టెక్నాలజీ & డిజైన్ విద్యార్థులు పాల్గొంటారు. 11 గంటలకు ఎవర్వోల్ట్ ఛైర్మన్ మిస్టర్ సైమన్ టాన్‌తో సమావేశం అవుతారు.

**అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం :** మధ్యాహ్నం 11.30కు సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ సందర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధి ప్రణాళికలు అనుసంధానించే అంశంపై దృష్టి పెడతారు. మధ్యాహ్నం 1 గంటకు టుయాస్ పోర్ట్ సైట్‌లో పర్యటిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో పోర్ట్ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధి, స్మార్ట్ లాజిస్టిక్స్, భారీగా తయారీ, ఎగుమతి మౌలిక సదుపాయాలపై PSA సీఈవో విన్సెంట్ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక చర్చలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు ఆంధ్రప్రదేశ్ %-% సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్ షోకు హాజరవుతారు. సింగపూర్, అంతర్జాతీయ పెట్టుబడిదారుల సమక్షంలో రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీతో ప్రత్యేక సమావేశం జరగనుంది. రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి, పెట్టుబడులపై ఇరువురు చర్చిస్తారు.

## 22 మంది డాక్టర్లు, నర్సులపై చర్యలు చేపట్టేందుకు విచారణకు ఆదేశం

- 2020లో అనకాపల్లి ప్రభుత్వాసుపత్రిలో నిర్వాకాలు.. • ఏసీబి ఆకస్మిక తనిఖీలో వెల్లడి
- అవినీతి, పాలన మరియు పర్యవేక్షణ లోపాలు.. • ఇన్‌పేషెంట్లపై తప్పుడు లెక్కలు, మందుల వినియోగాన్ని చూపని నర్సులు • గత ప్రభుత్వ హయాంలో పరిస్థితికి అద్దంపట్టిన ఏసీబీ నివేదిక.. • శీఘ్ర విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్..• గత నేపథ్యంలో నిరంతర సమీక్షలు, పర్యవేక్షణపై దృష్టి సారించిన మంత్రి

**ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:** ప్రభుత్వాసుపత్రుల్లో పాలన మరియు పర్యవేక్షణ లోపాలు, అక్రమాలతో వైద్య సేవల నాణ్యత లోపించడంపై వైద్యారోగ్య శాఖా మంత్రి తరచుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిని మర్చడానికి గత ఏడాది కాలంగా మంత్రి తరచుగా సమీక్షలు నిర్వహిస్తుండడంతో కొంతమేర మార్పు స్పష్టంగా కనిపించి.ఈ వారసత్వ సమస్యకు అద్దంపడుతూ గతంలో అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆసుపత్రిలో పలు అక్రమాలకు పాల్పడిన 22 మంది వైద్యులు, నర్సులపై శీఘ్రగతిన విచారణ చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే....అనకాపల్లి ఆసుపత్రిలో పలు అక్రమాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారంతో ఫిబ్రవరి,2020లో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు అక్రమాలపై నివేదిక సమర్పించింది. ప్రభుత్వాసుపత్రుల్లో గత ప్రభుత్వ పాలనా కాలంలో నెలకొన్న పరిస్థికి అద్దంపట్టిన ఏసీబీ నివేదిక మేరకు నియమాల ప్రకారం క్రమ శిక్షణా చర్యల్ని చేపట్టేందుకు అప్పటి డిసిహెచ్ యస్(డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్), మరో తొమ్మిది మంది వైద్యులు, 12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సుల అక్రమాలపై శీఘ్ర గతిన విచారణ చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.




**అక్రమాలు-వైఫల్యాలు:** లైసెన్స్ లేకుండా క్యాంటీన్ నిర్వహణ, భోజనం అందించాల్సిన రోగుల వివరాల్ని తెలపకపోవడం, ఆహార సరఫరా నాణ్యత పట్ల నిర్లక్ష్యం, నియమాలకు భిన్నంగా సివిల్ పనుల్ని కట్టబెట్టడం, వైద్యులు, ఇతర సిబ్బంది హాజరును నియంత్రించకపోవడం, సరైన పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమైన అప్పటి డిసిహెచ్‌యస్ పై మేజర్ పెనాల్టీ విధించేందుకు విచారణ చేపట్టాలని ఏసీబీ అధికారులు ఈ ఏడాది జూన్‌లో ఇచ్చిన తమ నివేదికలో సూచించారు. ఈ విషయాల్లో నిర్లక్ష్యం వహించడంతో పాటు తమ తమ విధుల నిర్వహణలో వైఫల్యం చెందిన మరో 9 మంది వైద్యులపై కూడా క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఏసీబీ సిఫారసు చేసింది.12 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులపై కూడా క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని ఏసీబీ కోరింది. ఇన్‌పేషెంట్లను ఎక్కువగా చూపడంతోపాటు, రోగులకిచ్చే భోజనం నాణ్యతపై నిర్లక్ష్యం, డైట్ చార్ట్ ను ప్రదర్శించకపోవడం, మందుల సరఫరా మరియు వినియోగం వివరాల్ని సరిగా చూపక పోవడం, తమ విధుల్ని సరిగా నిర్వహించకపోవడం వంటి లోపాల కారణంగా వీరిపై చర్యలు చేపట్టాలని ఏసీబీ అధికారులు తమ నివేదికలో సూచించారు. ఈ నివేదికలో వెల్లడైన అప్పటి పరిస్థితిపై వెంటనే విచారణ చేపట్టాలని, ఆ మేరకు తగు క్రమశిక్షణా చర్యలు చేపట్టి వారిని తగు విధంగా శిక్షించాలని మంత్రి ఆదేశించారు. దీంతో పాటు రూ.74,000 మేరకు వాహన ఇంధనం వినియోగంలో తప్పుడు లెక్కలు చూపిన డ్రైవరు, డ్రెస్సింగ్ పనులు చేసిన కాంట్రాక్టు శానిటేషన్ వర్కర్ పై కూడా తగు క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

**గతానికి భిన్నంగా :** మంత్రిగా బాధ్యతల్ని చేపట్టిన అనతికాలంలోనే ప్రభుత్వాసుపత్రుల్లో నెలకొన్న పరిస్థితుల్ని గమనించి ఆందోళన చెందిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మార్పుకోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. వైద్య సిబ్బంది హాజరు, రోజువారీ ఓపీ, ఐపి సేవల నిర్వహణ, అవినీతిని అరికట్టడానికి చేపట్టాల్సిన చర్యలు మొదలైన వాటిపై తరచూ సమీక్షలు జరిపి ఉన్నతాధికారులకు తగు ఆదేశాలిస్తున్నారు. ఫలితంగా వైద్యుల హాజరు, వివిధ సేవల నిర్వహణ, డయాగ్నొస్టిక్ పరీక్షలు, పడకల వినయోగం వంటి విషయాల్లో స్పష్టమైన మార్పు కన్పించింది. క్షేత్ర స్థాయిలో వివిధ ఆరోగ్య పథకాల అమలు, వైద్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణ వంటి విషయాల్లో జిల్లా స్థాయి అధికారులైన డిఎంహెచ్వోలు మరియు డిసిహెచ్‌యస్ అధికారులనే బాధ్యుల్ని చేస్తామని, నిర్లక్ష్యం చేసేవారిపై చర్యల్ని తీసుకుంటామని వారితో ముఖాముఖిగా నిర్వహించిన సమావేశాల్లో మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు గతేడాదిలో పనితీరు ఆధారంగా పలువురు జిల్లా స్థాయి వైద్యాధికారుల నియామకాలు చేశారు. సరిగా పనిచేయని వారిని తొలగించి స్పష్టమైన సందేశాన్నిచ్చారు. అక్రమాల్ని అరికట్టే దిశగా ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ సూపరింటెండెంట్లు, అకౌంటెంట్లు వంటి వారిని వేరే కార్యాలయాలకు బదిలీలు చేశారు. ఉన్నత స్థాయిలో పలు ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లను కూడా ప్రతిభ ఆధారంగా మార్చడం, నియమించడం జరిగింది.గత ప్రభుత్వ హయాంలోని పరిస్థితిని వెల్లడిస్తూ ఏసీబీ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో ప్రభుత్వాసుపత్రుల్లో మార్పు తెచ్చేందుకు మరింత పటిష్టమైన చర్యల్ని చేపట్టాలని మంత్రి యాదవ్ ఆదేశించారు.

## విధ్వంసపాలన నుండి అభివృద్ధి పదం వైపు రాష్ట్రం

**రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి**



**ఏలూరు, సూర్య బ్యూరో:** గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలన నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పయనింపచేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. ఏలూరు జిల్లాలోని చాట్రాయి మండలంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పార్థసారధి పాల్గొన్నారు. ముందుగా చిత్తాపూర్ గ్రామంలో జల్ జీవన్ మిషన్ నిధులు రూ.83. 80 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం తుమ్మగూడెం గ్రామంలో ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్ ను మంత్రి ప్రారంభించారు. అనంతరం పోలవరం గ్రామంలో ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేతకానితనంతో రాష్ట్రంలో అభివృద్ధిని అధోగతిపాలు చేసిందని 10 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. అభివృద్ధి దార్శినికుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో మళ్ళీ అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, ఇప్పటికే పెట్టుబడిదారులు ముఖ్యమంత్రి మీద నమ్మకంతో 8 లక్షల కోట్ల రూపాయలను పెట్టుబడులుగా రాష్ట్రానికి అందించి పరిశ్రమలు ఏర్పాటు చేశారని, రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదన్నారు. సంక్షేమంలో గత ప్రభుత్వం కన్నా తమ ఎక్కువ చేసిందని, గత ప్రభుత్వం పెన్షన్ గా సంవత్సరానికి 27 వేలు, అమ్మఒడి 15 వేలు, చేయూత 18 వేలు మొత్తం సంవత్సరానికి 69 వేల రూపాయలు అందిస్తే, తమ ప్రభుత్వం పెన్షన్, బకాయిలు 51 వేలు, తల్లికి వందనం సగటున ఇద్దరు పిల్లలకు 30 వేలు, ఉచిత గ్యాస్ 3వేలు, అన్నదాత సుఖీభవ కింద 20 వేలు, మత్స్యకారులకు 20 వేలు, తదితర సంక్షేమ కార్యక్రమాలతో సంవత్సరానికి లక్ష రూపాయలకు పైగా ఒక్కొక్క కుటుంబానికి అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులు, 4, 500 కోట్ల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్లు వేశామని, అయినప్పటికీ ఇంకా చేయవలసి ఉందన్నారు. సహకార సంఘాలు రుణ అర్హత కార్డులు కలిగిన కౌలు రైతులకు పంట రుణాలు అందించాలని, అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యానవన పంటలు, మత్స్యకారులు, పాడిపశువుల రైతులకు రుణాలను అందించాలని, అదేవిధంగా చేతివృత్తుల వారికి వారి కుటుంబాల అభివృద్ధికి ఉపాధి అవకాశాలకు రుణాలు అందించాలని మంత్రి కోరారు. రాష్ట్ర అప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ సహకార రంగంలో పారదర్శకత పెరిగిందని, అన్ని సహకార సంఘాలు, సహకార బ్యాంకులలో పూర్తి కంప్యూటరైజేషన్ చేయడమైందన్నారు. గతంలో రైతులకు రుణాల మంజూరుకు ఎంతో సమయం పట్టేదని, కానీ పత్రాలు అన్ని సక్రమంగా సమర్పించిన రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో 15 ని.ల లోగా రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురామ్ , సుపరిపాలనలో తొలి అడుగు. ఇంటింటికీ టిడిపి కార్యక్రమం నియోజకవర్గ ఇంచార్జ శ్రీనివాసరావు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇక్ష్వాకుడు, మాంధాత, హరిశ్చంద్రుడు, సగరుడు, భగీరథుడు

## శ్రీ మహాభాగవత కథ-46





వనం జ్వాలా నరసింహారావు
80081 37012

కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై

ఒకనాడు వైవస్వత మనువు తుమ్మినప్పుడు అతడి ముక్కు రంధ్రం నుండి సూర్యవంశ దీపకుడైన ఇక్ష్వాకుడనే పుణ్యాత్ముడు జన్మించాడు. అతడికి నూర్గురు కుమారులు కలిగారు. ఒకనాడు ఇక్ష్వాకుడు తన పెద్దకొడుకైన వికుక్షిని పిలిచి అష్టకాశ్రాద్ధ కర్మ చేయడానికి మాంసం తెమ్మని చెప్పాడు. అతడు అడవికిపోయి కుందేలును చంపి, దాని మాంసాన్ని కొంచెంతిని, మిగిలిన మాంసాన్ని తెచ్చి తండ్రికిచ్చాడు. అతడు చేసిన పనిని కులపురోహితుడైన వశిష్టుడు అతీంద్రియ జ్ఞానంతో గ్రహించి ఆ విషయాన్ని ఇక్ష్వాకుడికి చెప్పాడు. వెంటనే అతడు వికుక్షిని దేశం విడిచి పొమ్మన్నాడు. ఆ తరువాత ఇక్ష్వాకుడు కొంతకాలానికి ముక్తి పొందాడు. తదనంతరం వికుక్షి శశాదుడనే పేరుతో రాజ్యాన్ని పాలించాడు. అతడికి పురంజయుడు అనే పుత్రుడు కలిగాడు. అతడినే కకుత్స్థుడు అనేవారు. అతడు దేవాసుర యుద్ధంలో ఇంద్రుడికి సహాయం చేశాడు. అతడి కొడుకే అనేనసుడు. అలా ఆ వంశ క్రమంలో యువనాశ్వుడు జన్మించాడు.

యువనాశ్వుడికి నూర్గురు భార్యలైనా సంతానం కలగలేదు. మునులు ఆయనతో ఇంద్రయాగం చేయించారు. భార్య తాగాల్సిన మంత్ర జలాలను పొరపాటున భర్త తాగడం వల్ల, యువనాశ్వుడి కడుపున చక్రవర్తి లక్షణాలతో కొడుకు జన్మించాడు. అతడికి 'మాంధాత' అని పేరు పెట్టాడు ఇంద్రుడు. కొంతకాలం తరువాత యువనాశ్వుడు తపస్సు చేసి సిద్ధిని పొందాడు. పరిపూర్ణ యవ్వనాన్ని పొందిన మాంధాత రావణాది శత్రువులను జయించాడు. అతడు శ్రీమన్నారాయణుడిని ఆత్మలో నిలుపుకుని ఎన్నో యజ్ఞయాగాలు చేశాడు. బిందుమతి అనే ఆమెను వివాహమాడి ముగ్గురు కొడుకులను ఏభైమంది కూతుళ్లను పొందాడు. సౌరభి అనే గొప్ప తపస్వి ఆ ఏభైమంది అమ్మాయిలను వివాహమాడాడు. అంతమందిని చేసుకున్నా అతడికి తనివి తీరలేదు. మున్నైన తను సంసార సుఖాలలో పడ్డానేమిటని విచారించిన సౌరభి, ఒకనాడు, చాలా దుఃఖానికి లోనై, సంసారాన్ని విడిచి భార్యలతో సహా వానప్రస్థ ధర్మం ఆచరించడానికి అడవికి పోయి తపస్సు చేశాడు. చివరకు యోగాగ్నికి అతడు, ఆ తరువాత ఆయన భార్యలు ఆత్మార్పణ కావించారు. మాంధాత పెద్ద కొడుకు అంబరీషుడికి యువనాశ్వుడు, అలా...అలా...ఆ వంశంలో త్రిశంకుడని పేరు పొందిన సత్యవ్రతుడు జన్మించాడు.

త్రిశంకుడు విశ్వామిత్రుడిని ఆశ్రయించి స్వర్గానికి పోయే ప్రయత్నం చేయగా ఇంద్రుడు అంగీకరించక కిందికి తోశాడు. తల్లకిందులుగా వున్న అతడికి ఆకాశంలో త్రిశంకు స్వర్గం ఏర్పాటుచేశాడు విశ్వామిత్రుడు తన తపోబలంతో. త్రిశంకుడికి పుట్టినవాడే సత్య హరిశ్చంద్రుడు. విశ్వామిత్రుడు అతడితో అబద్ధం ఆడించాలని ఎంత ప్రయత్నం చేసినా అతడు అబద్ధం ఆడలేదు. హరిశ్చంద్రుడిని ఇక్కట్లకు గురిచేసిన విశ్వామిత్రుడిని గద్దవు కమ్మని శపించగా, విశ్వామిత్రుడు వశిష్ఠుడిని కొంగవు కమ్మని శపించాడు. పక్షిరూపాలలో కూడా వారిరువురు పోట్లాడుకున్నారు.

వరుణదేవుడి అనుగ్రహ ఫలితంగా హరిశ్చంద్రుడికి రోహితుడనే కుమారుడు కలిగాడు. హరిశ్చంద్రుడు ఇచ్చిన మాట ప్రకారం వరుణదేవుడు రోహితుడిని యజ్ఞపశువుగా తీసుకుపోవడాకి వచ్చాడు. అలా ఇవ్వడం అనే అంశాన్ని రోహితుడికి యుక్తవయస్సు వచ్చేదాకా వాయిదావేశాడు హరిశ్చంద్రుడు. తండ్రి తనను బలి ఇవ్వాలనుకుంటున్న విషయం తెలుసుకున్న రోహితుడు అడవులకు పోయాడు. కొన్నాళ్లకి తండ్రి అస్వస్థుడయ్యాడని తెలుసుకుని ఇంటికి పోదామనుకోగా ఇంద్రుడు ఐదేళ్లపాటు రక-రకాలుగా అడ్డుపడ్డాడు. ఆరవ సంవత్సరం తిరిగి వస్తూ తనకు బదులుగా శునశ్శేపుడు అనే వాడిని యాగ పశువుగా తన తండ్రికి అప్పచెప్పాడు. ఇంద్రుడు సంతోషించి, బంగారు రథాన్ని హరిశ్చంద్రుడికి బహుమానంగా ఇచ్చాడు. హరిశ్చంద్రుడి తరువాత ఆ వంశ పరంపరలో సగరుడు అనే కుమారుడు జన్మించి గొప్ప యశస్సుని ఆర్జించిన చక్రవర్తి అయ్యాడు.

సగరుడు తన తండ్రి బాహుకుడి మీద యుద్ధం చేసిన వారందరికీ బుద్ధి చెప్పాడు. శత్రు రాజులందరినీ జయించాడు. శ్రీమహావిష్ణువు ప్రీత్యర్థం అనేక అశ్వమేధయాగాలు చేశాడు. అలా చేసిన యాగల్లో ఒకసారి ఇంద్రుడు ఆయన గుర్రాన్ని తీసుకుపోయి నాగలోకంలో వున్న కపిల మహర్షి సమీపంలో కట్టేశాడు. సగరుడి ఆజ్ఞానుసారం గుర్రాన్ని వెతికే ప్రయత్నంలో ఆయన కుమారులు భూమిని తవ్వారు. కపిల మహర్షి సమీపంలో వున్న గుర్రాన్ని చూశారు. అతడే గుర్రాన్ని దొంగిలించాడని భావించి అతడి మీదకు వెళ్లబోగా కపిల మహర్షి కోపాగ్నికి ఆహుతై పోయారు. సగరుడి మరో భార్య కొడుకు కొడుకు అంశుమంతుడు. తాతగారి ఆదేశానుసారం యాగాశ్వన్ని వెతుక్కుంటూ పోయి కపిల మహర్షిని, బూడిద రాశులను, గుర్రాన్ని చూశాడు. ఆయన్ను స్తుతించాడు. అతడు ప్రసన్నమై, గుర్రాన్ని తీసుకుపొమ్మని, బూడిదైన కుప్పలమీద గంగాజలంప్రవహిస్తే శుభం కలుగుతుందని చెప్పాడు. గుర్రాన్ని తీసుకుపోయి తాతగారికి అప్పగించాడు. ఆయన అశ్వమేధ యాగాన్ని పూర్తి చేశాడు. ఉత్తమగతులు పొందాడు. అంశుమంతుడు, ఆయన కొడుకు దిలీపుడు గంగను తేలేకపోయారు.

దిలీపుడి కుమారుడు భగీరథుడు. అతడు ఘోరమైన తపస్సు చేసి శివుడి జటాజూటంలో నాత్యం చేయనున్న గంగను దర్శించాడు. గంగ అతడిని వరం కోరుకొమ్మన్నది. తన పూర్వీకులు భస్మరాశులై పడివున్నారనీ, ఆమె పావన జలధారలతో ముంచెత్తి స్వర్గాన్ని పొందేట్లు చేయమనీ, ఆమెను స్తోత్రం చేస్తూ అడిగాడు. ఆకాశంనుండి దిగివస్తే తన వేగాన్ని ఆపగలిగేవారెవరని, ఆప లేక పోతే తాను భూమిని ఛేదించి పాతాళానికి పోతానని అంటుంది గంగ. ఆమె ప్రవాహానికి అడ్డుకట్ట వేయడానికి పరమేశ్వరుడిని వేడుకుంటానన్నాడు. అని చెప్పి భగీరథుడు శివుడి కొరకు తపస్సు చేశాడు. ఆయన కరుణించి, భగీరథుడి తపస్సుకు మెచ్చి, అతడి అభీష్టం ప్రకారం విష్ణు పాదోద్భవైన పవిత్ర గంగానదిని దివి నుండి భువికి దిగివచ్చే సమయంలో తన శిరస్సులోని జటాజూటం మీద ధరిస్తానని చెప్పి అలాగే చేశాడు. గంగానదీ మహా ప్రవాహం పరమేశ్వరుడి జటాజూటం నుండిబీ ఉరుకుతూబీ భగీరథుడు ప్రయాణిస్తున్న మార్గం వెంట పయనిస్తూబీ బక కచ్చాన్ని, తత్పరిసరపర్వత ప్రాంతాలను చుట్టిబీ శుక్తిమతి నదిని తనలో కలుపుకునిబీ ప్రవాహ మార్గంలో అనేక జనావాసాలను అధిగమిస్తూబీ యమునానదిని ఆక్రమించిబీ వరుణా, పుష్కర నదులను విలీనం చేసుకునిబీ తన పవిత్ర జలాలతో భూమిని తడుపుతూబీ తనతో పోటీ పడుతున్న చిన్న-పెద్ద ప్రవాహాలను ఉదారబుద్ధితో తనతో కలిపి వేసుకుంటూబీ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రవాహం సాగిపోయింది. భగీరథుడి రథం వెనుక, గంగానది సగర రాజకుమారుల భస్మరాశులను ముంచెత్తి ప్రవహించగా, వారంతా స్వర్గాన్ని చేరుకున్నారు.

భగీరథుడి తరువాత ఆ వంశ క్రమంలో శ్రుతుడు, నాభవరుడు, సింధు ద్వీపుడు, అయుతాయువు, ఋతుపర్ణుడు, సర్వకాముడు, సుదాసుడు పుట్టారు వరుసగా. సుదాసుడినే కల్మాషపాదుడని కూడా అంటారు. అతడు వశిష్టుడి శాపానికి గురై సంతానం లేనివాడయ్యాడు. శాపకారణాన రాక్షసుడిగా సంచరిస్తూ, బ్రాహ్మణ దంపతులను చూసి, భర్తను పొట్టన పెట్టుకున్నాడు కల్మాషపాదుడు. స్త్రీ సంగమం చేస్తే చచ్చిపోతావని అతడిని శపించింది భార్య. వశిష్టుడి శాప విమోచనం అయిన తరువాత ఒకనాడు భార్య పొందుకోరగా బ్రాహ్మణ స్త్రీ శాపం తెలిసిన భార్య భర్తను వారించింది. ఆ కారణంగా అతడికి పిల్లల్ని కనే యోగ్యత లేకుండా పోయింది. అప్పుడు వశిష్టుడు కల్మషపాదుడి అనుమతితో ఆయన భార్య మదయంతికి గర్భదానం చేసి గర్భం కలిగేట్లు చేశాడు. ఏడేళ్ల తరువాత ఆమె ప్రసవించడానికి కష్టపడుతుంటే, రాతి మొనతో ఆమె కడుపు చీల్చగా ఆమెకు అశ్మకుడనే కొడుకు పుట్టాడు. అతడి కొడుకుకే మూలకుడని, నారీకవచుడని పేర్లున్నాయి.

మూలకుడికి విశ్వసహుడు, అతడికి ఖట్వాంగుడు జన్మించారు. ఖట్వాంగుడు చక్రవర్తై దేవతల మాట మీద రాక్షసులను సంహరించాడు. ఆ తరువాత దేవతలను తన జీవితకాలం ఇంకా ఎంతుందని అడిగాడు. ఎంతో సమయం లేదాన్నారు వాళ్లు. వెంటనే దివ్య విమానం ఎక్కి తన రాజధానికి వచ్చాడు. వచ్చి, పరమేశ్వరుడి మీద మనస్సు లగ్నం చేశాడు. చివరకు ఆ పరబ్రహ్మంలో లీనమయ్యాడు. ఖట్వాంగుడికి దీర్ఘబాహువు, అతడికి రఘువు జన్మించారు. రఘువుకు పృథుశ్రవుడు అతడికి అజుడు, అతడికి దశరథుడు జన్మించారు. దేవతల ప్రార్థన మీద శ్రీమన్నారాయణుడు శ్రీరామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నుడు అనే పేర్లతో దశరథుడికి జన్మించారు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# ఆన ముసురు



ఇగ గిప్పుడు మొగులు మొత్తం
మూసుకొచ్చింది
మబ్బు కాండోలై ఎర్రడాలు వడి మెత్తవడ్డది
ఒక్కో సినుకు సిటుకు సిటుకు మన్కుంటా
పొక్కిలి నేలను ముద్దాడుకుంటా చిందేస్తుంది
మొన్నటి దాకా రోకళ్ళు వల్గే ఎండలతో ఉ
క్కిరబిక్కిరయ్యే పానాలు....
ఇగ గిప్పుడు మొగులు మొత్తం
మూసుకొచ్చింది
మబ్బు కండోలై ఎర్రడాలు వడి మెత్తబడింది
ఒక్కో సినుకు సిటుకు సిటుకు మన్కుంటా
పొక్కిలి నేలను ముద్దాడుకుంటా చిందేస్తుంది
గా సినుకు చిందులకు భూమి మట్టిగంధపు
అత్తరు కొట్టవట్టే!.
ఇగ తప్పెఆన పోటుకు రాలుకుంటా సాన్పి
జల్లవట్టే!.
మీదికెళ్ళి కింది దాకా ఎగ్దారిఆన శేర్లు
దిక్కుంటా సిన్న సిన్నంగా షురువైంది.
నేలతల్లికి బగ్గ దూపైందేమో!. పడ్డ సినికు
పడ్డట్టే ఇట్టే ఇంకిపోతాంది
మూడోద్దుల సంది గింత గూడ
గెరువియ్యకుంటా!.
కుండలతోని కుమ్మరించినట్టే ముసురు వాన
కొట్టవట్టే!.
మొదటి ఆన సెల్కలను సాలువానతోనే తడిపి
పోద్దనుకుంటే!.
ఇరువాలు వాన ఇరుగ గొట్టి సాలుపెట్టుకు
సరిపెట్టుకుంటా సిత్తు సిత్తుగా కురువబట్టే!..
ఇగ గిట్ల ఇరాము లేక కురుసుకుంటా
మట్టి మిద్దెలను తడిపి ముద్ద సేసింది.
గూన పెంకుల ఇండ్ల మీద గోళెంలు దెచ్చి
గుమ్మరించిన్నట్టే
పెంకల సూర్ల నుండి కారుకుంటా ఇళ్లంతా
ఊర్వబట్టే!..
ఊర్సిన కాడల్ల ఉన్న బువ్వగిన్నెలు సదురుడే
సరిపాయే
సేతాడు బాయి నుంచి చేతులతో చెంబుల
ముంచి నీళ్ళు మొఖాలను కడగవట్టే
అద్దొద్దన్న సిన్న పోరగండ్లు నెత్తిన అర్కసంచి
కోలాటం తోని కాగిలపు పడవల
ఆటలాడుతుండ్రు
ఉన్న బర్లు,గొడ్లు గీ సినుకులకు కాదు
దప్పుకపోవట్టే
సెట్టు సిటారు కొమ్మన కట్టుకున్న సక్కని
గూడు తడిసి బిక్కు బిక్కుమంటూ
వణుక్కుంటా పిట్ట రెక్కల్ని అరబెట్టుకుంటా
సంబరవడి మురవబట్టే
గీ ఆనతో నాల్గు గింజలు దొర్కి
పొట్టతిప్పలుండవని కాలం గావలని గా
దేవునికి మొరవెట్టుకుంటుంది.
ఊర్ల ఒర్రెలు,కుంటలు, ఎగవడి పారుకుంటా
వాగు, వంకలు పొర్లి పొలిమేరను
దాటనిత్తలేవాయే
మట్టిల నాటిన విత్తుకు పానమొచ్చి భూమి
పొరలను పొడుచుకువచ్చి చిట్టి చిట్టి
చిగురులేస్తుంది
చెరువుల నీళ్లు అలుగు వారి మత్తడి
దూక్కుంటా
సెల్కలల్ల సేరి సాపలతో ఎదురెక్కుతుండే
పొతం సేసి అల్కిన నారు పోలంల
దొయ్యలు నిండి మొలక నారు
మునుగుతుండే
పైకి లేచిన గడ్డి పరక మీద సినకులు
ముత్యాల కిరీటాన్ని వెట్టే!..
ఆల్యమైన గీ ఆన కాలం మంచిగై
అన్నదాతను ఆదుకుంటే అంతే సాలు!..

**హరీష్ తాటి 9553152939**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది
చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి
గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# "ఏక్ షామ్ చార్మినార్ కే నామ్" సమీక్ష

"వేళ్ళకు పుప్పొడి అంటుకొనే /ఉస్మానియా బిస్కెట్లు/మజా దొంతర్లున్నాయి "-(ఉస్మానియా బిస్కెట్లు), "ఇంద్ర ధనుస్సును /చుట్ట చుట్టి పెట్టినట్టు/వాకిట్లో 'బతుకమ్మ'ను చూశాను"(ముత్యాల నగరం)- ఈ కవితా వాక్యాలు 'రాజా హైదరాబాదీ' అనబడే ప్రముఖ కవి ఆశారాజు వెలువరించిన తన తాజా కవితా సంపుటి 'ఏక్ షామ్ చార్మి నార్ కే నామ్' లోనివి. వ్యోమగాములు అంతరిక్ష ప్రయా ణం చేసి చంద్రుడి ఆనవాలు పసిగట్టే రాళ్లూ రప్పలు తీసుకొస్తే, నేల మీద నిల్చునే ఈ ఆశారాజు డ్రిల్లింగ్ మిషన్ లాంటి చూపులతో చంద్రుడి వీపు మీది సరంజామా ను కనిపెట్టే కవితా కౌశలం కలిగిన కవి.

'జులూస్' శీర్షికన తానే స్వయంగా రాసుకున్న ఉపోద్ఘాతాన్ని ఎవరైనా పరిశీలిస్తే , అది కూడా ఓ కవిత లానే పాఠకులని మురిపిస్తుంది , పకడ్బందీ ప్రణాళిక తో కూడిన నడక వలన. కవిత్వం రాయడం తప్ప మరో ప్రక్రియ రాదని, మనుషులను ప్రేమించడం తప్ప ఇంకో విద్య తెలియదని అనడం మామూలు మాటలు గానే అనిపించవచ్చు. కానీ కవితా సాధకులకి ఆ సాధక బాధకాలు పూర్తిగా తెలుస్తాయి. నిత్య సంఘర్షణలకు గురిచేసే రాజకీయ వాతావరణం తాకిడి తట్టుకొని , ఏకాగ్రత ని పరుగు తపస్సు లా చేపట్టి అక్షరాలని పేనితేనే కవనం బొమ్మ దాలుస్తుంది. జ్వరం తో శక్తి ఉడిగిపోతుం ది కూడా. అదొక భౌతిక శక్తిని హరించే ఓ మానసిక శ్రమ.

'ప్రేమికులకు ముసలితనం రాదు' అన్న కవితలో 'చార్మినార్ మీది చందమామను /షాయర్ మనసు లోని/ గంగా జమునీ తహజీబ్‌ను /ఎవరూ దొంగిలించలేక పోయారు' అన్న వాక్యాలు చార్మినార్ నగరం మీది ధృడమైన కవి ప్రేమను పట్టి ఇస్తాయి. అలాగే మతసామరస్యం మీది మమకా రాన్ని కూడా తెలుపుతాయి. సాధారణంగా ప్రేమ అనగానే ప్రణయం ఒక్కటే చప్పున స్ఫురిస్తుంది అందరికీ ,కానీ ఇక్కడ నగరం, ప్రజలు అన్నిటి మీదాకవి చూపించిన ఆరాధన





కనిపిస్తూ ఉంటుంది పైన చెప్పుకున్న విధంగానే, అదీ నిర్విరామంగా. సాహిత్యం లో ఆత్మ కథాత్మక రచనలు వెలువడుతుంటాయి వివిధ ప్రక్రియల్లో. అలాగే ఆయా కవుల రచయితల వృత్తి స్థలాల నేపథ్యాల్లో. ఇక్కడ ఈ కవి కి కవితా ప్రక్రియ దొరికింది. 'హైదరాబాద్ ని తిట్టకు బిడ్డా ' అన్న కవిత గట్టి నప్పుడే స్థానికత తో అస్తిత్వాన్ని పదిలపరచుకునే స్వభావం తెలిసివస్తుంది. ఈ కవిని ఎవరైనా ఎలాగుంటారు అని అడిగితే అతని ఒడ్డూ పొడుగులు ఈ విధంగా దర్శనమిస్తాయి: "నా అరచేతులు చూడండి / హైదరాబాద్ కనిపిస్తుంది ! నేను నిలుచుంటే నిలువెత్తు చార్మినార్ దర్శనమిస్తుంది!". ఇంకా 'ఎలాన్ మస్క్ ' కన్నా, 'ప్రపంచ సుందరి ' కన్నా 'ఇంట్లో ఉన్న చార్మినార్ బొమ్మే ' తరగని నిధి అని సవాలు చేస్తాడు ఈ నగర కవి. అయితే వర్తమానం లో ప్రజలు విశ్వ పౌరులు గా మారుతున్న వైనం ఓ పక్క ఉంది. ఎప్పటికీ ఏ నగరం లో నివసిస్తే అదే వాళ్ళ నగరం గా చెప్పుకునే పరిస్థితి కూడా చూస్తున్నాం. అయితే ఈ కవికి ఆ అవసరం రాలేదు. పుట్టింది, పెరిగింది, బ్రతుకంతా గడిపింది, డెబ్బై యేళ్ళ జీవిత పయనం అన్నీ ఈ ఛార్మినార్ నగరం లోనే. అయినా పుట్టిన నేల మీది మమకారం జీవితాంతం కాపురం చేస్తూనే ఉంటుంది. అది మానవ అవసరం కూడా. అదే ప్రేమ, మమకారాలకు , మానవత్వానికి చిరునామా. 'కులీ కుతుబ్ షా నిర్మించిన హైదరాబాద్ /మనుషులతో నగరం కళ కళ లాడాలని /కోరుకున్న కోరికే గొప్ప కవిత్వం అంటాడు ఈ కవి. దానికి తగ్గట్టు గా ఈ కవి ' ఈద్ కా చాంద్ ' కవిత లో రంజాన్ బజార్ వీధిని ఓ గూగుల్ మ్యాప్ లా చిత్రీకరించారు, శాలి బండ నుంచి మదీనా దాకా, 'ఏ వేడుకా సరితూగని, ఈ రంజాన్ బజార్ / మిణుగురులు వాలిన లోకమయింది 'అంటూ. ఈ సంపుటిని "నా తెలంగాణా ప్రజలకు గౌరవం తో.,..' అని అంకితమివ్వడం జరిగింది. 'జై తెలంగాణ' అన్న కవితలో 'మిత్రునితో కలిసి చెత్త కుండీలు , స్తంభాలు /రోడ్డుకు అడ్డంగా వేసిన 'పెద్ద రాజా 'ను/ 'గుల్జార్ హౌస్ ఇష్టంగా చూసింది' అంటూ. అతని సామాన్- " ఒకటి చాయ్!/ మరొ కటి ప్రేమ!! ఒక పాగల్ గాడు ,/కవి కావడానికి / ఇవి చాలు కదా!? %-% గురించి చెప్పుకోస్తాడు. ' కానీ చంటి బిడ్డ కోసం /సాలార్ జంగ్ మ్యూజియం రోడ్ లో / 'మక్క బుట్ట' లామే ,/ కొమ్మకు కట్టిన చీర ఊయల / ఊడిపోయి జారి పోకపోతే మంచిది! %-% అంటూ తన కవితను నడిపిస్తాడు 'మెట్రో రైళ్ల మీద దుపట్టాల్లా వర్షం' అన్న శీర్షిక తో. "ఎక్కడెక్కడ ఆగి చూసినా /అప్పుడు బడిలో ఆడుకొంటూ తన్నిన బంతి ,/ పావురాల కాంపౌండ్ ఎత్తును దాటింది/ అది ఏభై అంతస్తుల 'కోకాపేట' మేడలకు తగిలి, /ఇప్పటికీ ఎగురుతున్నట్టే వుంటుంది.' అంటూ 'చరిత్ర నడిచిన సొగసులు ' కవిత సాగింది. అలాగే కవితా ధ్వని మోగింది. వస్తుపరంగా విశ్లేషణలు ఆశించడం జరుగుతూనే ఉంటుంది. ఎందుకంటే వస్తువు కాల సంబంధి కనుక. కవితా పరంగా ఇది హైదరాబాద్ గూగుల్ మ్యాప్.

**-ఒబ్బిని సన్యాసి రావు, 9849558842**

# గుండ్రాంపల్లి బడి పిల్లల"మంత్ర దండం"

శాస్త్ర సాంకేతికాలు అభివృద్ధి చెందుతున్న నేటి కాలంలో మూఢ నమ్మకాల నుండి దూరం చెయ్యడానికి, సమాజం లోని రుగ్మతలను తరిమి కొట్టడానికి ఆబాల గోపాలంను జాగరూకులను చేయడానికి సశాస్త్రీయంగా విద్యార్థులచే రూపుదిద్దుకున్న కథల పుస్తకం మంత్ర దండం. బాల్య దశలో ఉన్న పిల్లలను చైతన్యవంతులను చెస్తే మంచి సమాజం తయారవుతుందనే సంకల్పంతో సరి కొత్త ప్రయోగమే ఈ కథల సంపుటి.పరిశోధకురాలైన డాక్టర్ ఉప్పల పద్మ గారు పిల్లల మనస్తత్వాన్ని బాగా తెలిసినటువంటివారు. వీరు ఇంతకుముందు కూడా పిల్లల చేత ఎన్నో రచనలు చేయించి సంకలనాలు వెలువరిం చినారు. ఎన్నో సృజనాత్మక రచనలను విద్యార్థుల పాఠాలకు ముడిపెట్టి రచనలు చేయించడంలో వీరిది అందవేసిన చేయి.

కాలక్షేపానికి పరిమితమైనటువంటివి కొన్ని కథలు. అలా కాకుండా చక్కటి శాస్త్రీయ దృక్పథం తో కూడుకున్నటువంటిది మంత్ర దండం కథలు . ఇప్పటి వరకున్న కథలన్నిటికీ భిన్నమైన కథల సమాహారం ఈ మంత్ర దండం.శాస్త్రీయ విజ్ఞానంతో కూడిన "తొలి తెలుగు కథల సం కలనం"గా చెప్పవచ్చు. గుండ్రాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల పిల్లలచే చక్కటి కథలు రాయించిన సంపాదకులు డాక్టర్ ఉప్పల పద్మ గారికి ఈ సందర్భంగా అభినందనీయులు.

"బయటపడ్డ నిజం" కథలో ఎవరిని గుడ్డిగా నమ్మకూడదు అనే నీతిని రిత్విక్ గౌడ్





చాలా చక్కగా ఇందులో వివరించాడు. చక్కటి కథ ఇది మరో కథ నిమ్మ కాయలకు జ్వరం రాదు కథలో అతి భయం పనికి రాదు అనే చక్కటి నీతిని రచయిత్రి అక్షిత బాగా వివరించింది. ఇది ప్రతి ఒక్కరు చదవదగిన కథ.

"భయం లేదు గియం లేదు" అనే కథలో మూఢనమ్మకాలను నమ్మకూడదు అనే నీతిని సురేష్, అఖిల్, సంజయ్, అక్షయ్ అనే పాత్రల ద్వారా అక్షిత చాలా చక్కగా వివరించింది. ఈ సందర్భంగా రచయిత్రికి ప్రత్యేక అభినందనలు.

మరో కథ చేతబడి గురించినది "అత్త కోడళ్ళు". ఈ కథలో మూఢనమ్మకాలు నమ్మకూడదని సత్తెమ్మ తెలుసుకున్నది. తన కోడలుకు తనను చూసి భయపడ వద్దని చెప్పింది. ఈ కథను రిషిక చాలా చక్కగా రచించింది. ప్రతి సమస్యకు పరిష్కారాన్ని చూపెట్టే శక్తివంతమైనటువంటి ఆయుధం విద్య. చూసినది ,విన్నది కన్నది మదిలో దృశ్యాలను కథలుగా మలిచిన గుండ్రాంపల్లి చిన్నారులు అభినందనీయులు. చిన్నారుల్లో ఆలోచనలకు విజ్ఞాన పరమైన బీజాలను నాటిన ఉపాధ్యాయురాలు పుస్తక సంపాదకులు డాక్టర్ ఉప్పల పద్మ గారికి ప్రత్యేక అభినందనలుఇందులోని ప్రతి ఒక కథ చక్కటి సందేశాత్మకంతో కూడినటువంటిది . మొత్తం 19 కథలు. దేనికదే ప్రత్యేకతలను కలిగి ఉన్నాయి. పుస్తక ముఖ చిత్రం చాలా అందంగా ఉంది.మొత్తం పేజీల సంఖ్య 48 .పుస్తకం వెల 95 రూపాయలు. ఇలాంటి పుస్తకాలు, కథలు మరెన్నో చిన్నారుల కలం నుండి జాలువారాలని కోరుకుంటూ అభినందనలు శుభాకాంక్షలు పుస్తక ప్రతులకు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండ్రాంపల్లి , చరవాణి:9959126682

**పుస్తక సమీక్షకులు :**
**యాడవరం చంద్రకాంత్ గౌడ్ ,**
**9441762105**

# పుస్తకాల తోటలో (49)

## డా: అమ్మిన @ 77298 83223





నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ బాలసాహితీవేత్త మూడు దశాబ్దాల పాటు భావి పౌరులను తీర్చిదిద్దడంలో అవిశ్రాంతంగా కృషి చేయడంతో పాటు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అబ్దుల్ కలాం చేతుల మీదుగా అందుకున్న అదృష్టవంతుడు మేరెడ్డి యాదగిరి రెడ్డి,

ఆయన కలం మంచి వెలువడిందే "పిట్టగూళ్లు" పిల్లల కథా సంపుటి,18 కథల మేడ వెంపుతో ప్రచురించిన దీనిలో దేశభక్తి, యుక్తిదాయక, మానవ సంబంధాలకు చెందిన కథా వస్తువులు కనిపిస్తాయి,

అల్లరి చిల్లరగా తిరుగుతూ బాధ్యత లేకుండా సమయం వృధా చేసుకున్న గోపాలం అనే పిల్లాడిలో అలసట తెలియని చీమలు చేసే పట్టుదల గల పని ద్వారా ఎలాంటి మార్పు వచ్చిందో చెబుతూ భావి జీవితాలకు క్రమశిక్షణ యొక్క అవసరం ఏమిటో కళ్ళకు కట్టినట్టు చెప్పిన కథ "చీమలు నేర్పిన పాఠం" మొదలు ప్రతిభ ఉంటే సరిపోదు బంగారానికి సుగంధం జతచేసినట్టు ప్రతిభకు క్రమశిక్షణ అత్యవసరం అని మంచి నీతిని పంచిన చక్కని కథ "బడాయి" వరకు సాగిన ఈ కథల జావళిలో ప్రతి కథ ఒక మేలిముత్యం అనవచ్చు,

స్వార్థంతో సంపాదించే సంపాదన కన్నా పరోపకారంతో చేసే సంపాదన సకల విధాలా శ్రేయస్కరం అని నిరూపించిన చక్కని కథ "రాజ పదవి",

జీవ కారుణ్య విలువ చాటుతూ సీనయ్య అనే రైతు పెంపుడు కుక్క అతడు రతన్లాల్ సేటు వద్ద చేసిన అప్పు ఎలా తీర్చిందో చెబుతూనే... సీనయ్య తొందరపాటు తనానికి కుక్క ఎలా బలయిందో తెలుసుకోవాలి అంటే "బాకీ తీరిపోయింది" కథ తప్పక చదవాలి, చేసే పనులతోనే గాక మంచి ఆలోచనను బట్టి కూడా మనుషులకు విలువ ఇవ్వాలి అని చాటి చెప్పిన ఎం చక్కని కథ "దొంగ త్యాగం", ఇది రచయిత ఆలోచన తీరులో సవ్యంగానే ఉన్నా... నేటి తరం ఆధునిక బాలలకు కాస్త వాస్తవ దూరంగా ఉంటుంది.

"పిల్లలు మంచివారుగా చెడ్డవారుగా పుట్టరు తయారవుతారు" అని నిజం నిరూపిస్తూ పెద్దవాళ్ల స్వార్థ చింతనతోనే కొందరు పిల్లలు చెడు అలవాట్లకు దగ్గరవుతున్నారు అనే సత్యం చాటుతూ.... చింటూ అనే పిల్లాడు తల్లిదండ్రుల అలసత్వంతో సెల్ఫోన్ కి ఎలా బందీ అయ్యాడో వివరిస్తూనే... అతనితో ఆ అలవాటును వాళ్ళ తాతయ్య ఎలా మాన్పించాడో తెలుసుకోవాలి అంటే "సెల్ ఫోన్" కథ ప్రతి తల్లిదండ్రులు చదివి తీరాల్సిందే, నేటితరం ఆధునిక బాల్యానికి అత్యవసరమైన ఇలాంటి కథ రాసిన రచయిత శతశాతం అభినందనీయుడు అయ్యారు,

చేసిన ప్రతి తప్పుకు శిక్షలు వేసుకుంటూ పోకుండా అసలు తప్పులు చేయడానికి గల కారణం తెలుసుకొని పరిష్కరించడం వల్ల తప్పులు జరిగే అవకాశాలు తగ్గుతాయి, అనే చక్కని నీతిని ఆవిష్కరించిన యుక్తి దాయక కథ "దొంగ తెలివి"

పొదుపు అవసరమే..! కానీ మరీ పిసినారితనం అసలు పనికిరాదు అని చక్కని హెచ్చరిక చేసిన "పిసినారి" కథలో చలపతి అనే రైతు తన అతిపిసినారి గుణంతో ఎలా నష్టపోయింది కళ్ళకు కట్టినట్టు చెప్పి ఆ తీరు వారి కళ్ళు తెరిపించారు ఈ కథ ద్వారా రచయిత,

శివాజీ మహారాజ్ స్త్రీ భక్తిని చాటే శివాజీ రాజనీతి, గాంధీజీ లోని నిరాడంబరత అతనిని మహాత్ముడుగా ఎలా మార్చిందో తెలియాలి అంటే మహాత్మా గాంధీ కథ విధిగా చదవాలి, అబ్రహం లింకన్ హృదయాన్ని కదిలించి అతని జీవితాన్నే మార్చిన సంఘటనతో పాటు, యుక్తిదాయక కథల చిరునామా దారు అయిన బీర్బల్ చతురత చాటిన కథ "ఏది మంచిది?" వంటి కథలు ఇందులో చదవచ్చు.

కోపం, అహంకారం, మనుషిలోని ప్రతిభను ఎలా నిర్వీర్యం చేస్తాయో చెబుతూనే... తల్లిదండ్రులను సేవించడం ద్వారా కలిగే లాభం గురించి కళ్ళకు కడుతూ సాగిన కౌశికుని తాలూకు కథ "పితృభక్తి" ప్రతి విద్యార్థి విధిగా చదవాలి, ఇలా ప్రతి కథ ఒక ప్రయోజనవంతంగా సాగిన ఈ చక్కని కథల సమాహారం "పిట్టగూళ్లు" రచయిత మేరెడ్డి యాదగిరి రెడ్డి అభినందనీయులు.

**పిట్ట గూళ్లు (పిల్లల కథలు) పేజీలు:76,వెల:100/-రూ, ప్రతులకు: రచయిత, సెల్: 99494 15796.**

# ఆధునిక హంగులతో 'బుద్ధునితో నా ప్రయాణం'

## రెండున్నర గంటలు ప్రేక్షకులను కట్టిపడేసిన నాటకం

స్టేజీ నాటకానికి ఆధునిక హంగులు అద్దారు. నాటకంను ప్రదర్శించే తీరులో నూతన పోకడలకు ప్రాధాన్యత ఇచ్చారు. రికార్డ్ చేసిన నాటకాన్ని 30 మంది కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. భాష, భావం, సంగీతం, నృత్యాలతో బౌద్ధాన్ని స్టేజీపై ఆవిష్కరించారు. ఎలక్ట్రానిక్ మీడియా ఆవహించిన ఈ రోజుల్లో వందల మంది ప్రేక్షకులను కదలకుండా రెండున్నర గంటలు కట్టిపడేసింది. నాటకాన్ని చూసినవారందరికీ ఓ కొత్త అనుభూతిని కలిగించింది. అదే 'బుద్ధునితో నా(అంబేద్కర్) ప్రయాణం' అనే నృత్యరూప నాటకం. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన బుద్ధుడు ఆయన ధర్మం పుస్తకం ఆధారంగా ఈ నాటకాన్ని రాశారు. ఆ నాటి సామాజిక పరిస్థితులను, గౌతముడు బుద్ధుడిగా మారిన తీరు, బుద్ధుని బోధనల సారంతో బౌద్ధం-అంబేద్కరిజంని ఆవిష్కరించారు. బౌద్ధానికి, బుద్ధునికి, జీవితానికి సంబంధించిన అనేక ప్రశ్నలకు, సందేహాలకు సమాధానాలు లభిస్తాయి. అంబేద్కర్ కలిగిన సందేహాలు ఎలా నివృత్తి అయ్యాయో, మనకి కూడా నివృత్తి అవుతాయి. ఒక్క మాటలో చెప్పాలంటే జ్ఞానోదయం అవుతుంది. ఇక ఆచరించడం అనేది మనపైనే ఆధారపడి ఉంటుంది. అతి సామాన్యులకు కూడా అర్థమయ్యే రీతిలో ఎక్కవ భాగం వాడుక భాషలో ఈ దృశ్యరూపకాన్ని అద్వితీయంగా రూపొందించారు. కొన్ని దృశ్యాలు చాలా ప్రత్యేకంగా ప్రదర్శించారు. వాటిలో గౌతముడు బుద్ధుడిగా మారిన సన్నివేశం చూపరులను బాగా ఆకట్టుకుంది. వేదికపై ఒకేసారి మూడు సన్నివేశాలు కనిపిస్తాయి. రికార్డ్ చేసిన నాటకం అయినా, ప్రేక్షకులు గమనించలేనంగా నటీనటులు అందరూ పెదాల కదలికను ప్రదర్శించారు. రికార్డ్ చేసిన నాటకం అయినందునే నిర్ణయించిన ప్రకారం 2.20 గంటలకు ముగుస్తుంది.

బుద్ధుడి పాత్రధారి చాలా అందంగా ఉన్నారు. చక్కటి ముఖవర్చస్సు. బుద్ధుడిలోని ఆ శాంతం, ప్రేమ, అనురాగం, ఆప్యాయత, నడక, నమ్రత, స్థిత ప్రజ్ఞత, మరణాన్ని జయించిన తేజస్సు ఆ నటుడిలో మూర్తీభవించింది. ఆయన మాటతీరు, అభినయం అద్వితీయం. నాటకం ఆద్యంతం, స్టేజీపై లైట్లు ఆఫ్ చేసిన సమయంలో కూడా ఆ నటుడి నటన ఒకేతీరుగా ఉండటం ప్రత్యేకం. అంబేద్కర్ పాత్రధారి కూడా చాలా చక్కగా నటించారు. ఆయన నడవడి, మాటతీరు, సందేహాలు వ్యక్తం చేసే విధానం బాగా ఆకట్టుకున్నాయి. బుద్ధుడు, అంబేద్కర్ ఇద్దరి వస్త్రధారణ బాగుంది. నాటకం మొత్తాన్ని మోసిన ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు మొత్తం ఆరుగురు నృత్య కార్మికులు, శ్రామికులు, కళాకారుల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. వారు నాటకం మొత్తం శ్రమించారు. వారు అలుపెరుగకుండా, చెమటలు కక్కుతూ, ప్రేక్షకుల ఆసక్తి తగ్గకుండా నృత్యం చేశారు. కథంగా వారే నడిపారు. దాదాపు రెండు గంటలు వారు నృత్యం చేయడంతోపాటు వివిధ రకాల పాత్రలు కూడా పోషించడం విశేషం.

**మైనస్ పాయింట్లుు:** నాటకం ఇతివృత్తం, ప్రదర్శన తీరు ఎంత అద్భుతంగా ఉన్నప్పటికీ క్లైమాక్స్‌లో హిందు మతాన్ని విమర్శించడం ప్రేక్షకులు జీర్ణించుకోలేకపోయారు. మతం ఏదైనా(ఏదైనా) మత్తు మందులాంటిదే. అందులో సందేహంలేదు. అలాంటప్పుడు ఒక్క హిందు మతాన్నే విమర్శించడం సరైన ఆలోచన కాదని నాకు అనిపించింది. అంబేద్కర్ బౌద్ధ ధర్మాన్నే ఎందుకు స్వీకరించారు.? అది మరో అంశం. అంబేద్కరిస్టులలో అత్యధిక మంది క్రైస్తవులు లేక ఆ మతానికి చెందిన కుటుంబాల నుంచి వచ్చినవారే. ఇది మరో పెద్ద అంశం. వాటిజోలికి నేను వెళ్లడంలేదు. సమాజానికి ఎంతో ఉత్తమమైన, విలువైన సందేశాలను అందించిన, బుద్ధుని బోధనలను అత్యంత ఆసక్తికరంగా చూపించి, వినిపించి, చివరకు హిందు మతాన్ని విమర్శించిన తీరు అసలు బాగోలేదు. ఉత్తమ బోధనలతో శిఖర స్థాయికి వెళ్లిన ఆలోచనలు చివరి అయిదు నిమిషాలలో ఒక్కసారిగా దిగజారినట్లనిపించింది. ఈ సమాజానికి ఈ నాటకం అవసరం చాలా ఉంది. బౌద్ధం, అంబేద్కర్ భావజాలంతోపాటు ప్రపంచ మానవ జాతికి కావలసిన అనేక అంశాలను అత్యంత సులువుగా అర్థం చేసుకునే విధంగా నాటకంని ప్రదర్శించారు. అందువల్ల, నాటక రచయిత, ప్రదర్శకులు ఈ విషయాన్ని తప్పక ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇక ముందు ముందు ప్రదర్శనలలో మార్పులు చేస్తే మంచిదని నా అభిప్రాయం.

నాటకంలో భాష 90 శాతం వ్యవహారికమే వాడారు. ఓ పది శాతం మాత్రం గ్రాంథికం వాడారు. దానిని కూడా వ్యవహారికంలోకి మార్చవలసిన అవసరం ఉందనిపించింది. విజయవాడ మొగల్రాజ్ పురం సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో జూలై 22 మంగళవారం రాత్రి బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠం, కామ్రేడ్ జీఆర్కే - పోలవరపు సాంస్కృతిక సమితి వారి సంయుక్త సహకారంతో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా వందల మంది నాటకం చూసేందుకు వచ్చారు. వారిలో కమ్యూనిస్టు పార్టీలకు చెందిన వారితోపాటు ప్రగతిశీలవాదులు, ఇతర ప్రముఖులు కూడా ఉన్నారు. కదలకుండా కూర్చొని చూశారు. ఓ నాటకం పట్ల ప్రజలు ఇంతటి ఆసక్తికనపరచడం, వారి ఆలోచనల స్థాయికి తగ్గకుండా నాటకాన్ని ప్రదర్శించడం గమనార్హం.సంతోషం.

**మరో మైనస్ పాయింట్ :** ముందుగా ప్రకటించిన ప్రకారం నాటకంని ప్రారంభించలేదు. గంట ఆలస్యంగా నాటకాన్ని మొదలు పెట్టారు. నా దృష్టిలో ఇది క్షమార్హం కాదు. ఎందుకో వివరిస్తాను. బుద్ధుడు - అంబేద్కర్ లను ఉన్నతమైన వ్యక్తులుగా ప్రపంచం గుర్తించింది. తెలుగు నేలపై సామాజిక, రాజకీయ, తాత్విక కోణాలను స్పృశిస్తూ, వారిద్దరి గురించి, వాళ్ళు సమాజం కోసం పడిన తపన గురించి, సమాజానికి వారు చూపించిన సార్వకాలికమైన సత్యాలను, వారి జీవితాల్లో జరిగిన పలు సంఘటనలను సంగీత, సాహిత్య సమ్మేళనంతో నిండిన గొప్ప కళారూపంగా, అత్యంత ఆధునిక సాంకేతిక, సౌండ్ అండ్ లైటింగ్ విధానాలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసే విధంగా నాటకంని ప్రదర్శిస్తున్నట్లు రెండు తెలుగు రాష్ట్రాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. చేస్తున్నారు. ప్రదర్శిస్తున్నారు. బౌద్ధులు, బౌద్ధాభిమానులు, అంబేద్కరిస్టులు, వామపక్ష వాదులు, అభ్యుదయ వాదులు, సామాజిక మార్పును కాంక్షించే ప్రగతిశీలు అందరినీ ఈ నాటకం పేరుతో కూడకడుతున్నారు. ఇది చాలా మంచి పరిణామం. ఇప్పటికే రెండు రాష్ట్రాలలో మంచి గుర్తింపు పొందారు. దానిని దృష్టిలో పెట్టుకుని దూర ప్రాంతాల నుంచి కార్లు, బస్సులు, టూవీలర్ల పై వందల సంఖ్యలో ప్రేక్షకులు వచ్చారు. సమాజంలో ఓ విప్లవాత్మకమైన మార్పు రావాలన్న దసాశయంతో ఈ నాటకంని ప్రదర్శిస్తున్నారు. అందువల్ల ఒక్క క్షణం కూడా ఆలస్యం జరగకుండా సమయపాలన పాటించవలసిన అవసరం నిర్వాహకులకు ఉంది.



**-శిరందాసు నాగార్జున, 9440222914**

## మళ్లీ లక్ష రూపాయల దిగువకు పసిడి



బంగారం, వెండి ప్రియులకు శుభవార్త వచ్చేసింది. ఎందుకంటే చాలా రోజుల తర్వాత పసిడి ధరలు మళ్లీ లక్షలోపునకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో జులై 27, 2025న ఉదయం 6:20 గంటల సమయానికి గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, దేశంలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముకు రూ.540 తగ్గి రూ.99,930కు చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,600కు చేరింది. అలాగే వెండి ధరలు కూడా కిలోకు రూ.1900 తగ్గుముఖం పట్టాయి.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు**

హైదరాబాద్: 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములకు) రూ.99,930, 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,600, వెండి (కిలోకు) రూ.1,26,000.ఢిల్లీ: 24 క్యారెట్ల బంగారం రూ.1,00,080, 22 క్యారెట్ల బంగారం రూ.91,750, వెండి రూ.1,16,000.ముంబై: 24 క్యారెట్ల బంగారం రూ.99,930, 22 క్యారెట్ల బంగారం రూ.91,600, వెండి రూ.1,16,000.చెన్నై: 24 క్యారెట్ల బంగారం రూ.99,930, 22 క్యారెట్ల బంగారం రూ.91,600, వెండి రూ.1,26,000.బెంగళూరు: 24 క్యారెట్ల బంగారం రూ.99,930, 22 క్యారెట్ల బంగారం రూ.91,600, వెండి రూ.1,16,000.ఈ ధరలు స్థానిక పన్నులు, రవాణా ఖర్చులు, మార్కెట్ డిమాండ్‌పై ఆధారపడి నగరాల మధ్య స్వల్ప వ్యత్యాసాలను చూపిస్తాయి.

**ధరల తగ్గుదలకు కారణాలు**

గ్లోబల్ మార్కెట్‌లో బంగారం ధరలు ఒడిదుడుకులకు లోనయ్యాయి. అమెరికన్ డాలర్ బలపడటం వల్ల బంగారం ధరలు తగ్గాయి. ఎందుకంటే బంగారం ధరలు సాధారణంగా డాలర్‌తో విలోమానుపాతంలో ఉంటాయి. డాలర్ విలువ పెరగడం వల్ల బంగారం కొనుగోళ్లు తగ్గాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్, ఇతర సెంట్రల్ బ్యాంకుల వడ్డీ రేట్ల నిర్ణయాలు బంగారం ధరలపై ప్రభావం చూపాయి.

## కొటక్ మహీంద్రా బ్యాంక్ లాభాలలో స్థిరత

ముంబయిలో జులై 26, 2025న జరిగిన బోర్డు సమావేశంలో, కొటక్ మహీంద్రా బ్యాంక్ 2025%–%26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి చెందిన అన్‌ఆడిటెడ్ ఫలితాలను ప్రకటించింది. బ్యాంక్ యొక్క కన్సాలిడేటెడ్ లాభం ₹4,472 కోట్లు కాగా, స్టాండ్‌లోన్ లాభం ₹3,282 కోట్లుగా ఉంది. బ్యాంక్ లాభం గత సంవత్సరం ఇదే త్రైమాసికంతో పోల్చితే కొద్దిగా తగ్గినప్పటికీ, అనుబంధ సంస్థల మంచి పనితీరుతో మొత్తం కన్సాలిడేటెడ్ లాభం పెరిగింది.

బ్యాంక్‌కు సంబంధించిన నికర రుణాలు 14% వృద్ధితో ₹4,44,823 కోట్లకు చేరాయి. డిపాజిట్లు కూడా 13% పెరిగి ₹4,91,998 కోట్లకు చేరాయి. నికర వడ్డీ ఆదాయం ₹7,259 కోట్లకు చేరి 6% సంవత్సరం వృద్ధిని సాధించింది. బ్యాంక్ నికర వడ్డీ మార్జిన్ 4.65%గా నమోదైంది. ప్రస్తుత ఖాతాలు, పొదుపు ఖాతాలు కలిపిన కాసా నిష్పత్తి 40.9%గా ఉంది.

కన్సాలిడేటెడ్ స్థాయిలో, ఆస్తులపై రాబడి 2.03% కాగా, ఈక్విటీపై రాబడి 11.13%గా ఉంది. బ్యాంక్ యొక్క మొత్తం ఓయూఎం రూ. 7.5 లక్షల కోట్లకు చేరింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 18% వృద్ధిని సూచిస్తోంది. దేశీయ మ్యూచువల్ ఫండ్ ఈక్విటీ ఓయూఎంలో 22% వృద్ధి కనిపించింది. క్యాపిటల్ అడిక్వసీ రేషియో 23% వద్ద ఉండగా, సిఇటి1 రేషియో 21.8%గా ఉంది. బ్యాంక్ తన ఖాతాదారుల సంఖ్యను 5.4 కోట్లకు పెంచుకుంది. అనుబంధ సంస్థలు అయిన కొటక్ సెక్యూరిటీస్, లైఫ్ ఇన్సూరెన్స్, ఎఎంసి తదితర సంస్థల లాభాల్లో గణనీయమైన వృద్ధి కనపడింది, ఇది గ్రూప్ మొత్తానికి స్థిరమైన ప్రదర్శనకు దోహదపడింది.

## తెలంగాణ ఎస్ఎంఈలకు ఏఐతో కొత్త దిశ



తెలంగాణ రాష్ట్రం చిన్న, మధ్య తరహా పరిశ్రమలఅభివృద్ధిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో కొత్త దశలోకి అడుగుపెడుతోంది. హైదరాబాద్ నుంచి గ్రామీణ కేంద్రాల వరకూ 8.9 లక్షలకుపైగా ఎంఎస్ఎంఈ లు ఫార్మా, ఇంజనీరింగ్, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఏఐ వినియోగం ద్వారా కార్యకలాపాలను వేగవంతం చేసుకుంటున్నాయి. ఆటోమేషన్‌కు మించి, %గా×%ను వ్యాపార నిర్ణయాలు, డిజిటల్ అనలిటిక్స్ కోసం కూడా విస్తృతంగా వినియోగిస్తున్నారు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ ఎస్ఎంఈ విభాగం అధ్యక్షుడు శేఖర్ భండారి ప్రకారం, వ్యవస్థాపకులు సాంకేతికతపై అవగాహనతో ముందుకు సాగుతున్నారు. ఏఐ ఇప్పుడు భవిష్యత్ పరికరం కాదు ు ఇది ఎస్ఎంఈల వృద్ధికి ప్రస్తుత సాధనం. కొటక్ ఎఫ్ వై ఎస్ వంటి ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఎస్ఎంఈ లు ట్రేడ్ ఫైనాన్స్‌ను డిజిటల్‌గా చేయడం, చెల్లింపులు, కలెక్షన్లు సరళతరం చేయడం, వర్కింగ్ క్యాపిటల్‌ను మెరుగుపరచడం చేస్తున్నాయి. కొటక్ తన బ్యాంకింగ్ సేవలతో పాటు, పారిశ్రామిక మండలాల్లో మౌలిక సదుపాయాలపై పెట్టుబడి పెడుతోంది. ఎస్ఎంఈలతో నేరుగా పనిచేస్తూ వారి అవసరాల ప్రకారం పరిష్కారాలు అందిస్తోంది. ఈ విధానం వల్ల ఏఐ ఆధారిత డాష్‌బోర్డ్ ద్వారా నగదు ప్రవాహం అంచనా వేయడం, ఇన్వెంటరీ నిర్వహణ, కొత్త మార్కెట్లను గుర్తించడం వంటి ఫలితాలు వెలుగులోకి వస్తున్నాయి.

తెలంగాణ వ్యవస్థాపకులు తెగువతో ముందుకు సాగుతూ ఏఐ ఆధారిత వ్యాపార పరిష్కారాల్లో నాయకత్వం వహిస్తున్నారు. కొటక్ దీనికి మద్దతుగా ఉన్నతమైన, ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్‌ను అందిస్తోంది. రాష్ట్రం అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తుండగా, ఎస్ఎంఈలు దీర్ఘకాలిక స్థిరతతో భవిష్యత్తును నిర్మించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి.

## రిలయన్స్ స్పష్టీకరణ ఈడీ దర్యాప్తు పూర్తయింది

దర్యాప్తు ముగిసింది %–% పూర్తి సహకారం.జులై 27, 2025న రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వెల్లడించిన ప్రకారం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు అన్ని కేంద్రాల్లో పూర్తయ్యింది. సంస్థ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించారని, భవిష్యత్తులోనూ ఇదే విధంగా సహకారం అందిస్తామని తెలిపింది. కంపెనీ కార్యకలాపాలపై ప్రభావం లేదు.ఈ ఈడీ చర్య సంస్థ కార్యకలాపాలు, ఆర్థిక పనితీరు, షేర్‌హోల్డర్లు, ఉద్యోగులు లేదా ఇతర ఏ స్టేక్‌హోల్డర్లపై ఎలాంటి ప్రభావాన్ని చూపలేదని కంపెనీ స్పష్టం చేసింది. ఇది రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) లేదా రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ (ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్) కు చెందిన పాత లావాదేవీలకు సంబంధించిన దర్యాప్తుగా తెలుస్తోంది.

రిలయన్స్ ఇన్‌ఫ్రా స్వతంత్ర సంస్థ.రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఆర్‌కామ్‌తో దా ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్‌ తో ఎలాంటి వ్యాపార సంబంధాలు లేవు. సంస్థ పూర్తిగా స్వతంత్రమైన లిస్టెడ్ ఎంటిటీ. ఆ సంస్థలపై ఉన్న కేసులు ఇప్పటికే కోర్టుల్లో విచారణలో ఉన్నాయని కంపెనీ పేర్కొంది. అనిల్ అంబానీ రిలయన్స్ ఇన్‌ఫ్రా బోర్డులో లేరు, అందువల్ల వారి మీద చర్యలకు సంస్థపై ఎలాంటి ప్రభావం ఉండదు.

వ్యాపార పరమైన దృష్టి కొనసాగుతుంది.ఈ చర్యల వల్ల సంస్థ వ్యాపార కార్యకలాపాల్లో ఎలాంటి ఆటంకం రాలేదని కంపెనీ తెలిపింది. పవర్, రోడ్లు, మెట్రో రైలు, డిఫెన్స్ రంగాల్లో స్పెషల్ పర్పస్ వెహికల్స్ (ఎస్ పివిలు) ద్వారా ప్రాజెక్టుల అభివృద్ధిపై సంస్థ దృష్టిసారించిందని పేర్కొంది. సంస్థ తన వ్యాపార ప్రణాళికల అమలులో ముందుండి విలువ సృష్టించడంపై కట్టుబడి ఉంది.

## రిలయన్స్ ఇన్‌ఫ్రా లాభం, బలమైన క్యూ1 వృద్ధి

లాభదాయకతలోకి మారిన రిలయన్స్ ఇన్‌ఫ్రా.జులై 25, 2025న రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యూ1 ఆర్థిక సంవత్సరం 26 ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. కంపెనీ ₹287 కోట్ల పన్ను ముందరి లాభాన్ని నమోదు చేసి, గతేడాది ఇదే కాలంలో నమోదైన ₹78 కోట్ల నష్టంతో పోలిస్తే మెరుగైనంది అధిగమించింది. మొత్తం సమీకృత ఆదాయం ₹6,036 కోట్లకు చేరింది, ఇది క్యూ4%ఆర్%25 తో పోలిస్తే 41% పెరుగుదల. ఇబిఐటిడిఎలో 29% సంవత్సరం వృద్ధి తో ₹1,494 కోట్లకు పెరిగింది. బలమైన ఆర్థిక స్థితి.రిలయన్స్ ఇన్‌ఫ్రా మొత్తం నెట్‌వర్త్ ₹14,855 కోట్లకు పెరిగింది, గత త్రైమాసికంతో పోలిస్తే ₹568 కోట్లు పెరిగింది. ముఖ్యంగా, సంస్థ బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల తో ఉన్న నికర రుణ భారం ఇప్పుడు శూన్యంగా ఉంది, అంటే రిలయన్స్ ఇన్‌ఫ్రా "డెట్ ఫ్రీ"గా ఉంది. ఇది సంస్థ ఆర్థిక స్థిరత్వాన్ని మరియు లాభదాయకత సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది.. కార్యాచరణ పురోగతులు.ఢిల్లీలోని డిస్కంలలో 51,434 కొత్త హౌస్‌హోల్డ్ కనెక్షన్లు చేరాయి, మొత్తం సంఖ్య 52.78 లక్షలకు చేరుకుంది. విద్యుత్ పంపిణీలో నష్టాలు 6.5% కంటే తక్కువకు తగ్గాయి. ముంబయి మెట్రో వన్ ఇప్పటివరకు అత్యధిక క్యూ1 ఫేర్ రెవెన్యూను ₹84 కోట్లతో నమోదు చేసింది. కొత్త కమర్షియల్ అవుట్‌లెట్లు మరియు బ్రాండింగ్ డీల్స్ ద్వారా ఆదాయం మరియు ప్రయాణికుల అనుభవాన్ని పెంచుతోంది.

కంపెనీ ప్రాజెక్టులు పవర్, రోడ్లు, మెట్రో రైలు, డిఫెన్స్ రంగాల్లో కొనసాగుతుండగా, 'మేక్ ఇన్ ఇండియా' పాలసీకి అనుగుణంగా ప్రపంచ స్థాయి డిఫెన్స్ కంపెనీలతో భాగస్వామ్యాలు కొనసాగిస్తున్నట్లు తెలియజేసింది.

## హెక్సావేర్ రెండో త్రైమాసికంలో బలమైన ప్రదర్శన



హెక్సావేర్ టెక్నాలజీస్ 2025 క్యాలెండర్ సంవత్సర రెండవ త్రైమాసిక (క్యూ2సివై25) ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సంస్థ డాలర్లు 382.1 మిలియన్ డాలర్ల ఆదాయం నమోదు చేయగా, ఇది ఏడాది ప్రాతిపదికన 8.6% వృద్ధిని సూచిస్తుంది. స్థిర కరెన్సీలో 7.5% వృద్ధి కనిపించింది. ఇబిఐటిడిఎ 17.2% వద్ద నిలిచింది, ఇది గత సంవత్సరం త్రైమాసికంతో పోలిస్తే 156 బేసిస్ పాయింట్ల పెరుగుదల. నికర లాభం 35% పెరిగి డాలర్లు 44.3 మిలియన్లకు చేరింది.

ఇన్వెస్టర్లకు లాభంగా, ఆదాయంలో పెరుగుదలతో పాటు ఒక్కో షేర్ లాభం (ఇపిఎస్) రూ. 6.25గా నమోదయ్యింది, ఇది సంవత్సర ప్రాతిపదికన 37.7% వృద్ధి. కంపెనీ వినియోగదారుల విభాగంలో స్థిరమైన పురోగతి సాధించింది, తాజా కాలంలో ఒక ప్రముఖ ఖాతాను దాదాపు 50 మిలియన్ కేటగిరీలోకి చేర్చింది. 2025 వైల్డెన్ అధ్యయనంలో యుకె %ఉ% బిల్డర్లో సేవల పంపిణీలో మొదటి స్థానం సాధించింది. హెక్సావేర్ వివిధ రంగాల్లో ముఖ్యమైన డీల్స్ గెలుచుకుంది, వాటిలో విమానయాన, ఆర్థిక సేవలు, ఆరోగ్య సంరక్షణ, ఫిన్‌టెక్, లాజిస్టిక్స్ వంటి విభాగాల కంపెనీలకు ఏఐ ఆధారిత సేవలు, అప్లికేషన్ మాడర్నైజేషన్, క్లౌడ్ మైగ్రేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. అమేజ్ మరియు రాపిడ్‌ఎక్స్" వంటి సొంత పరిష్కారాలను వినియోగించి ఆధునీకరణ కార్యక్రమాలను చేపట్టింది.

ఇది బలమైన నగదు స్థితిని కలిగి ఉండి, రూ. 19,248 మిలియన్ల నగదు మరియు నగదు సమాన వనరులు కలిగి ఉంది. త్రైమాసికంలో ఐటీ వాలంటరీ అట్రిషన్ రేటు 11.1%గా ఉండగా, యుటిలైజేషన్ రేటు 83.7%గా ఉంది. సంస్థ ఏఐ ఆధారిత పరిష్కారాలపై దృష్టి సారించి డిజిటల్ మార్పులో ముందుండే లక్ష్యంతో కొనసాగుతోంది.

## ఆధార్ హౌసింగ్ మొదటి త్రైమాసికంలో బలమైన ప్రదర్శన

ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 2025–26 ఆర్థిక సంవత్సర మొదటి త్రైమాసికానికి సంబంధించి బలమైన ఫలితాలను ప్రకటించింది. ఆస్తుల నిర్వహణ విలువ (ఓయుఎం) 22% వృద్ధితో రూ. 26,524 కోట్లకు చేరింది. ఇదే త్రైమాసికంలో రుణాల మంజూరు రూ. 1,979 కోట్లు కాగా, ఇది గత సంవత్సరంతో పోలిస్తే 32% పెరిగింది. నికర లాభం రూ. 237 కోట్లకు చేరి, 19% వృద్ధిని చూపించింది.

సంస్థ నికర విలువ రూ. 6,616 కోట్లకు చేరింది, ఇందులో ఐపీఓ ద్వారా వచ్చిన రూ. 1,000 కోట్ల ప్రాథమిక నిధులు కూడా ఉన్నాయి. ఆస్తులపై లాభం (ఆర్ఓఏ) 4.0%గా ఉండగా, గత సంవత్సరం 4.1%గా ఉంది. మొత్తం ముడి ఎన్‌పిఏలు 1.34%గా నమోదయ్యాయి, ఇది కొద్దిగా పెరుగుదల. మొత్తం రుణ ఖాతాల సంఖ్య 3,06,000కు పైగా ఉంది.

ఈ త్రైమాసికంలో సంస్థకు ఒక కీలక పురోగతి కేర్ నుండి రేటింగ్ మెరుగుదల వచ్చింది, దీని ద్వారా దీర్ఘకాలిక బ్యాంక్ ఫెసిలిటీలు మరియు ఎన్‌సిడి ల రేటింగ్ ఎఎ నుండి ఎఎ+కి పెరిగింది. అలాగే, కొత్త రాష్ట్రం అస్సాంలో గౌహతిలో బ్రాంచ్ ప్రారంభించడం మరో ప్రధాన మైలురాయిగా నిలిచింది.

ఆర్బీఐ వరుసగా మూడోసారి రెపో రేటు తగ్గించడం వంటి మానిటరీ విధాన చర్యల గృహ రుణాల వినియోగదారులకు అనుకూలంగా మారాయి.

సామర్థ్యవంతమైన కార్యకలాపాలు, వినియోగదారులపట్ల నిబద్ధతతో సంస్థ దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాల్లో 591 బ్రాంచులతో సేవలందిస్తోంది. అధిక అవసరాల గల గృహ రుణ విభాగంలో ఆధార్ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది.

## యమహా 500వ బ్లూ స్క్వేర్ షోరూమ్ ప్రారంభం



జులై 2025లో చెన్నైలో ఇండియా యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ 500వ బ్లూ స్క్వేర్ షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ ఘట్టం యమహా ప్రీమియం కస్టమర్లకు ప్రత్యేక అనుభవాలను అందించాలన్న దిశగా తీసుకున్న కీలకమైన అడుగు. ఈ షోరూమ్‌లు సంస్థ యొక్క రేసింగ్ వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, కొనుగోలు, సేవ, మరియు కమ్యూనిటీ అనుభవాలకు కేంద్రంగా నిలుస్తున్నాయి.

2018లో ప్రారంభమైన "ద కాల్ ఆఫ్ ది బ్లూ" ప్రచారంతో పాటు 2019లో బ్లూ స్క్వేర్ షోరూమ్‌లు ప్రవేశపెట్టబడ్డాయి. ఇవి యమహా యొక్క మోటార్ స్పోర్ట్స్ వైభవాన్ని ప్రతిబింబించడమే కాకుండా, ప్రీమియం సేవలకు ఒక ముద్రగా నిలిచాయి. "బ్లూ" యమహా రేసింగ్ డీఎన్ఏకు సంకేతంగా, "స్క్వేర్" వినియోగదారులకు బ్రాండ్ అనుభవాన్ని అందించే కేంద్రంగా అభివృద్ధి చేయబడింది.

యమహా ఇండియా చైర్మన్ మిస్టర్ ఇటారు ఓటాని మాట్లాడుతూ, "మేము తొమ్మిది సంవత్సరాల్లో 100 కొత్త షోరూమ్‌లను ప్రారంభించడం మా కస్టమర్ ఫోకస్‌కి నిదర్శనం. కాకుండా, యమహా బ్రాండ్‌ను అన్వేషించడానికి మరియు రైడర్ల కమ్యూనిటీని ఏర్పరచడానికి విస్తృత వేదికలుగా పనిచేస్తున్నాయి" అని తెలిపారు. ఈ 500 షోరూమ్‌లు దేశవ్యాప్తంగా సమగ్రంగా విస్తరించి, కస్టమర్లకు అధిక ప్రమాణాల అనుభవాన్ని అందిస్తున్నాయి. రైడర్ కమ్యూనిటీని ఆకర్షించే "బ్లూ స్ట్రీక్స్" వంటి కార్యక్రమాలతో పాటు, అక్సెసరీస్, మెర్చండైజ్ కూడా ఈ వేదిక ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. యమహా ఆర్ 3, ఎంటీ–03, ఏరోక్స్ 155, ఆర్15, ఎంటీ–15, ఎఫ్‌జెడ్ సిరీస్, ఫాసినో 125, రే జెడ్ ఆర్ వంటి ప్రదర్శనలతో షోరూమ్‌లు ఆటోమోటివ్ ఆసక్తుల కలవారికి ఉత్సాహాన్నిచ్చే విధంగా ఉండేలా రూపొందించబడ్డాయి.

ఈ షోరూమ్‌లు కేవలం కొనుగోలు కేంద్రాలు

## ఐ.వి. చలపతి రావు లెక్చర్ మఠ్‌లో సందడి



కార్యక్రమానికి శ్రద్ధాభిమానంగా మొదలు.హైదరాబాద్ రామకృష్ణ మఠ్‌లోని వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ వేదికగా జులై 26, 2025న ప్రొఫెసర్ ఐ.వి. చలపతి రావు ఎండోమెంట్ లెక్చర్‌ను త్రివేణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ లెక్చర్ ముఖ్యఅతిథిగా పద్మశ్రీ డా. ఏ. సాయిబాబా గౌడ్ పాల్గొన్నారు. ఆయన "సవాలు ఎదుర్కొంటున్న పిల్లలకు అనుకంప అవసరం మాత్రమే అవసరం" అనే అంశంపై ప్రసంగించారు.

డా. సాయిబాబా గౌడ్ స్ఫూర్తిదాయక సందేశం."అంధులకు అనుకంప కాదు, అవకాశాలు అవసరం" అని ఆయన ఉ దాహరణలతో వివరించారు. దేశంలో సమావాయ విద్య అవసరాన్ని, దివ్యాంగుల సాధికారతకు అవసరమైన మార్గాలను స్పష్టంగా చెప్పారు. దేవ్నార్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు ు డిజిటల్ వనరులు, స్వర్ణ ఆధారిత ఉపకరణాలు ు ఈ విషయానికి బలంగా నిలిచాయి.మఠాధిపతుల ఆశీస్సులు, ప్రొఫెసర్ గుర్తింపు.రామకృష్ణ మఠ్ అధ్యక్షులు స్వామి బోధమయానంద ఈ సందర్భంలో సేవ, అంతర్భుతత, విలువలపై ప్రసంగించారు. ఆయన త్రివేణి జర్నల్, ప్రొఫెసర్ చలపతి రావు ప్రభావాన్ని గుర్తుచేసుకున్నారు. అలాగే ప్రొఫెసర్ వై. శ్రీధర్ మూర్తి త్రివేణి జర్నల్ చరిత్రను వివరించి, అది సాహిత్య చర్చలకు చేసిన సేవను అభినందించారు.

త్రివేణి శతాబ్దోత్సవంలో ప్రత్యేక ఘట్టం.1928లో ప్రారంభమైన త్రివేణి జర్నల్ శతాబ్దోత్సవ సందర్భంగా ప్రతి సంచికను ఉ చితంగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. ఈ లెక్చర్ త్రివేణి జర్నల్ కృషికి, దాని మౌలిక విలువలకు గౌరవం తెలిపే ఘట్టంగా నిలిచింది. సాహిత్య, విద్య, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని మరింత మన్నించారన్నది ఈ ఫౌండేషన్ లక్ష్యాన్ని వెల్లడించింది.

## టీసీఎస్ సంచలన నిర్ణయం..

### 12,200 మంది ఉద్యోగులకు భారీ షాక్..!



టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్).. భారతదేశంలోని అతిపెద్ద ఐటి కంపెనీ.. తాజాగా టీసీఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. కంపెనీ ఆర్థిక పరిస్థితులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, తదితర కారణాల వల్ల ఉద్యోగుల సంఖ్యను సుమారు 2% తగ్గించాలని నిర్ణయించింది.

ఈ నిర్ణయం ద్వారా సుమారు 12,200 మంది ఉద్యోగులు కోల్పోనున్నారు. ప్రధానంగా మిడిల్, ఉన్నత స్థాయి ఉద్యోగులు ప్రభావితం కానున్నారు. ఈ లే ఆఫ్‌లు 2025 జూన్ నాటికి మొత్తం 613,069 మంది ఉ ద్యోగుల సంఖ్యలో భాగంగా జరుగనున్నాయి.

అయితే.. ఈ ఆఫ్ వెనుకవ వెనుక ఆర్థిక కారణాలతో పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఐటీ పరిశ్రమలో తీసుకొచ్చిన భారీ మార్పులు ప్రధానమైనవని చెప్పవచ్చు.

ఏఐ వల్ల క్లయింట్లు 20–30% ధర తగ్గింపు డిమాండ్ చేస్తున్నారని, దీని వల్ల సంస్థల తమ లాభాలను కాపాడుకోవడానికి ఉద్యోగుల సంఖ్యను తగ్గించాల్సి వస్తోందని టీసీఎస్ సీఈవో కృతివాసన్ తెలిపారు. టెక్నాలజీ రంగంలో వేగంగా చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా భవిష్యత్తును దృష్టిలో ఉ ంచుకుని ఈ లే ఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగుల తొలగింపు నిర్ణయం అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విభాగాల్లో అమలు అవుతోందని అన్నారు.

ప్రభావిత ఉద్యోగులకు టీసీఎస్ కంపెనీ నోటీసు పీరియడ్ చెల్లింపులు, అదనపు సెవరెన్స్ బెనిఫిట్‌లు, ఆరోగ్య బీమా కవరేజీ విస్తరణ, కెరీర్ ట్రాన్సిషన్ సహాయం వంటి సేవలను అందించనుంది.

క్లయింట్ సేవలపై ఎలాంటి ప్రభావం లేకుండా ఈ లే ఆఫ్‌లను జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఇటీవల టీసీఎస్ ప్రవేశపెట్టిన బెంచ్ పాలసీ కూడా వివాదాస్పదమైన విషయం తెలిసిందే. టీసీఎస్ తన పునఃపాతత్మక లక్ష్యాలను సాధించడానికి ఏఐ సాంకేతికతల్లో పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, భాగస్వామ్యాల బలోపేతం, ఉ ద్యోగుల నైపుణ్య శిక్షణ, ఉద్యోగ నిర్మాణంలో మార్పులు చేస్తోంది.

ఈ నేపథ్యంలో, ఐటీ పరిశ్రమలోని మార్పులు, ఆర్థిక సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇలాంటి నిర్ణయాలను తీసుకుంటుంది.

అయితే.. ఉద్యోగాలు కోల్పోయే వారికి సాధ్యమైనంత మేరకు తాము మేలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని టీసీఎస్ సీఈవో కృతివాసన్ చెప్పారు. ప్రస్తుతం టీసీఎస్ లో 6,13,000 మంది ఉద్యోగులు ఉన్నారు.

అంటే ఇందులో 2 శాతం అంటే 12,200 మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు. అయితే.. ఈ లే ఆఫ్స్ ను నేరుగా ప్రకటించడం లేదు. వచ్చే ఏడాది ప్రణాళికల్లో భాగంగా ఈ లే ఆఫ్స్ ఉండనున్నాయి. అయితే అప్పటి వరకు ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నా పెద్దగా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## ఐపీవోకు నెఫ్రోప్లస్ అడుగు - రూ. 353 కోట్లు లక్ష్యం



ఆసియాలోనే అతిపెద్ద డయాలిసిస్ సేవల సంస్థగా పేరు పొందిన నెఫ్రోప్లస్ (నెఫ్రోకేర్ హెల్త్ సర్వీసెస్) తమ ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) కోసం సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ సమర్పించింది. ఈ ఐపీవో ద్వారా సంస్థ రూ. 353.4 కోట్ల సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో రూ. 129.1 కోట్లు కొత్త డయాలిసిస్ క్లినిక్‌ల ఏర్పాటుకు వినియోగించనున్నారు.

ఈ ఐపీవోలో భాగంగా 1.27 కోట్ల ఈక్విటీ షేర్లను ఓఎఫ్ఎస్ కింద విక్రయించనున్నారు. ఇందులో ఇన్వెస్ట్‌కార్ప్, హెచ్‌బీపీఎల్, ఎడోరాస్ ఇన్వెస్ట్‌మెంట్ హోల్డింగ్స్ వంటి పెట్టుబడిదారుల భాగస్వామ్యం ఉంది. ఇందుకు తోడు సంస్థ ఇప్పటికే ఉన్న కొన్ని రుణాలను తీర్చేందుకు రూ. 136 కోట్లు మరియు మిగతా మొత్తాన్ని సాధారణ వ్యాపార అవసరాలకు వినియోగించనుంది.

హైదరాబాద్ కేంద్రంగా నెఫ్రోప్లస్ భారత్‌లో 447 డయాలిసిస్ క్లినిక్స్ నిర్వహిస్తోంది. 21 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాలతో పాటు ఫిలిప్పీన్స్, ఉజ్బెకిస్తాన్, నేపాల్, సౌదీ అరేబియాలలోనూ తన సేవలను విస్తరించింది. దేశీయంగా 50%కి పైగా మార్కెట్ వాటా కలిగి ఉంది. 2025 మార్చి నాటికి సంస్థ 5,000 డయాలిసిస్ మెషిన్ల ద్వారా 33 లక్షలకు పైగా చికిత్సలు అందించింది.

ఈ నిధులు కంపెనీ అభివృద్ధి దిశగా వినియోగించబడతాయి. కొత్త క్లినిక్స్ ప్రారంభించడం ద్వారా మరిన్ని రోగులకు సేవలందించే అవకాశం ఏర్పడుతుంది. రుణమాఫీతో బలమైన ఆర్థిక స్థితి కలుగుతుంది. ఈ ఐపీవో సంస్థకు భవిష్యత్ విస్తరణకు మార్గం సుగమం చేస్తుంది.

రియల్ టయారీ కోసం సాక్రన్ ఫ్లాస్టర్‌తో జాయింట్ వెంచర్ కూడా నెలకొల్పింది.

## నేటి నుంచి రానున్న ఐపీఓలు




దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ రానే వచ్చేసింది. ఈసారి జూలై 28 నుంచి ప్రారంభమయ్యే వారంలో ఏకంగా 14 కొత్త ఐపీఓలు రాబోతున్నాయి. వీటిలో 5 మెయిన్‌బోర్డ్ విభాగం నుంచి వస్తున్నాయి. దీంతో పాటు, ఇప్పటికే మొదలైన 5 ఐపీఓలలో కూడా మనీ పెట్టుబడి పెట్టవచ్చు. ఉమియా మొబైల్ ఐపీఓ: రూ. 24.88 కోట్ల ఇష్యూ జూలై 28న ప్రారంభమై, జూలై 30న ముగుస్తుంది. ఇందులో, షేరుకు రూ. 66 ధరతో 2000 షేర్లలో డబ్బు పెట్టుబడి పెట్టవచ్చు. జూలై 31న షేర్ల కేటాయింపు ఖరారు చేయబడుతుంది. షేర్లను ఆగస్టు 4న బిఎస్ ఈ ఎస్ ఎంఈ లో లిస్ట్ చేయనున్నారు.రెపోనో ఐపీఓ: ఇది కూడా జూలై 28న ప్రారంభమై, జూలై 30న ముగుస్తుంది. ఈ కంపెనీ రూ.26.68 కోట్లు సేకరించాలనుకుంటోంది. బిడ్డింగ్ ధర బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.91–96. లాట్ సైజు 1200 షేర్లు. ఐపీఓ ముగిసిన తర్వాత జూలై 31న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 4న షేర్లు బిఎస్ ఈ ఎస్ ఎంఈ లో జాబితా చేయబడతాయి.

కేడిక్స్ ఫాబ్రిక్స్ ఐపీఓ: రూ. 69.81 కోట్ల ఇష్యూ సైజు జూలై 29న ప్రారంభమవుతుంది. జూలై 31 వరకు ఒక్కో షేరుకు రూ. 171–180 ధరల బ్యాండ్‌తో 800 షేర్ల లాట్‌లలో బిడ్‌లు వేయవచ్చు. ఆగస్టు 1న షేర్ల కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న ఎన్ ఎస్ఈలో షేర్లు తొలిసారిగా ప్రారంభమవుతాయి.ఆదిత్య ఇన్ఫోటెక్ ఐపీఓ: మెయిన్‌బోర్డ్ విభాగంలో రూ. 1300 కోట్ల ఇష్యూ జూలై 29న ప్రారంభమవుతుంది. దీని బిడ్డింగ్ ధర ఒక్కో షేరుకు రూ. 640–675. లాట్ సైజు 22 షేర్లు. జూలై 31న ఐపీఓ ముగిసిన తర్వాత, ఆగస్టు 1న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న షేర్లు బిఎస్ ఈ ఎన్ ఎస్ఈ లో లిస్ట్ కానున్నాయి.లక్ష్మి ఇండియా ఫైనాన్స్ ఐపీఓ: ఇది కూడా మెయిన్‌బోర్డ్ సెగ్మెంట్ ఇష్యూ. జూలై 29న ప్రారంభమవుతుంది. ధరల బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 150–158. లాట్ సైజు 94 షేర్లు. ఈ కంపెనీ రూ. 254.26 కోట్లు సేకరించాలనుకుంటోంది. ఈ ఇష్యూ జూలై 31న ముగుస్తుంది. ఆ తర్వాత ఆగస్టు 1న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. ఆగస్టు 5న షేర్లు బిఎస్ఈ ఎన్ ఎస్ ఈ లో లిస్ట్ కానున్నాయి.ఎన్ ఎస్ డిఎల్ ఐపీఓ: మెయిన్‌బోర్డ్ విభాగంలో రూ. 4011.60 కోట్ల మెగా ఇష్యూ జూలై 30న ప్రారంభమవుతుంది. ఆగస్టు 1 వరకు డబ్బు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. ఆగస్టు 4న కేటాయింపు ఖరారు చేయబడుతుంది. షేర్లు ఆగస్టు 6న బిఎస్ఈలో ప్రారంభమవుతాయి. ధరల బ్యాండ్ ఒక్కో షేరుకు రూ. 760–800. లాట్ సైజు 18 షేర్లు.టాక్సిన్ నెట్‌వర్క్స్ ఐపీఓ: ఈ కంపెనీ రూ.20.48 కోట్లు నిధులను సేకరించాలని యోచిస్తోంది. ఈ ఇష్యూ జూలై 30న ప్రారంభమవుతుంది. ఒక్కో షేరుకు రూ.51–54 ధరకు బిడ్‌లు వేయవచ్చు. లాట్ సైజు 2000 షేర్లు. ఐపీఓ ఆగస్టు 1న ముగుస్తుంది. ఆ తర్వాత కేటాయింపు ఆగస్టు 4న ఖరారు చేయబడుతుంది. షేర్లు ఆగస్టు 6న బిఎస్ఈ ఎస్ ఎంఈ లో లిస్ట్ చేయబడతాయి.మెహుల్ కలర్స్ ఐపీఓ: రూ.21.66 కోట్ల ఈ ఇష్యూ జూలై 30న ప్రారంభమై, ఆగస్టు 1న ముగుస్తుంది. ధర బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.68–72. లాట్ సైజు 1600 షేర్లు. కేటాయింపు ఆగస్టు 4న ఖరారు చేయబడుతుంది. ఆ తర్వాత షేర్లు ఆగస్టు 6న బిఎస్ఈలో లిస్ట్ చేయబడతాయి.

బి.బి .ఇండస్ట్రీస్ ఐపీఓ: ఇది జూలై 30న ప్రారంభమై, ఆగస్టు 1న ముగుస్తుంది. ఇష్యూ పరిమాణం రూ.45.36 కోట్లు. బిడ్డింగ్ ధర శ్రేణి ఒక్కో షేరుకు రూ.102–108. లాట్ సైజు 1200 షేర్లు. ఈ ఐపీఓ ముగిసిన తర్వాత, కేటాయింపు ఆగస్టు 4న ఖరారు చేయబడుతుంది. కంపెనీ ఆగస్టు 6న బిఎస్ఈ ప్లాట్‌ఫామ్‌లో లిస్ట్ కానుంది.

ఎం అండ్ బి ఇంజనీరింగ్ ఐపీఓ: మెయిన్‌బోర్డ్ విభాగంలో రూ.650 కోట్ల ఇష్యూ కూడా జూలై 30న ప్రారంభమవుతుంది. బిడ్డింగ్ ఒక్కో షేరుకు రూ.366–385 ధరతో, 38 షేర్ల లాట్‌లలో ఉంటుంది. ఈ ఇష్యూ ఆగస్టు 1న ముగుస్తుంది. కేటాయింపు ఆగస్టు 4న ఖరారు చేయబడుతుంది. షేర్లు ఆగస్టు 6న బిఎస్ఈ ఎన్ ఎస్ఈ లో లిస్ట్ చేయబడతాయి.

## బ్యాంక్ క్యూ1 ఫలితాలు బలంగా వెలుగులోకి!



2025 జూన్ నాటికి బ్యాంక్ యొక్క గ్లోబల్ బిజినెస్ ₹25.63 లక్షల కోట్లకు చేరగా, డిపాజిట్లు 9.92% మరియు అప్పులు 12.42% వృద్ధి చూపాయి. రిటైల్ క్రెడిట్ 33.92% పెరుగగా, హౌసింగ్ లోన్స్ 13.92%, వాహన రుణాలు 22.09% వృద్ధి చెందాయి.ఆపరేటింగ్ ప్రాఫిట్ ₹8,554 కోట్లు కాగా, నికర లాభం ₹4,752 కోట్లుగా ఉంది ు ఇది ఏడాదిలో 21.69% వృద్ధిని సూచిస్తోంది. ఈక్విటీపై ఆదాయం 21.01% నుంచి 21.66% పెరిగింది.గ్రాస్ ఎన్‌పిఏ 2.69%కి పడిపోగా, నెట్ ఎన్‌పిఏ 0.63%కి తగ్గింది. ప్రొవిజన్ కవరేజ్ రేషియో 93.17%కి పెరగడం బ్యాంక్ నిధుల భద్రతను సూచిస్తోంది. క్రెడిట్ ఖర్చు మరియు స్లిపేజ్ రేషియోలూ మెరుగయ్యాయి.ప్రాధాన్య రంగాల రుణాల లక్ష్యాలు దాటాయి ు చిన్న రైతులకు 16.57%, బలహీన వర్గాలకు 22.28% రుణాలు మంజూరయ్యాయి.

## కోరమాండెల్ ఇంటర్నేషనల్ క్యూ1 లాభాల్లో దూసుకెళ్లింది



కోరమాండెల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికానికి అద్భుత ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. స్టాండలోన్ ఆదాయం రూ. 7,083 కోట్లకు చేరగా, గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ. 4,768 కోట్లు మాత్రమే. ఇబిఐటిడిఎ 46% పెరిగి రూ. 738 కోట్లకు చేరింది, నికర లాభం 54% పెరిగి రూ. 508 కోట్లకు చేరింది.

న్యూట్రియంట్ %ఉ% అల్లైడ్ బిజినెస్ రూ. 6,311 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది, ఇది 50% వృద్ధిని సూచిస్తోంది. క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ ఆదాయం రూ. 724 కోట్లు కాగా, గతేడాది ఇదే సమయంలో రూ. 551 కోట్లు. లాభాలు 75% పెరిగాయి. ఫాస్ఫేటిక్ ఫెర్టిలైజర్ల వ్యాపారం 31% వాల్యూమ్ వృద్ధిని నమోదు చేసింది.

సెనెగల్‌లోని బావోబాబ్ మైనింగ్ అండ్ కెమికల్స్ కార్పొరేషన్‌లో 17.69% అదనపు వాటాను కొనుగోలు చేస్తూ, మొత్తం వాటాను 71.51%కు పెంచుకుంది. ఇది ఫాస్ఫేట్ సరఫరా గొలుసు బలపడేందుకు కీలకంగా వ్యవహరిస్తుంది. కాకినాడలో ఫాస్ఫారిక్, సల్ఫ్యూరిక్ ఆసిడ్ ప్లాంట్ల నిర్మాణంలో ఉన్నాయి.

# మళ్లీ ఒకే వేదికపై మెరిసిన ఉద్ధవ్-రాజ్ సోదరులు



ముంబయి: విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే , రాజ్ ఠాక్రేలు మరోసారి ఒకే వేదికపై మెరిశారు. మహారాష్ట్ర ప్రభుత్వ త్రిభాషా సూత్రానికి వ్యతిరేకంగా ఇటీవల వర్లిలో చేపట్టిన ఉమ్మడి నిరసన కార్యక్రమంలో దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికను పంచుకున్న ఈ సోదరులు..
తాజాగా మాతోశ్రీ వేదికగా సమావేశమయ్యారు. మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే పుట్టిన రోజు వేడుకల వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధ్యక్షుడు రాజ్‌ఠాక్రే ఆదివారం ఉద్ధవ్ నివాసమైన మాతోశ్రీకి తన అనుచరులతో కలిసి వచ్చారు.
పుట్టిన రోజు సందర్భంగా తన సోదరుడికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెప్పారు. అలాగే, వీరిద్దరూ బాలాసాహెబ్ ఠాక్రే చిత్రపటం ముందు ఫొటో దిగారు. ఈ సందర్భంగా కరచాలనం చేస్తూ ఠాక్రే సోదరులిద్దరూ చిరునవ్వులు చిందించారు.
ఈ సందర్భంగా రాజ్ ఠాక్రే బాలాసాహెబ్ కుర్చీకి నమస్కరించి ఆయన ఆశీస్సులు తీసుకొని నివాళులర్పించారు. మాతోశ్రీలో జరిగిన ఈ కలయిక ఇరు కుటుంబాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను మరింతగా తగ్గించేందుకు, దాయాదుల మధ్య సంబంధాల్ని మెరుగుపరిచేందుకు ఓ సంకేతంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బాలాసాహెబ్ ఠాక్రే చివరి రోజుల్లో 2012లో రాజ్‌ఠాక్రే అధికారికంగా మాతోశ్రీని సందర్శించారు. ఆ తర్వాత 2019 జనవరిలో తన తనయుడు అమిత్ ఠాక్రే వివాహ వేడుకకు ఉద్ధవ్, ఆయన కుటుంబ సభ్యులను ఆహ్వానించి వెంటనే వెళ్లిపోయారు. ఆ తర్వాత మళ్లీ మాతోశ్రీలో ఇద్దరు సోదరులు కలవడం ఇదే తొలిసారి. రాజ్‌ఠాక్రే వెంట ఎంఎన్ఎస్ పార్టీ సీనియర్ నేతలు బాల నందగావ్కర్, నితిన్ సర్దేశాయ్ ఉన్నారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత మళ్లీ ఇలా కలుసుకుంటుండటం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

# నేషనల్ స్పేస్‌డే నాటికి సలహాలివ్వండి

- 'నమో యాప్ ద్వారా సూచనలు పంపండి
- శుభాంశు శుక్లా ప్రయాణం దేశ ప్రజలకు గర్వకారణం
- పిల్లల్లో సైన్స్, అంతరిక్షం గురించి కొత్త ఉత్సుకత
- 124వ మన్‌కీ బాత్ కార్యక్రమం లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ** : దేశమంతటా పిల్లల్లో అంతరిక్షం పట్ల కొత్త ఉత్సుకత పెరుగుతోందని నేడు అంతరిక్ష రంగంలో 200కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీ బాత్ 124వ ఎపిసోడ్‌లో ప్రసంగించిన ప్రధాని, ఇటీవల అంతరిక్షం నుంచి తిరిగి వచ్చిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాపై ప్రశంసలు కురిపించారు. ఆయన ప్రయాణం దేశ ప్రజలకు గర్వకారణమన్నారు.
ఆగస్టు 23వ తేదీన నేషనల్ స్పేస్‌డేను దృష్టిలో పెట్టుకొని ప్రజలు సలహాలు, సూచనలు పంపాలని మోదీ పిలుపునిచ్చారు. ఇందుకు నమో యాప్‌ను వాడుకోవాలన్నారు. స్వావలంబన మార్గం ద్వారా వికసిత్ భారత్ పయనిస్తోందని చెప్పారు. వోకల్ ఫర్ లోకల్ అనేది ఆత్మనిర్భర్ భారత్‌కు బలమైన పునాది అని ప్రధాని పునరుద్ఘాటించారు.
"గత కొన్ని వారాల్లో క్రీడలు, సైన్స్, సాంస్కృతిక రంగాల్లో భారతీయులు గర్వపడేలా చాలా జరిగాయి. ఇటీవల శుభాంశు శుక్లా అంతరిక్షం నుంచి తిరిగి రావడంపై దేశంలో చాలా చర్చ జరిగింది. శుభాంశు భూమిపై సురక్షితంగా దిగిన వెంటనే ప్రజలు ఆనందంతో గంతులు వేశారు. నాకు ఇంకా గుర్తుంది 2023 ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతంగా జాబిల్లిపై ల్యాండ్ అయినప్పుడు దేశంలో ఒక కొత్త వాతావరణం ఏర్పడింది.పిల్లల్లో సైన్స్, అంతరిక్షం గురించి కొత్త ఉత్సుకత మేల్కొంది. మేము అంతరిక్షానికి వెళతాం, మేము చంద్రునిపై కాలు పెడతాం, మేము వ్యోమగాములు అవుతామని ఇవాళ చిన్న చిన్న పిల్లలు చెబుతున్నారు. దేశంలో అంతరిక్ష రంగంలో అంకుర సంస్థలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఐదేళ్ల క్రితం 50 అంకుర సంస్థలు ఉంటే ఇవాళ 200కి పైగా ఉన్నాయి"
అని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
"మహారాష్ట్రలో 12 కోటలను ప్రపంచ వారసత్వ సంపదగా యూనెస్కో గుర్తించింది. కొన్నేళ్ల క్రితం రాయగఢ్‌కు వెళ్లాను. అది నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అస్సాంలోని కజిరంగా నేషనల్‌పార్క్‌లో గడ్డి భూమి పక్షులకు నిలయం. అక్కడ 40 రకాలు ఉన్నాయి. టెక్నాలజీ బృందాలు వాటి కూతలు, ఏఐ ఆధారంగా లెక్కించాయి. టెక్నాలజీ, సెన్సివిటీ కలిస్తే ప్రతిదీ తేలిక అవుతుంది" అని మోదీ పేర్కొన్నారు.

# షేక్ హసీనాకు భయపడుతున్న యూనస్

- ఇప్పటికే హసీనా బంగ్లాదేశ్‌ను విడిచిపెట్టి ఏడాది
- అయినా పాలక పక్షాన బెదిరింపులకు పాల్పడుతున్న తీరు
- ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించాలని పెరుగుతున్న డిమాండ్
- అన్ని రాజకీయ పార్టీల సహకారం ముఖ్యమంటున్న సలహాదారులు



**ఢాకా:** మాజీ ప్రధాని షేక్ హసీనా బంగ్లాదేశ్‌ను విడిచిపెట్టి ఏడాది అయింది. ఆమె పార్టీ అవామీ లీగ్, స్టూడెంట్స్ లీగ్‌లను బంగ్లాలో నిషేధించారు. అయినప్పటికీ.. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధిపతి మొహమ్మద్ యూనస్ మనస్సులో షేక్ హసీనా భయం తొలగిపోయినట్లు కనిపించడం లేదు. మొహమ్మద్ యూనస్ మరోసారి షేక్ హసీనా పార్టీపై ఆరోపణలు చేశారు. ఎన్నికలకు ముందు అవామీ లీగ్ దేశంలో గందరగోళం సృష్టిస్తోందని ఆరోపించారు.
తాజాగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధిపతి ముహమ్మద్ యూనస్ జాతీయ ఎన్నికలకు సంబంధించి 14 రాజకీయ పార్టీలు, కూటముల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ.. అవామీ లీగ్ పార్టీ దేశంలో గందరగోళం సృష్టించి.. ఎన్నికలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోందని.. ఈ ప్రయత్నాన్ని ఆపడానికి అన్ని శక్తులు ఐక్యంగా పని చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. అన్ని శక్తులు కలిసి ఎన్నికలు సజావుగా నిర్వహించకపోతే.. గొప్ప అవకాశం కోల్పోతారన్నారు. ఓటమి పాలైన పార్టీలు అవకాశం దొరికినప్పుడల్లా అరాచకాన్ని వ్యాపింపజేస్తున్నాయని మండిపడ్డారు. దేశ పురోగతిని అడ్డుకుంటున్నారని అన్నారు. ఎన్నికలకు సన్నాహాలు చేస్తూ మనం ముందుకు సాగుతున్నప్పుడల్లా.. వివిధ కుట్రలు తెరపైకి వస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్య పురోగతిని ఏ కుట్ర ఆపలేదని ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రధాన సలహాదారుడు ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించడానికి అన్ని రాజకీయ పార్టీల సహకారం కోరారు.

# గంగైకొండ చోళపురం ఆలయంలో ప్రధాని మోడీ ప్రత్యేక పూజలు..

- గంగా జలంతో అభిషేకం
- బృహదీశ్వర శివుని పాదాల వద్ద ఉండి పూజలు చేయడం నా అదృష్టం
- అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే జాతీయ ఆకాంక్ష చోళ చక్రవర్తి ది
- తమిళనాట పర్యటించిన ప్రధాని మోడి
- వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం.

గంగైకొండ చోళపురం ఆలయంలో ప్రధాని మోడీ ప్రత్యేక పూజలు..
అరియలూర్ : చోళ చక్రవర్తి మొదటి రాజేంద్ర చోళ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం జులై 27 తమిళనాడులోని గంగైకొండ చోళపురం ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో దేవుడిదర్శనం చేసుకుని, గంగా జలంతో చోళీశ్వరుడికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సాంప్రదాయ దుస్తులు ధరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తెల్లటి ధోతి, తెల్లటి చొక్కా, మెడలో అంగవస్త్రం ధరించి కనిపించారు. కాగా ప్రధాని మోదీ తమిళనాడులో రెండు రోజుల పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జూలై 26న తూత్తుకుడికి చేరుకున్న ప్రధాని మోదీ వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. అదే రోజు రాత్రి ప్రైవేట్ విమానంలో తిరుచ్చికి బయలుదేరి వెళ్లిన మోదీ జూలై 27 ఉదయం 11 గంటలకు తిరుచ్చిలో బస చేసిన హోటల్ నుంచి అరియలూర్ జిల్లాలోని గంగైకొండ చోళపురానికి బయలుదేరారు.
తిరుచ్చి నుంచి హెలిప్యాడ్‌కు మోదీ కారులో వెళ్లారు. దీంతో కారులో ఉన్న ప్రధాని మోదీని రోడ్డుకు ఇరువైపులా స్వచ్ఛంద సేవకులు పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అనంతరం హెలికాప్టర్‌లో అరియలూర్‌కు వెళ్లారు. అక్కడి నుంచి కారులో గంగైకొండ చోళపురం వెళ్లారు. గంగైకొండ చోళపురం వద్ద బీజేపీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రోడ్డుకు ఇరువైపులా బీజేపీ, ఏఐఏడీఎంకే జెండాలు కట్టారు. రాజేంద్ర చోళుడి చిత్రాలు, ప్రధానమంత్రిని స్వాగతించే సందేశాలు కలిగిన ఫ్లెక్స్ బోర్డులు, బ్యానర్లు దారి పొడవునా ఏర్పాటు చేశారు. జనాలు పెద్ద మొత్తంలో తరలి రావడంతో ప్రధాని మోదీ రోడ్ షో కూడా నిర్వహించారు. అనంతరం గంగైకొండ చోళపురం ఆలయాన్ని మోదీ దర్శించారు. బృహదీశ్వరుడు, దుర్గ, పార్వతి, మురుగన్ ఆలయాలలో పూజలు చేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ రాజరాజ చోళుని పవిత్ర భూమిలో దైవిక శివ దర్శనం ద్వారా అనుభవించిన లోతైన ఆధ్యాత్మిక శక్తిని ప్రతిబింబిస్తూ, ఇళయరాజా సంగీతం మరియు ఓధువర్ల పవిత్ర మంత్రోచ్ఛారణలతో కూడిన సర్వశక్తిమంతుడైన శివుడికి నమస్కరిస్తూ, ఆధ్యాత్మిక వాతావరణం ఆత్మను ఎంతగానో కదిలించిందని మోదీ వ్యాఖ్యానించారు.




పవిత్ర సావన్ మాసం యొక్క ప్రాముఖ్యతను మరియు బృహదీశ్వర శివాలయం నిర్మించి 1,000 సంవత్సరాలు పూర్తయిన చారిత్రాత్మక సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, అటువంటి అసాధారణ సమయంలో బృహదీశ్వర శివుని పాదాల వద్ద ఉండి పూజలు చేయడం తనకు దక్కిన అదృష్టమని శ్రీ మోదీ వ్యక్తం చేశారు. 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమం మరియు దేశం యొక్క నిరంతర పురోగతి కోసం ఆయన చారిత్రాత్మక బృహదీశ్వర శివాలయంలో ప్రార్థనలు చేశారు మరియు శివుని ఆశీస్సులు అందరికీ చేరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.
కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహించిన మానవ సంక్షేమం మరియు శ్రేయస్సు కోసం మన పూర్వీకులు రూపొందించిన 1000 సంవత్సరాల చరిత్రకు సంబంధించిన ప్రదర్శనను సందర్శించాలని మోదీ ప్రజలను కోరారు. చిన్మయ మిషన్ ద్వారా రూపొందించబడిన తమిళ గీత ఆల్బమ్ ఆవిష్కరణ కార్యక్రమానికి కూడా ఆయన హాజరయ్యారు, ఈ చొరవ దేశం తన వారసత్వాన్ని కాపాడుకోవాలనే సంకల్పానికి శక్తినిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రయత్నంతో సంబంధం ఉన్న వారందరినీ ఆయన అభినందించారు.
ఇంకా, చోళ పాలకులు శ్రీలంక, మాల్దీవులు మరియు ఆగ్నేయాసియాకు తమ దౌత్య మరియు వాణిజ్య సంబంధాలను విస్తరించారని ప్రధానమంత్రి హైలైట్ చేశారు. నిన్ననే మాల్దీవుల నుండి తిరిగి వచ్చి నేడు తమిళనాడులో ఈ కార్యక్రమంలో భాగం కావడం యాదృచ్ఛికమని ఆయన గుర్తించారు.
శివుడిని ధ్యానించే వారు ఆయనలాగే శాశ్వతంగా ఉంటారని పేర్కొన్న గ్రంథాలను ఉటంకిస్తూ, శివుడి పట్ల అచంచలమైన భక్తితో పాతుకుపోయిన భారతదేశ చోళ వారసత్వం అమరత్వాన్ని పొందిందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. "రాజరాజ చోళ మరియు రాజేంద్ర చోళుల వారసత్వం భారతదేశ గుర్తింపు మరియు గర్వానికి పర్యాయపదం" అని ప్రధానమంత్రి ఉద్ఘాటించారు, చోళ సామ్రాజ్యం యొక్క చరిత్ర మరియు వారసత్వం భారతదేశ నిజమైన సామర్థ్యాన్ని ప్రకటిస్తుందని పేర్కొన్నారు. ఈ వారసత్వం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే జాతీయ ఆకాంక్షను ప్రేరేపిస్తుందని, రాజేంద్ర చోళుడికి నివాళులు అర్పిస్తూ, ఆయన శాశ్వత వారసత్వాన్ని గుర్తిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ఆది తిరువతిరై పండుగ ఇటీవల జరుపుకున్నట్లు గుర్తుచేసుకుంటూ, నేటి గొప్ప కార్యక్రమం దాని ముగింపును సూచిస్తుందని శ్రీ మోదీ పేర్కొన్నారు మరియు ఈ కార్యక్రమానికి దోహదపడిన వారందరినీ అభినందించారు.
"చరిత్రకారులు చోళుల కాలాన్ని భారతదేశ స్వర్ణ యుగాలలో ఒకటిగా భావిస్తారు, ఇది దాని సైనిక బలంతో విభిన్నమైన యుగం" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు, చోళ సామ్రాజ్యం భారతదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లిందని, ప్రపంచ కథనాలలో తరచుగా విస్మరించబడుతుందని ఆయన నొక్కి చెప్పారు. చరిత్రకారులు ప్రజాస్వామ్య సందర్భంలో బ్రిటన్ యొక్క మాగ్నా కార్టా గురించి



మాట్లాడుతుండగా, చోళ సామ్రాజ్యం శతాబ్దాల ముందే కుడవోలై అమాయిప్పు వ్యవస్థ ద్వారా ప్రజాస్వామ్య ఎన్నికల పద్ధతులను అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. నేడు ప్రపంచ చర్చ తరచుగా నీటి నిర్వహణ మరియు పర్యావరణ పరిరక్షణ చుట్టూ కేంద్రీకృతమై ఉందని, భారతదేశ పూర్వీకులు ఈ సమస్యల ప్రాముఖ్యతను చాలా కాలం క్రితమే అర్థం చేసుకున్నారని శ్రీ మోదీ ఎత్తి చూపారు. అనేక మంది రాజులు ఇతర ప్రాంతాల నుండి బంగారం, వెండి లేదా పశువులను సంపాదించినందుకు గుర్తుంచుకుంటారని, రాజేంద్ర చోళుడు పవిత్ర గంగా జలాన్ని తీసుకువచ్చినందుకు గుర్తింపు పొందారని ఆయన ఉదహరించారు. రాజేంద్ర చోళుడు ఉత్తర భారతదేశం నుండి గంగా జలాలను రవాణా చేసి దక్షిణాన స్థాపించాడని ప్రధాన మంత్రి గుర్తు చేసుకున్నారు. ఆయన "గంగా జలమయం జయస్తంభం" అనే పదబంధాన్ని ప్రస్తావించారు, ఆ నీటిని చోళ గంగా సరస్సులోకి, ఇప్పుడు పొన్నేరి సరస్సుగా పిలుస్తారు అని వివరించారు.
రాజేంద్ర చోళుడు గంగైకొండ చోళపురం ఆలయాన్ని స్థాపించాడని, ఇది ప్రపంచవ్యాప్తంగా నిర్మాణ అద్భుతంగా గుర్తింపు పొందుతోందని నొక్కి చెబుతూ, తల్లి కావేరి భూమిపై గంగా ఉత్సవం కూడా చోళ సామ్రాజ్యం యొక్క వారసత్వమని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని గుర్తుచేసుకునేందుకు, కాశీ నుండి తమిళనాడుకు మరోసారి గంగా జలాలను తీసుకురావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు, ఆ ప్రదేశంలో ఒక అధికారిక ఆచారం నిర్వహించబడిందని ఆయన పేర్కొన్నారు. కాశీ నుండి ఎన్నికైన ప్రతినిధిగా, ప్రధాన మంత్రి గంగా తల్లితో తన లోతైన భావోద్వేగ సంబంధాన్ని పంచుకున్నారు. చోళ రాజులతో సంబంధం ఉన్న ప్రయత్నాలు మరియు కార్యక్రమాలు పవిత్రమైన ప్రయత్నానికి సమానమని – "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" యొక్క ప్రతీక అని, ఈ చొరవకు కొత్త మరియు తాజా ఊపునిస్తుందని ఆయన పేర్కొన్నారు.
"చోళ పాలకులు భారతదేశాన్ని సాంస్కృతిక ఐక్యత అనే దారంతో అల్లారు. నేడు, మన ప్రభుత్వం చోళ యుగం నుండి వచ్చిన ఆదర్శాలనే ముందుకు తీసుకువెళుతోంది" అని ప్రధానమంత్రి అన్నారు. కాశీ తమిళ సంగమం మరియు సౌరాష్ట్ర తమిళ సంగమం వంటి కార్యక్రమాలు శతాబ్దాల నాటి ఐక్యత బంధాలను బలోపేతం చేస్తున్నాయని ఆయన హైలైట్ చేశారు. తమిళనాడులోని గంగైకొండ చోళపురం వంటి పురాతన దేవాలయాలను భారత పురావస్తు సర్వే ద్వారా సంరక్షిస్తున్నామని మోదీ తెలిపారు. కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా, శివ అధీనం నుండి సాధువులు వచ్చిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు.

# థాయ్‌ల్యాండ్-కంబోడియా మధ్య యుద్ధాన్ని ఆపేశా

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన
- ఇరుదేశాల మధ్య హైటెన్షన్ వాతావరణం.. శాంతి చర్చలకు గ్రీన్ సిగ్నల్..




**వాషింగ్టన్ :** థాయ్‌ల్యాండ్- కంబోడియా మధ్య హైటెన్షన్ వాతావరణం కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రంగ ప్రవేశం చేశారు. తన మధ్యవర్తిత్వంతో ఈ యుద్ధాన్ని విరమింపజేస్తున్నట్లు ప్రకటించారు. రెండు దేశాల మధ్య జరుగుతున్న ఘర్షణలకు త్వరలోనే ముగింపు పలకబోతున్నట్లు చెప్పుకొచ్చారు. ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమణ చర్చలకు ఒప్పుకున్నాయని ప్రకటించారు. అయితే, కాల్పుల విరమణకు సంబంధి కంబోడియా ప్రధాని హున్ మానెట్, థాయ్ తాత్కాలిక ప్రధాని ఫుమ్తామ్ వెచాయాచాయ్‌లతో మాట్లాడినట్లు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. రెండు దేశాల మధ్య శాంతి నెలకొల్పేందుకు అంగీకరించారని సోషల్ మీడియాలో ట్రంప్ రాసుకొచ్చారు. వారు వెంటనే సమావేశమై చర్చలు జరిపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.. అయితే, ఇరు దేశాల మధ్య మధ్యవర్తిత్వం ఎవరు వహిస్తారు, శాంతి చర్చలు ఎక్కడ జరుగుతాయనే వివరాలను మాత్రం తెలియజేయలేదు. కాగా, కాల్పుల విమరణకు సూత్రప్రాయంగా ఒకే చేసినట్లు థాయ్‌లాండ్ తాత్కాలిక ప్రధాని ఫేస్‌బుక్ వేదికగా తెలిపారు. అయితే, కంబోడియా మాత్రం నిజాయితీగా వ్యవరించాల్సి ఉందని స్పష్టం చేశారు. ఘర్షణలు ఇలాగే కొనసాగితే యూఎస్ తో వాణిజ్య ఒప్పందాలు ప్రమాదంలో పడతాయని డొనాల్డ్ ట్రంప్ ఇరు దేశాలకు హెచ్చరించారు. ఇక, ఇటీవల ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధాన్ని ఆపిన ట్రంప్.. తన మధ్యవర్తిత్వంతోనే పాక్, భారత్ మధ్య కాల్పులు నిలిచాయని ఇప్పటి వరకు అనేక మార్లు చెప్పుకొచ్చారు.

# తమిళనాడు సీఎం స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు



చెన్నై: ఇటీవలే అనారోగ్యం కారణంగా హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకొని వచ్చిన తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ నివాసానికి బాంబు బెదిరింపు రావడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయన నివాసంలో విస్తృత తనిఖీల చేపట్టిన తర్వాత ఇది తప్పుడు సమాచారంగా గుర్తించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం చెన్నైలోని పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఒక గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్ చేసిన వ్యక్తి అల్వార్‌పేటలో ఉన్న సీఎం స్టాలిన్ నివాసంలో బాంబు పెట్టినట్లు చెప్పాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే చెన్నై నగర పోలీసులు, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, స్నిఫర్ డాగ్‌లతో సహా సీఎం నివాసానికి చేరుకున్నారు.ఇంటి లోపల, పరిసర ప్రాంతాల్లో మొత్తం బాంబు కోసం జల్లెడ పట్టారు. సుమారు గంటన్నర పాటు అణువనువు క్షుణ్ణంగా వెతికారు. చాలా సేపు తనిఖీల తర్వాత ఇంట్లో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని అధికారులు గుర్తించారు. ఇదొక తప్పుడు సమాచారం అని, నకిలీ బెదిరింపు కాల్ అని అధికారులు నిర్ధారించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈ తప్పుడు బెదిరింపు కాల్ చేసింది ఎవరనే దానిపై దర్యాప్తు చేస్తున్నారు. కాల్ చేసిన ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

### చొరబాటుదారుల ఆగడాలు..

# బిఎస్‌ఎఫ్‌కు 5 వేల బాడీ కెమెరాలు



న్యూఢిల్లీ : దేశంలోకి వచ్చిన అక్రమ చొరబాటుదారులను వెనక్కి పంపించే క్రమంలో సాయుధ బలగాలపైనే తిరగబడుతూ దాడులు చేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తున్న సరిహద్దు బలగాలు.. ఇటువంటి ఘటనలను ఆధారాలతో సహా చిత్రీకరించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా భారత్-బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దులోని బీఎస్ఎఫ్ జవాన్లకు 5వేలకు పైగా శరీరానికి ధరించే కెమెరాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. వీటితోపాటు ఎంపిక చేసిన సరిహద్దు ఔట్ పోస్టుల్లోని సిబ్బందికి ఫింగర్‌ప్రింట్, ఐరిస్ స్కాన్ వంటి బయోమెట్రిక్ పరికరాలను అందించనున్నట్లు తెలిసింది. బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారుల నుంచి సేకరించిన ఈ సమాచారాన్ని ఫారినర్స్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు అందజేయనున్నట్లు తెలుస్తోంది. బీఎస్ఎఫ్ ప్రతిపాదించిన ఈ రెండు విధానపర నిర్ణయాలపై సమగ్ర సమీక్ష అనంతరం కేంద్ర హోంశాఖ ఇటీవల ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇందులో భాగంగా రెండు దశల్లో వీటిని భారత్-బంగ్లా సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్న బీఎస్ఎఫ్‌కు అందజేస్తున్నట్లు తెలిసింది. రాత్రిపూట చిత్రీకరణ, 12-14 గంటల ఫుటేజీ నిక్షిప్తం చేసుకునే సామర్థ్యం ఈ కెమెరాలకు ఉన్నట్లు తెలిసింది.

# ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థులపై వివక్ష.

- విద్య కోసం వెళ్తే ఆగని జాత్యహంకార దాడులు
- మెల్‌బోర్న్‌లో మరో భారతీయుడిపై దుండగులు దాడి
- షాపింగ్ సెంటర్ బయట సౌరభ్ ఆనంద్‌పై ఐదుగురు యువకుల దాడి
- ఈ దాడిలో సౌరభ్ వెన్నెముక, భుజం విరిగిపోయాయి..
- వరుస దాడుల ఘటనలపై ఆస్ట్రేలియా ప్రభుత్వం సీరియస్..



ఆస్ట్రేలియా : ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థులు తీవ్రమైన అవమానాలు, దాడులకు గురైతున్న సంఘటనలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా చదువు కోవడానికి ఆ దేశానికి వెళ్లిన యువతపై జాత్యహంకార దాడులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. చదువు కోసం తమ భవిష్యత్తును పణంగా పెట్టి వెళ్ళిన స్టూడెంట్స్ అక్కడ భద్రత లేని వాతావరణంలో జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే, ఇటీవల మెల్‌బోర్న్, సిడ్నీ, బ్రిస్బేన్ లాంటి నగరాల్లో ఇండియన్ స్టూడెంట్స్ పై జరిగిన దాడులు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. విద్యార్థులపై నేరుగా దాడి చేయడం, అపహాస్యం చేయడం, వారి ఆస్తులను నాశనం చేయడం కనిపిస్తుంది.
ఇక, ఈరోజు మెల్‌బోర్న్‌లో మరో భారతీయుడిపై గుర్తు దుండగులు దాడికి పాల్పడ్డారు. ఓ షాపింగ్ సెంటర్ బయట సౌరభ్ ఆనంద్‌పై దాడికి దిగారు. తుపాకులు, కత్తులతో ఐదుగురు యువకులు దాడి చేయగా.. ఈ ఘటనలో సౌరభ్ ఆనంద్ వెన్నెముక, భుజం విరిగిపోయాయి.. దీంతో అతడ్ని అక్కడి స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా, స్థానిక యువకులు విదేశీ విద్యార్థులపై అక్కసుతో దాడులకు పాల్పడుతున్నారని అక్కడి ప్రవాస భారతీయులు ఆరోపిస్తున్నారు. దాడుల సంఖ్య పెరుగుతుండటంతో భారత ప్రభుత్వం ఈ విషయాన్ని ఆస్ట్రేలియా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తుంది. ఇండియన్ స్టూడెంట్స్ భద్రతపై ఆసీస్ సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ తరహా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

### ఉక్రెయిన్ డ్రోన్ల భయం..

# రష్యా నేవీ పరేడ్‌లు రద్దు!



మాస్కో : యుద్ధంలో భాగంగా కొంతకాలంగా ఉక్రెయిన్ సైతం రష్యా పై డ్రోన్లతో విరుచుకుపడుతోంది. ఇటీవల ఆపరేషన్ 'స్పైడర్ వెబ్'తో మాస్కోను హడలెత్తించింది. ఈ పరిణామాల నేపథ్యంలో.. కీవ్ డ్రోన్ దాడుల భయంతో రష్యా ఆదివారం తన యుద్ధనౌకల పరేడ్‌లను రద్దు చేసినట్లు తెలుస్తోంది. భద్రతాపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కొవ్ వెల్లడించారు. రష్యా గత నాలుగు రోజులుగా దాదాపు 150 యుద్ధనౌకలతో విన్యాసాలు నిర్వహించింది. నేవీ డే వార్షిక వేడుకలు పురస్కరించుకుని నేడు రేపు నగరాలైన సెయింట్ పీటర్స్‌బర్గ్, కాలినిన్‌గ్రాడ్, వ్లాదివొస్తొక్‌లలో యుద్ధనౌకల పరేడ్ నిర్వహించాల్సింది. అయితే.. భద్రతాపరమైన కారణాలతో అధికారులు వీటిని రద్దు చేశారు. దేశాధినేత పుతిన్ ఇప్పటికే సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో పర్యటిస్తున్నారు. నేవీ హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించిన ఆయన.. నౌకాదళ విన్యాసాల గురించి ఆరా తీశారు. మరిన్ని యుద్ధనౌకలు నిర్మిస్తామని, నేవీ శిక్షణను ముమ్మరం చేస్తామని.. తద్వారా పోరాట సామర్థ్యాన్ని పెంచుతామని చెప్పారు. మరోవైపు.. ఉక్రెయిన్ ప్రయోగించిన 99 డ్రోన్లను కూల్చేశామని రష్యా రక్షణశాఖ తెలిపింది. నేడు సెయింట్ పీటర్స్‌బర్గ్ సమీపంలో మరిన్ని డ్రోన్లను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. డ్రోన్ల ముప్పుతో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని పుల్కోవో విమానాశ్రయం ఆదివారం తెల్లవారుజామున పదుల కొద్ది విమానాలను నిలిపివేసింది. ఇదిలా ఉండగా.. యుద్ధం మొదట్లో నల్ల సముద్రంలో మోహరించిన పలు రష్యన్ యుద్ధనౌకలను ఉక్రెయిన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. దీంతో క్రిమియాలోని తన నౌకాదళ ఫ్లీట్‌ను రష్యా నోవోరోసిస్క్‌కు తరలించింది.

# వాజ్‌పేయి, ప్రధాని మోడీకి మధ్య కాంగ్రెస్ పోలిక..

- ఇప్పటి బీజేపీ చాలా మార్పులు వచ్చాయి
- నలుగురు సభ్యులతో కార్గిల్ సమీక్ష కమిటిని ఏర్పాటు చేయాలన్న తీరు వాజ్‌పేయిది
- ఆపరేషన్ సింధూర్‌పై చర్చిస్తామంటే పారిపోతున్న వైనం మోడీది
- ప్రధానులు వేరు, బీజేపీ పార్టీ వేరు అంటూ జైరాం రమేష్ వ్యాఖ్యలు..

న్యూఢిల్లీ : కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేష్, ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ ఉగ్రదాడులపై ప్రధాని నరేంద్రమోడీని విమర్శించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి సమయంలో కార్గిల్ యుద్ధ సమయంలో ఉన్న బీజేపీకి, ఇప్పటి బీజేపీ చాలా మార్పు ఉందని అన్నారు. 1999 కార్గిల్ యుద్ధం తర్వాత నలుగురు సభ్యులతో కార్గిల్ సమీక్ష కమిటిని ఏర్పాటు చేయాలనే వాజ్‌పేయి నిర్ణయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రధానిగా ఉన్న వాజ్‌పేయికి, ఇప్పుడు ఉన్న ప్రధాని మోడీ వేరు వేరు అని అన్నారు.
"భారత-పాకిస్తాన్ యుద్ధం ముగిసిన మూడు రోజుల తర్వాత, జూలై 30, 1999న, వాజ్‌పేయి ప్రభుత్వం నలుగురు సభ్యులతో కూడిన కార్గిల్ సమీక్ష కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు, ఆయన కుమారుడు ఇప్పుడు భారతదేశ విదేశాంగ మంత్రి. కమిటీ డిసెంబర్ 15, 1999న నివేదికను సమర్పించింది. ఫిబ్రవరి 23, 2000న తగిన సవరణలతో



పార్లమెంటులో దీనిని ప్రవేశపెట్టారు. దీనిపై కూడా చర్చించారు. కానీ అప్పటి ప్రధాని, పాలక బీజేపీ వేరు" అని జైరాం రమేష్ ట్వీట్ చేశారు.
లోక్‌సభలో సోమవారం జరగనున్న ఆపరేషన్ సిందూర్ పై ప్రత్యేక చర్చ ముందు జైరాం రమేష్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్ని ఇంకా చట్టం ముందు నిలబెట్టలేదని ఆయన అన్నారు. గతంలో ఈ ఉగ్రవాదులే పూంచ్ (డిసెంబర్ 2023), గంగాగిర్ మరియు గుల్మార్గ్ (అక్టోబర్ 2024)లలో జరిగిన ఉగ్రవాద దాడుల్లో పాల్గొన్నట్లు సమాచారం ఉందని చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత అఖిలపక్ష సమావేశానికి మోడీ అధ్యక్షత వహించకపోవడంపై విమర్శలు గుప్పించారు.
భారతదేశం- పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించినట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వాదనపై జైరాం రమేష్ మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌ను ట్రంప్ విందుకు ఎలా ఆతిథ్యం ఇచ్చారని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ట్రంప్ 26 సార్లు యుద్ధాన్ని ఆపినట్లు ప్రకటించుకున్నాడని, 5 ఫైటర్ జెట్లు కూలినట్లు చెప్పాడని ఆయన అన్నారు.



## మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం ఎపి ఎన్జీఓ సంఘం బాధ్యత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధిదేశంలో ఏ ఉద్యోగ సంఘానికీ లేనంత చరిత్ర ఒక్క ఏపీ ఎన్జీజీఓకి మాత్రమే ఉందనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని సంఘం గౌరవ ప్రతిష్టను పెంచే విధంగా బాధ్యతగా సంఘాన్ని బలోపేతం చేసుకునేలా కార్యక్రమాలు నిర్వహించాలని మహిళా ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేరేందుకు కృషి చేస్తామని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. ఏపి ఎన్జీజీఓ మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం గాంధీనగర్ లోని ఎన్జీజీఓ హోమ్ లో చైర్ పర్సన్ వి. నిర్మల కుమారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన విద్యాసాగర్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం సంఘం బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఎన్జీజీవోలో ఉన్న వివిధ శాఖల ఉద్యోగుల సంఘాలలో మహిళా ఉద్యోగ సంఘం కీలకపాత్ర పోషించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మహిళా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు.మహిళా ఉద్యోగుల సంఘం కూడా తాలూకా, జిల్లాస్థాయిలో బలమైన నిర్మాణం చేసుకోవాలని కోరారు. మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న చైల్డ్ కేర్ లీవ్ వినియోగంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను గుర్తించి వాటిని సవరించి, స్పష్టత కలిగించే ఉత్తర్వులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు చాలా కాలంగా బకాయి ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలనీ, పి ఆర్ సి కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న ఆధ్యయన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని మహిళా ఉద్యోగుల సంఘం చేసిన తీర్మానాలను ప్రభుత్వానికి పంపుతామన్నారు.

వైద్య శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు భారంగా మారిన అనవసరమైన యాప్స్ తొలగింపు అంశంలో ఉన్నతాధికారులను కోరతామన్నారు. ఈ విషయంలో మహిళా ఉద్యోగుల ఆవేదన అర్థం చేసుకుంటున్నాన న్నారు. రూరల్ ఏరియాలో మహిళా ఉద్యోగులపై ఒత్తిళ్లు తగ్గించాలన్నారు.

# నేషనల్ హైవే నాలుగు లైన్లుగా విస్తరణ..!

● రూ.5,417 కోట్లతో.21 చోట్ల బైపాస్‌లు ఏర్పాటు ● 219 కి మీల పొడవున విస్తరణ ● వినుకొండ - గుంటూరు రోడ్డు నాలుగు లైన్లుగా విస్తరణ ●రాష్ట్ర ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురుచూపు

●గుంటూరు జిల్లాలో నేషన ల్ హైవే లైన్ లకు మోక్షం..

ఎండింగ్ లో ఉన్న నేషనల్ హైవే రోడ్లలో ఈ ఐదేళ్ల లోగా పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రధానంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వినుకొండ నుండి గుంటూరు వరకు పేరేచర్ల మీదుగా సుమారు 85 కి మీ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరిస్తారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసి ఈ రోడ్లకు మోక్షం కలిగిస్తోంది. ఈ రోడ్డు నాలుగు లైన్లుగా విస్తరించాలని గత కొన్ని సంవత్సరాల నుంచి పల్నాడు వాసులు కోరుతున్నారు. వారి కోరిక ఇప్పుడు నెరవేరినట్లే. నేషనల్ హైవే లోని544 డిలో ఏర్పాటు చేసిన రెండు ప్యాకేజీలను ఈ దఫా పూర్తిగా విస్తరిస్తారు. ఇందుకోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 219 కి మీ విస్తరణకు రూ.5,417 కోట్లు నిధులు కేటాయించింది. ఈ ప్యాకేజీలో 21 ప్రాంతాల్లో బైపాస్ రోడ్లను కూడా నిర్మిస్తారు. ఇందులో గుంటూరు జిల్లాలోని పలు హైవేలు కూడా ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. హైవేలను పూర్తిస్థాయిలో విస్తరించే పనులపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అనంతపురం నుంచి ముచ్చుకోట, గిద్దలూరు, వినుకొండ మార్గంలో 25 కి మీ పరిధిలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో నాలుగు లైన్లు విస్తరించాలంటే కేంద్ర ప్రభుత్వ అటవీ శాఖ అనుమతులు అవసరం. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అనుమతులు సత్వరమే ఇవ్వాల్సిన అవసరం ఉంది. అనుమతులు రావటంలో జాప్యం జరిగితే ఈ అటవీ ప్రాంతంలో ఉన్న 25 కి మీ రోడ్డులు రెండు లైన్ల విస్తరణకే . పరిమితం చేసే అవకాశం ఉంది.. ఏపీలో మరో నేషనల్ హైవే విస్తరణకు గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. నేషనల్ హైవే-544డిలో రెండు ప్యాకేజీలుగా నాలుగు లైన్ల విస్తరణకు లైన్ క్లియర్ అయ్యింది. మొత్తం 219 కిలో మీటర్లను నాలుగు లైన్లుగా హైవేను విస్తరించనున్నారు. మొత్తం రూ.5,417 కోట్లు కేటాయించనున్నారు.. మొత్తం 21 చోట్ల బైపాస్లను కూడా నిర్మించనున్నారు. నేషనల్ హైవే విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.ఏపీలో మరో నేషనల్ హైవే విస్తరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.జాతీయరహదారి-544డి నీ పూర్తిస్థాయిలో విస్తరిస్తారు. ఈ విస్తరణ పరిధిలోకి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు హైవేలు కూడా వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంమొత్తం రూ.5,417 కోట్లు కేటాయించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. తొలుత పల్నాడు జిల్లాలోని వినుకొండ - గుంటూరు రహదారిని నాలుగు వరుసల హైవేగా విస్తరిస్తారు. ఈ మేరకు అధికారులు ప్లాన్ ను రూపొందించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నేషనల్ హైవేలను పూర్తిస్థాయిలో విస్తర్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది. తాజాగా జాతీయరహదారి-544డిలో అనంతపురం నుంచి గుంటూరు వరకు రెండు కీలక ప్యాకేజీలననాలుగు లైన్లుగా విస్తరణకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. కర్నూలు జిల్లా బుగ్గ నుంచి ప్రకాశం జిల్లా గిద్దలూరు మధ్య 135 కిలో మీటర్ల పరిధిలో తొలిసారి విస్తరణ ఉంటుంది.. పల్నాడు జిల్లా వినుకొండ నుంచి గుంటూరు మధ్య ఉన్న 84.80 కిలో మీటర్ల హైవేను పూర్తిస్థాయిలో ఆధునికరించి నాలుగు లైన్లుగా విస్తరిస్తారు. దీంతో ఎంతో కాలంగా వేచి చూస్తున్నా పల్నాడు ప్రాంత వాసుల చిరకాల కోరిక నెరవేరబోతోంది. . మొత్తం 219.80 కిలోమీటర్లు విస్తరణ కోసం రెండు ఎలైన్మెంట్లకు మోర్త్ (కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ) ఎలైన్మెంట్ అప్రూవల్ కమిటీ లైన్ క్లియర్ చేసింది. ఈ రెండు కీలక ప్యాకేజీల నిర్మాణానికి మొత్తం రూ.5,417 కోట్లను. కేంద్ర ప్రభుత్వం కేటాయించింది.ఎన్హెచ్ఏఐఖర్చుకు ఇప్పటికే నిధులు కేటాయించాలనీ నిర్ణయం తీసుకున్నారు. . ఈ రెండు ప్యాకేజీల్లో మొత్తం 21చోట్ల బైపాస్లునిర్మించనున్నారు.. ఈ మేరకు అనుమతి కూడా వచ్చింది. తక్షణమే టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్లకు గడువు విధించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ మేరకు ఇప్పటికే పేపర్ వర్క్ గ్రౌండ్ లెవెల్ లో పూర్తి చేశారు ఈ నేషనల్ హైవే 544డి అనంతపురం నుంచి ముచ్చుకోట, బుగ్గ, కైప, గిద్దలూరు, వినుకొండ మీదగా గుంటూరు వరకు ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో అనంతపురం నుంచి కర్నూలు జిల్లా బుగ్గ వరకు నాలుగు లైన్లుగా విస్తరణ పనులు ఇప్పటికే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 2022లోనేగిద్దలూరు-వినుకొండ మధ్య 135 కి.మీ రెండు వరుసలుగా విస్తరించిఅందుబాటులోకి తెచ్చారు. మిగిలిన బుగ్గ-గిద్దలూరు, వినుకొండ-గుంటూరు మధ్య ఈ నేషనల్ హైవే మాత్రం విస్తరించలేదు. తాజాగా ఈ రెండు చోట్ల కూడా నాలుగు లైన్లుగా విస్తరించనున్నారు. గిద్దలూరు-వినుకొండ మధ్య 135 కిలోమీటర్లు తప్ప.. మిగిలిన రోడ్డంతా నాలుగు లైన్లుగా ఇప్పటికే మారనుంది. కేంద్ర ప్రభుత్వం నేస్తల హైవే బోర్డు తాజా నిర్ణయంతో బుగ్గ-గిద్దలూరు మధ్య 135 కి.మీ విస్తరణ పనులు చేపడతారు.. అందులో 25 కిలో మీటర్లు నల్లమల అటవీ ప్రాంతం మీదుగా ఉంది. ఈ కారణంగా అక్కడ రెండు లైన్లుగా మాత్రమే విస్తరించాలనుకున్నారు.. కానీ ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తితో నాలుగు వరుసలుగా విస్తరించేందుకు మోర్త్ కమిటీ ఆమోదం తెలిపింది. అయితే ఇక్కడ నాలుగు



లైన్లుగా విస్తరించాలంటే.. రాష్ట్ర ప్రభుత్వం వివిధ అనుమతులకు ఇచ్చేందుకు సహకరించాల్సి ఉంటుంది. నల్లమల అటవీ ప్రాంతం కావడంతో ఒకవేళ నాలుగు లైన్లుగా విస్తరణకు అనుమతులు రాకపోతే.. ఆ 25 కిలో మీటర్లు మేరు హైవే రెండు లైన్లకే పరిమితం కావాలని కమిటీ ఇప్పటికే పలు దఫాలుగా సమావేశమై నేషనల్ హైవే అథారిటీ అధికారులకు సూచించింది. వినుకొండ-గుంటూరు ప్యాకేజీలో రోడ్డు.. అమరావతి ఔటర్ రింగ్రోడ్డులో పేరేచర్ల సమీపంలో కలిసేలా నిర్ణయించారు. మొత్తం మీద ఏపీలో నేషనల్ హైవేల విస్తరణకు అడుగులు వేగంగా పడుతున్నాయి. ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలపై ఫోకస్ పెట్టింది.. కేంద్రం నుంచి అనుమతులు రాగానే పనుల్ని వేగవంత చేస్తోంది. పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

### విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు

# సుప్రీం 15 మార్గదర్శకాలు జారీ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో దేశంలోని విద్యా సంస్థల్లో ఆందోళనకరంగా పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టేందుకు సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, మద్దతు అందించేందుకు ఉద్దేశించిన 15 సమగ్ర మార్గదర్శకాలను సర్వోన్నత న్యాయస్థానం తాజాగా జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు స్కూళ్లు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, విశ్వవిద్యాలయాలు, శిక్షణ అకాడమీలు, హాస్టళ్లు సహా అన్ని విద్యా సంస్థలకూ వర్తిస్తాయి. విద్యా ఒత్తిడి, పరీక్షల భయం, సంస్థాగత మద్దతు లోపం వల్లే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది."విద్యా సంస్థల్లో తప్పనిసరి మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు, నియంత్రణ పర్యవేక్షణ ఏర్పాటు చేయాలి " అని సుప్రీం కోర్టులోని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా బెంచ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా " పరీక్షల సమయంలో, విద్యా సంవత్సరం మార్పు సమయంలో చిన్న బ్యాచ్లకు ప్రత్యేక కౌన్సెలర్లు లేదా మెంటార్లను నియమించాలి. వారు గోప్యంగా మద్దతును అందించాలి " అని కోర్టు ఉద్ఘాటించింది. మానసిక ఆరోగ్య శిక్షణ: బోధన, బోధనేతర సిబ్బంది అందరూ సంవత్సరానికి రెండు సార్లు తప్పనిసరి మానసిక ఆరోగ్య శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక సహాయం, ఒత్తిడి సంకేతాల గుర్తింపు, స్వీయ-హాని సందర్భాల్లో స్పందన, సరైన సహాయానికి రిఫరల్ ప్రక్రియలపై దృష్టి ఉంటుంది. విద్యార్థులతో సున్నితంగా, సమగ్రంగా వ్యవహరించేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఇతర ఫిర్యాదులను పరిష్కరించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలి. బాధిత విద్యార్థులకు తక్షణమే మానసిక %-% సామాజిక మద్దతు అందించాలి. తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు మానసిక ఆరోగ్య సాక్షరత, భావోద్వేగ నియంత్రణ, జీవన నైపుణ్యాలను విద్యా కార్యకలాపాల్లో భాగంగా చేర్చాలి. టెలి-మానస్ వంటి జాతీయ సూసైడ్ హెల్ప్లైన్ నంబర్లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్ సైట్లలో పెద్ద అక్షరాలతో స్పష్టంగా ప్రదర్శించాలి. విద్యార్థుల మానసిక ఆరోగ్య రికార్డులను అత్యంత గోప్యంగా నిర్వహించాలి.ఈ మార్గదర్శకాలను నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) 2022 డేటా ఆధారంగా జారీ చేశారు. 2022లో దేశవ్యాప్తంగా నమోదైన 1,70,924 ఆత్మహత్యలలో 13,044 విద్యార్థులవి. అంటే ప్రతి 100 ఆత్మహత్యలలో 8 మంది విద్యార్థులు ఉన్నారని ఎన్సీఆర్బీ నివేదించింది. 2001లో ఈ సంఖ్య 5,425గా ఉండగా, 2022లో 2,248 మంది విద్యార్థులు పరీక్షలలో విఫలమైన కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గణాంకాలు విద్యా సంస్థల్లో ఉన్న సిస్టమాటిక్ లోపాలను స్పష్టంగా సూచిస్తున్నాయని కోర్టు పేర్కొంది.ఈ చారిత్రాత్మక తీర్పు ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో 'నీట్'కు సిద్ధమవుతున్న 17 ఏళ్ల విద్యార్థిని 2023 జూలై 14న ఆత్మహత్య చేసుకున్న కేసు సందర్భంగా వెలువడింది. ఆమె తండ్రి సీబీఐ దర్యాప్తు కోరగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2024 ఫిబ్రవరి 14న ఆ దరఖాస్తును తిరస్కరించింది. దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించిన తండ్రి ఫిర్యాదుతో కోర్టు ఇప్పుడు సీబీఐ దర్యాప్తుకు ఆదేశించింది.సుప్రీం కోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 , 141 ప్రకారం ఈ మార్గదర్శకాలను జారీ చేసింది. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలు తగిన చట్టం రూపొందించే వరకు ఇవి చట్టంగా అమలులో ఉంటాయి. ఈ మార్గదర్శకాలు, సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ రవీంద్ర ఎస్ భట్ నేతృత్వంలోని విద్యార్థుల మానసిక ఆరోగ్య జాతీయ టాస్క్ ఫోర్స్ పనిని మరింత బలపరుస్తాయని కోర్టు తెలిపింది.

# రాష్ట్రంలో సులభతరం కానున్న ఇంటి నిర్మాణ అనుమతులు

● కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం ● ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు ● పేద ప్రజల సొంతింటి కల సాకారం




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో ఏపీలో పరిపాలన సులభతరం చేయడంతో పాటు, ప్రజలకు సేవలను త్వరితంగా అందించడానికి సంకల్పించిన ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు సొంతింటి కల నిజం చేసుకోవడానికి తీపి వార్త చెప్పింది.ఇకపై అనుమతుల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా, కొత్తగా స్వీయ ధ్రువీకరణ పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది.

**ఇంటి నిర్మాణ అనుమతులకు స్వీయ ధ్రువీకరణ పథకం:**ప్రభుత్వం ఈ మేరకు మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. నగరాలు పట్టణాలలో ఇల్లు కట్టుకునే వారికి ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం చాలా ఉపయోగపడుతుంది. పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కల తీరుతుంది. ఇల్లు, భవనాలు నిర్మించాలి అనుకునేవారు స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లను, ఎక్కడైతే ఇంటి నిర్మాణం చేయాలనుకుంటున్నారో ఆ ఖాళీ స్థలానికి సంబంధించిన ఫోటో, పన్ను రసీదు వంటివి లైసెన్స్ ఉన్నటువంటి సాంకేతిక నిపుణులకు ఇవ్వాలి.

**ఇంటి నిర్మాణ అనుమతి ఇకపై ఈజీ :** వాటిపై సంతకాలు చేసి, ఫీజులు చెల్లిస్తే ఎల్ పి టి ఇంటి ప్లాన్ గీసి, అవసరమైన పత్రాలను జతచేసి ఫీజు చెల్లించిన రసీదు తో సహా డెవలప్మెంట్ పర్మిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్ లో వాటిని అప్లోడ్ చేస్తారు. ఆ తర్వాత వెంటనే ఇంటి నిర్మాణ అనుమతి ప్రొసీడింగ్ కాపీ వచ్చేస్తుంది. ప్రొసీడింగ్ కాపీ తీసుకున్న తర్వాత ఇంటి నిర్మాణ పనులను మొదలు పెట్టొచ్చు. ఇక ఈ విధానంలో చాలా సులభంగా ఇంటి నిర్మాణాన్ని చేసుకోవచ్చు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు:**అయితే ఇదే సమయంలో అనుమతులను సులభతరం చేసిన ప్రభుత్వం, గృహనిర్మాణం విషయంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే నోటీసులు ఇచ్చి, అనుమతులను రద్దు చేస్తామని ప్రకటించింది. అంతేకాదు తప్పుడు పత్రాలతో అనుమతులు తీసుకుంటే ఎల్ టి పి ల లైసెన్సును కూడా ఐదేళ్లపాటు రద్దు చేస్తామని ప్రభుత్వ హెచ్చరించింది. నిర్మాణాలకు అనుమతులను సులభతరం చేసి, రూల్స్ అతిక్రమిస్తే క్షమించేది లేదని తేల్చి చెప్పింది.

**అలా చేస్తే అనుమతులు రద్దు:**కచ్చితంగా ప్రతి ఒక్కరూ ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేయాలని ఇల్లు నిర్మాణం చేసేటప్పుడు ఎల్ టి పి లు పరిశీలించి టౌన్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ కు రిపోర్ట్ చేస్తారని, అనంతరం టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ఇంటి నిర్మాణాలను పరిశీలించి, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం పేర్కొంది. ఒకవేళ ఇల్లు, భవనాలు నిర్మించే ప్రదేశంలో నిబంధనల ప్రకారం ఖాళీ స్థలం వదలడంలో తేడా చేసినా , ఒకవేళ పర్మిషన్ లేకుండా అదనపు ఫ్లోర్లు నిర్మించినా భవనానికి సంబంధించిన అనుమతులను రద్దు చేసి చర్యలు తీసుకుంటారు.

# వేల్పుల కాల్పులు చేసిందెవరు?



కడప : వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డికి మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి కౌంటర్ ఇచ్చారు. 'చావు దగ్గరకు వస్తే ఒక చేయి మీసం మెలేస్తా' అనే డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి డైలాగులు ఎందుకు? అని విమర్శించారు. ధైర్యవంతుడు, పెద్ద డైలాగ్స్ కొట్టే సతీష్ రెడ్డి వేల్పుల ఘటనలో ఎందుకు దాక్కున్నావు? అని ప్రశ్నించారు. వేల్పుల కాల్పుల ఘటనలో గన్మెన్ ఫైర్ చేశారా, లేక నువ్వే గన్ లాక్కుని ఫైర్ చేశావా సమాధానం చెప్పాలి? అని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడుతో చెప్పి వైఎస్ రాజారెడ్డి హత్య కేసులో సతీష్ రెడ్డికి ప్రమేయం లేదని చంద్రబాబు నాయుడికి చెప్పి కేసులో లేకుండా చేశాం అని బీటెక్ రవి గుర్తుచేశారు. బీటెక్ రవి, సతీష్ రెడ్డి మధ్య మాటల యుద్ధం సాగుతున్న విషయం తెలిసిందే.'సతీష్ రెడ్డి, నేను 20 ఏళ్లకు పైగా ఒకే పార్టీలో పనిచేశాం. ఆయనపై మాట్లాడటానికి సంశయించి ఈ ప్రెస్ మీట్ పెట్టాం. మేము కాదు మొరిగేది, నారా లోకేష్ అనే ఏనుగును చూసి వైసీపీ వారు మొరుగుతున్నారు. దొంగల సామెత కూడా సతీష్ రెడ్డికి తెలియదు. మేము ఆయన దగ్గరకు వెళ్లలేదు. పార్టీని వీడే రోజు ఏర్పాటు చేసిన విందుకు చాలా మంది రాలేదు. ఆరోజు టీడీపీలో అన్యాయం జరిగిందని కేడర్కు చెప్పినా.. వారు టీడీపీలోనే ఎందుకు ఉన్నారు. సతీష్ రెడ్డి స్వార్థం కోసం పార్టీ మారాడు. రామలింగా రెడ్డి హత్య కేసు ప్రస్తావించారు. మాది ఫ్యాక్షన్ ఫ్యామిలీ అని ఎన్నో సందర్భాల్లో చెప్పా. రాజారెడ్డి హత్య కేసులో సతీష్ రెడ్డి ముద్దాయి. ఆ విషయాన్ని ఒప్పుకుంటారా?. పదవి కోసం హత్య చేశారని మాట్లాడటం విడ్డూరం. ఎంపీపీ పదవి కోసం గొడవ జరిగితే వెంకట సుబ్బయ్య అనే వ్యక్తి చనిపోలేదా?. నువ్వు చేస్తే సంసారం.. మేము చేస్తే ఇంకోటా?' అని బీటెక్ రవి ఎద్దేవా చేశారు.'వైఎస్ రాజారెడ్డి హత్య కేసులో సతీష్ రెడ్డికి ప్రమేయం లేదని చంద్రబాబుతో చెప్పి కేసు లేకుండా చేశాం. వేంపల్లిలో సొంత పోలింగ్ బూతులో కనీసం ప్రభావం చూపలేదు. అలాంటి వ్యక్తిని నారా లోకేష్ పట్టించుకోవాల్సిన అవసరం లేదు. లోకేష్ బాబును ఇష్టానుసారంగా మాట్లాడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయంటే భౌతిక దాడి చేస్తామని కాదు. వేంపల్లి నాలుగు రోడ్లలో మంచం వేసుకుని పడుకో.. నీకు మేము భద్రత కల్పిస్తాం. సతీష్ రెడ్డికి ముప్పు ఉన్నది వైసీపీ నేతలతో.. మాతో కాదు. వేల్పుల కాల్పుల ఘటనలో కూడా సతీష్ రెడ్డిని చంద్రబాబు కాపాడారు. ఇదే విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పాడు. చావు దగ్గరకు వస్తే ఒక చేయి మీసం మెలేస్తా అనే రాజమౌళి డైలాగులు ఎందుకు. మరి అలాంటి సతీష్ రెడ్డి వేల్పుల ఘటనలో ఎందుకు దాక్కున్నాడో. ఏడు ఎన్నికలు పులివెందులలో సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఆ ఎన్నికల్లో రిగ్గింగ్ జరగకుండా మెజారిటీ వచ్చిందని చెప్పగలరా?. వేల్పుల కాల్పుల ఘటనలో గన్మెన్ ఫైర్ చేశారా.. లేక నువ్వే గన్ లాక్కుని ఫైర్ చేశావా సమాధానం చెప్పాలి. ఈ రెండిటికి సమాధానం చెబితే తరువాత మేం మాట్లాడతాం' అని బీటెక్ రవి పేర్కొన్నారు.

# నెల రోజుల్లో ఉపరాష్ట్రపతి ఎన్నిక..

● ఏ క్షణమైనా షెడ్యూల్ రిలీజ్. ● బీజేపీ అభ్యర్థిపై ఉత్కంఠ..?● ఉపరాష్ట్రపతి అభ్యర్థుల రేసులో పలువురు ప్రముఖులు ●ఎన్నిక ఏర్పాట్లు ముమ్మరం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం



న్యూఢిల్లీ: భారత 15 ఉపరాష్ట్రపతిగా ఎవరు అవుతారని దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. భారత అత్యున్నత రాజ్యాంగ బద్ధమైన పదవిలో బీజేపీ అభ్యర్థి ఉంటారా..? ఎన్డీఏ అభ్యర్థి ఉంటారా? లేక అనూహ్యంగా మరెవరినైనా ఉపరాష్ట్ర పదవికి అధికార ఎన్డీఏ ప్రభుత్వం ఎంపిక చేస్తుందా..? అన్న చర్చ దేశవ్యాప్తంగా జరుగుతోంది. అభ్యర్థి ఎవరైనా మరో నెల రోజుల్లోనే ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. ఈ క్షణమైనా ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ని ప్రకటించే అవకాశం ఉంది. మరి ప్రస్తుతం ఉపరాష్ట్రపతి పదవి రేసులో ఎవరెవరున్నారో..? ఎవరి గురించి చర్చ జరుగుతుంది..? అన్నది ఈ స్టోరీలో తెలుసుకుందాం..

**నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ:**పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే జులై 21న ఇప్పటివరకు ఉపరాష్ట్రపతిగా కొనసాగిన జగదీప్ దన్కడ్ ఆరోగ్య కారణాల వల్ల రాజీనామా చేశారు. ఈ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. దీనిపై పార్లమెంట్లో ప్రకటన సహా కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ విడుదల చేయడం.. ఆ నోటిఫికేషన్ కేంద్ర ఎన్నికల సంఘానికి చేరడం వేగంగా జరిగిపోయాయి. ఇక తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సైతం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఆర్టికల్ 324 ప్రకారం భారత ఉపరాష్ట్రపతి పదవికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. ఇందుకోసం ఉపరాష్ట్రపతి ఎన్నికలకు రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ %=ా% లను ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది..ఉపరాష్ట్రపతి ఎన్నికలకు రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రమోద్ చంద్ర మోడీని ఈసీ నియమించింది.. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, రాజ్యసభ సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్లను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమించింది. సంప్రదాయం ప్రకారం, లోక్సభ సెక్రటరీ జనరల్ లేదా రాజ్యసభ సెక్రటరీ జనరల్ను రొటేషన్ ద్వారా రిటర్నింగ్ అధికారిగా నియమిస్తారు. గత ఉపరాష్ట్రపతి ఎన్నికల సమయంలో, లోక్సభ సెక్రటరీ జనరల్ను రిటర్నింగ్ అధికారిగా నియమించారు. అందువల్ల, ఎన్నికల సంఘం న్యాయ మంత్రిత్వ శాఖతో సంప్రదించి, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ సమ్మతితో, 2025లో జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ను రిటర్నింగ్ అధికారిగా నియమించింది.ఉప రాష్ట్రపతి ఎన్నికకి ఇప్పటికే ఈసీ అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుండటంతో ఆగస్టు చివరిలో ఎన్నిక ఉండే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతిని ఉభయసభల ఎంపీలు ఎన్నుకుంటారు. ఇది 788 మంది సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీని కలిగి ఉంటుంది. రహస్య బ్యాలెట్ విధానంలో ఓటింగ్ ప్రక్రియ ఉంటుంది. అధికార ప్రతిపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ఎన్నికల్లో నిలబెట్టవచ్చు. ఉపరాష్ట్రపతి గెలుపు కోసం 392 ఓట్లు అవసరం. అయితే ప్రస్తుతం ఎన్డీఎకు 422 సభ్యుల మద్దతు ఉండటం వల్ల ఖచ్చితంగా వారి అభ్యర్థి గెలుస్తారు. ఓట్ల లెక్కింపు అదే రోజు జరుగుతుంది. గెలుపొందిన అభ్యర్థి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఐదేళ్లపాటు ఉపరాష్ట్రపతిగా, రాజ్యసభ ఛైర్మన్గా కొనసాగుతారు.

**ఉపరాష్ట్రపతి రేసులో ప్రముఖుల పేర్లు:**రాజకీయ, సామాజిక కోణాల్లో ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక ఉండే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నియామకం, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తోను నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక ముడిపడి ఉండే అవకాశం కనిపిస్తోంది. అయితే అధికార పక్షం నుంచి ఆర్ఎస్ఎస్, బీజేపీ అగ్రనాయకత్వం, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల చర్చల అనంతరం ఉపరాష్ట్రపతి అభ్యర్థిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. భారత 15 ఉపరాష్ట్రపతి ఎన్నిక రేసులో అనేక మంది ప్రముఖుల పేర్లు వినిపిస్తున్నాయి. ఇందులో కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి, గవర్నర్లు, ఎంపీల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. రాజకీయ కోణంలో ఎంపిక జరిగితే బీహార్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు సంబంధించిన వారే ఉపరాష్ట్రపతి అభ్యర్థుల ముందుండే అవకాశం ఉంది.ఉపరాష్ట్రపతి అభ్యర్థుల రేసులో ప్రధానంగా నీతిష్ కుమార్, హరివంశ్ నారాయణ్ సింగ్, రామ్ నాథ్ ఠాకూర్ వీకే సక్సేనా, మనోజ్ సిన్హా, రాజ్నాథ్ సింగ్, జేపీ నడ్డా, శశి థరూర్, అరిఫ్ మొహమ్మద్ ఖాన్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి.నీతిష్ కుమార్ ప్రస్తుత బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత, ఎన్డీఎ కూటమిలో కీలక నేతగా ఉన్న నితీష్ కుమార్ పేరు ఉపరాష్ట్రపతి అభ్యర్థి రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. ఓబీసీ సముదాయం నుండి వచ్చిన వ్యక్తి కావడం ప్రస్తుతం బీహార్లో ఎన్నికలు వస్తుండడంతో నితీష్ను కేంద్రంలో కీలక బాధ్యతల్లో ఉంచి బీహార్లో నితీష్ కుమార్ తనయుడికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి ముఖ్యమంత్రి పదవి బీజేపీ తీసుకుంటుందన్న చర్చ జరుగుతుంది

**హరివంశ్ నారాయణ్ సింగ్**

ప్రస్తుత రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్గా ఉన్న హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ఉపరాష్ట్రపతి అభ్యర్థి రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ స్పీకర్గా కొనసాగుతున్నారు. మోడీకి అత్యంత సన్నిహితుడు అనే పేరు ఉంది. ప్రస్తుతం రాజ్యసభ కార్యకలాపాలను రాజ్యసభ ఉపసభాపతిగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు రామ్నాథ్ ఠాకూర్ రామ్ నాథ్ ఠాకూర్ ప్రస్తుత బిహార్ వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నారు. భారతరత్న కర్పూరి ఠాకూర్ కుమారుడు. నై(బార్బర్) సముదాయం నుండి వచ్చిన వ్యక్తి. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఇతనికి ఉపరాష్ట్రపతి పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లుగా చర్చ జరుగుతుంది వీకే సక్సేనా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా పేరు ఉప రాష్ట్రపతి పదవి రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో రెసిడెంట్ గవర్నర్గా కీలకపాత్ర పోషించారన్న పేరు వీకే సక్సేనాకి ఉంది.మనోజ్ సిన్హా ప్రస్తుత జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్. బీజేపీ సీనియర్ నేత ఉత్తరప్రదేశ్లోని పుర్వాంచల్ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి. కశ్మీరు పాలనలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టు 6తో ముగుస్తుంది రాజ్నాథ్ సింగ్ ప్రస్తుతం కేంద్ర రక్షణ మంత్రిగా ఉన్న రాజ్నాథ్ సింగ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తుంది. ప్రస్తుతం రాజ్ నాథ్ వయసు 74 ఏళ్ళు. 75 ఏళ్ల ఫార్ములా నేపథ్యంలో రాజ్నాథ్ను రాజ్యాంగ బద్ద పదవిలోకి పంపుతారనే చర్చ జరుగుతుంది జేపీ నడ్డా జేపీ నడ్డా ప్రస్తుతం కేంద్ర ఆరోగ్య మంత్రి, బీజేపీ అధ్యక్షుడుగా ఉన్నారు. వచ్చే నెలలో బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడు రానున్న నేపథ్యంలో నడ్డాను రాజ్యాంగబద్ధమైన పదవిలోకి పంపుతారన్న చర్చ జరుగుతుంది. రాజ్యసభ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించగల వ్యక్తి బీజేపీకి చెందిన వారైతే సభలో ఎటువంటి ఇబ్బంది ఉండదని బీజేపీ భావిస్తున్నట్లుగా సమాచారం శశి థరూర్ కాంగ్రెస్ లోక్సభ ఎంపీ సీనియర్ నేత శశి థరూర్ పేరునూ ప్రధాని మోదీ పరిశీలించే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఏడాది కాలంగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్న శశి థరూర్.. త్వరలోనే బీజేపీలో చేరతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి పదవికి బీజేపీ అవకాశం ఇస్తుందని రాజకీయంగా చర్చ జరుగుతుంది.అరిఫ్ మొహమ్మద్ ఖాన్ బీహార్ గవర్నర్, మాజీ కాంగ్రెస్ నేత. హిందూ పురాణాలు, గ్రంథాలపై అవగాహన కలిగిన పండితుడిగా ఆరిఫ్కు బీజేపీలో మంచి గుర్తింపు ఉంది. ముస్లిం వర్గానికి చెందిన ఆయనను ఉప రాష్ట్రపతి చేస్తే ముస్లిం ఓటరు పెద సంఖ్యలో ఉన్న బీహార్లో లబ్ది జరుగుతుందన్న ఆలోచనలు బీజేపీ ఉన్నట్లుగా తెలుస్తుంది.ఉపరాష్ట్రపతి అధ్యక్ష పదవి రేసులో ప్రాంతాలు, రాజకీయాలు, సామాజిక కోణాల ఆధారంగా నేతల పేర్లు వినిపిస్తున్నాయి. అధికారికంగా ఎవరు రేసులో ఉంటారనేది మాత్రం కేంద్ర ఎన్నికల షెడ్యూల్ ఆధారంగానే తెలియనుంది. ఈసీ షెడ్యూల్ వెలువడిన తర్వాత బీజేపీ, ఎన్డీఏ పక్షాల సమావేశం.. ప్రతిపక్షాల తరపున ఇండియా కూటమి నేతల సమావేశం తరువాతనే అభ్యర్థులపై స్పష్టత వస్తుంది.

# కరేడు భూములపై వైసీపీ పెద్దల కన్ను

●అందుకు చేయని ప్రయత్నం లేదు

● మాజీ డీజీపీ పూర్ణచంద్రరావు షాకింగ్ కామెంట్స్



విశాఖపట్నం: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ) ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త, మాజీ డీజీపీ జె. పూర్ణచంద్రరావు షాకింగ్ కామెంట్స్ చేశారు. ఆదివారం విశాఖపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నెల్లూరు జిల్లా కరేడు ప్రాంతంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన భూములపై వైసీపీ పెద్దలు కన్నువేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో పులివెందులకు చెందిన విశ్వేశ్వర రెడ్డికి ఈ భూములను జగన్ అప్పజెప్పారని విమర్శించారు పూర్ణచంద్రరావు.జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన పెద్ద స్కామ్ ఇదని పూర్ణచంద్రరావు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఈ భూములను విశ్వేశ్వరరెడ్డికే కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రయాదవ్ నెల్లూరులో కరేడు ప్రాంతానికి వెళ్తామంటే పోలీసులు ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. పోలీసుల చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పూర్ణచంద్రరావు పేర్కొన్నారు.

# మా మనోభావాలను దెబ్బతీస్తున్నారు

### వైసీపీకి పోలీస్ అసోసియేషన్ స్ట్రాంగ్ వార్నింగ్




చిత్తూరు: పోలీసు అధికారులపై వైసీపీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు చిత్తూరు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధికారులు . వైసీపీ నాయకులు అంబటి రాంబాబు, భూమన కరుణాకర్ రెడ్డి, ఎంసీ విజయా నందరెడ్డి చిత్తూరు జిల్లా పోలీసు అధికారులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై పోలీస్ అసోసియేషన్ అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు వైసీపీ నేతలని టార్గెట్ చేసి ఇబ్బందులకు గురిచేశారంటూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సరికావని పేర్కొన్నారు పోలీస్ అసోసియేషన్ అధికారులు.చిత్తూరులో వైసీపీ నాయకుడు ఎంసీ విజయా నంద రెడ్డి బర్త్ డే సందర్భంగా చోటు చేసుకున్న ఘర్షణ వివాదంపై చట్టపరంగా పోలీసులు వ్యవహరిస్తే టూటౌన్ సీఐ, ఎస్ఐలపై విజయా నంద రెడ్డి వ్యక్తిగత దూషణలు చేయడం, అశ్లీల వ్యాఖ్యలకు పాల్పడటం పోలీసు శాఖ గౌరవాన్ని దిగజారుస్తోందని పోలీస్ అసోసియేషన్ అధికారులు చెప్పుకొచ్చారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్లో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గన్మెన్ దిండ్లు, దుప్పట్లు మోసుకెళ్లడంపై గన్మెన్ను సస్పెండ్ చేస్తే భూమన కరుణాకర్ రెడ్డి చిత్తూరు ఎస్పీపై చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. చిత్తూరు జిల్లా పోలీసు శాఖ అన్ని విధాలా చట్టబద్ధంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు అనుచిత వ్యాఖ్యల ద్వారా పోలీసు వ్యవస్థ మనోభావాలను దెబ్బతీసే విధంగా వైసీపీ నేతలు ప్రవర్తించకూడదని హితవు పలికారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్టను దిగజార్చే తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని పోలీస్ అసోసియేషన్ అధికారులు హెచ్చరించారు.

# డేంజర్ దిశగా కో లివింగ్

**క్రమక్రమంగా విస్తరిస్తున్న కల్చర్**
**విపరీతాలతో పెడధోరణి పడుతున్నయువత**



**కో లివింగ్** ఈ పదం చాలా అరుదుగా వింటుంటాము. కానీ ఇప్పుడు ఈ కో లివింగ్ కల్చర్ హైదరాబాద్ నగరంలో శరామామూలుగా మారింది. పెళ్లి కాకుండానే రిలేషన్ షిప్?లో అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి ఓకే హాస్టల్ లేదా ఫ్లాట్ తీసుకొని ఉండటాన్ని కో లివింగ్ అంటారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు కాస్త భిన్నంగా అనిపించినా ప్రస్తుతం ఈ కో లివింగ్ కల్చర్ ట్రెండ్?గా మారింది. హాస్టల్లు మరియు కోలివింగ్ మధ్య తేడాలను తెలుసుకోవడం వలన మీ తదుపరి స్థలాన్ని అద్దెకు తీసుకోవాలనే మీ నిర్ణయాన్ని మరింత సులభతరం చేయవచ్చు. .అసలు ఈ కో లివింగ్ హాస్టల్స్?కు ఎలాంటి అనుమతులు ఉంటాయి? వాటి పర్యవేక్షణ ఎవ్వరిది.? అనే అంశాలను ఇప్పుడు తెలుసుకుందాం

కాలానుగుణంగా తనను తాను మార్చుకొనే మన హైదరాబాద్లో ఓ సరికొత్త ట్రెండ్ వేగంగా దూసుకెళ్తొంది. అదే కో-లివింగ్ కల్చర్. విదేశాల నుంచి ఢిల్లీ, గుర్గావ్, ముంబై, పుణె, బెంగళూరు, చెన్నైలకు విస్తరించిన ఈ కల్చర్ నేడు భాగ్యనగరానికి కూడా పాకింది. తెలుగు రాష్ట్రాల్లోని వైజాగ్, విజయవాడ వంటి ప్రాంతాల్లోనూ కనిపిస్తోంది. ఇది ప్రస్తుతం రాజకీయ రచ్చకు, సామాజిక చర్చకు దారితీస్తోంది. చాపకింద నీరులా విస్తరిస్తోన్న ఈ విధానంపై ఇటీవల కాంగ్రెస్ నేత వీహెచ్ హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కో-లివింగ్ హాస్టళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వాదనకు మెజార్టీ ప్రజలు మద్దతు తెలుపుతుండగా పలువురు వ్యతిరేకిస్తున్నారు. గతంలో ఇలాంటి హాస్టల్స్ ఉన్నా కూడా ఎవరికీ తెలిసేవి కాదు. కానీ, నిర్వాహకులు ప్రస్తుతం పబ్లిక్ గానే వీటి గురించి ప్రకటనలు చేస్తున్నారు.



## కో-లివింగ్ అంటే ఏంటి?



ఒకప్పుడు పరిచయం లేని అమ్మాయి, అబ్బాయి మాట్లాడుకోవడాన్ని తప్పుపట్టేవారు. అందుకే స్కూళ్లు, కాలేజీలన్నీ వేర్వేరుగా ఉండేవి.కాలక్రమంలో భాగంగా కో-ఎడ్యుకేషన్ వచ్చింది. అయితే వారికి హాస్టళ్లు మాత్రం వేర్వేరుగా ఉంటున్నాయి. దానికి అప్డేడ్ వెర్షన్ రూపంలో కో-లివింగ్ వచ్చింది. రక్త సంబంధం, బంధుత్వం, వివాహ బంధం లాంటివి ఏమీ లేని అమ్మాయిలు, అబ్బాయిలు ఒకే హాస్టల్/ఇంట్లో కలిసి ఉండటాన్నే కో-లివింగ్ అంటున్నారు. ఉన్నత చదువులు చదివేవారు, ఐటీ ఎంప్లాయిస్ ఎక్కువగా ఈ కల్చర్కు ప్రాధాన్యత ఇస్తున్నారు.

## కో-లివింగ్ నైతికంగా కరెక్ట్ కాదు..

ఈ కల్చర్ మన దేశానికి సూట్ కాదని, యువత పెడదోవ పడుతుందని మెజార్టీ వ్యక్తులు అభిప్రాయపడుతున్నారు. 18 ఏళ్లు నిండిన యువతీయువకులు కలిసి ఉండొచ్చని సుప్రీం కోర్టు తీర్పు ఉన్నప్పటికీ నైతికంగా, భద్రతాపరంగా కరెక్ట్ కాదంటున్నారు. వారి మధ్య మనస్పర్థలు వచ్చినప్పుడు గతంలోని ఫొటోలు, వీడియోలను బయటపెడతామంటూ బెదిరింపులకు దిగే అవకాశం ఉందంటున్నారు. ఈ హాస్టళ్లపై ప్రత్యేక పర్యవేక్షణ లేదని, కఠిన నిబంధనలు సైతం లేవని అంటున్నారు. అందువల్ల యువతులపై అఘాయిత్యాలు, క్రైమ్ రేట్ పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటికే కో-లివింగ్ జంటలు కేసులు పెట్టుకున్న ఉదంతాలు చాలా ఉన్నాయి.

## లగ్జరీ సౌకర్యాలు.. దిమ్మతిరిగే రేట్లు!

యువతీ యువకులను ఆకర్షించేందుకు కో-లివింగ్ హాస్టళ్ల యజమానులు లగ్జరీ సౌకర్యాలను ఆఫర్ చేస్తున్నారు. బెడ్స్, టీవీ, ఫ్రిజ్, ఏసీ, వైఫై, వాషింగ్ మెషీన్, మినరల్ వాటర్, కిచెన్ సెటప్తో పాటు ఫర్నీచర్, స్విమ్మింగ్ పూల్ వంటి వాటిని కూడా అందిస్తున్నారు. వీటికి సౌకర్యాలను బట్టి హైదరాబాద్లో ఒక్కొక్కరి వద్ద రూ.8వేల నుంచి రూ.25 వేల వరకు వసూలు చేస్తున్నారు. రేట్లు భారీగా ఉన్నప్పటికీ కో-లివింగ్ కు ప్రాధాన్యత ఇచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. మాదాపూర్, కొండాపూర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, KPHB, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో కో-లివింగ్ స్పేసెస్ ఎక్కువగా ఉన్నాయి. ముంబాయి, ఢిల్లీ, కోల్కత్తా, బెంగళూరు వంటి రాష్ట్రాల్లో ఈ తరహా లివింగ్ స్టైల్ ఉండేది. క్రమేపీ అది తెలుగు రాష్ట్రాలకు సైతం పాకింది. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం




ఇద్దరు మేజర్లు కలిసి ఉండడంలో లీగల్?గా ఎలాంటి తప్పులేదని చెబుతున్నా.. ఈ కో లివింగ్ రిలేషన్స్ ద్వారా కొన్ని అబ్యూజ్, క్రైమ్స్?కు దారి తీసే అవకాశాలు కూడా లేకపోలేదు.

కో లివింగ్ అంటూ యువత పెడుదోవ పడుతున్నారని అంటున్నారు సామాజిక వేత్తలు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న కల్చర్?ను హైదరాబాద్?కు సైతం తీసుకువచ్చారని.. అమ్మాయిలు, అబ్బాయిలు ఓకే రూమ్?లో ఉన్నంత సేపు ఎలాంటి సమస్యలు ఉండవు కానీ.. వారి మధ్య మనస్పర్థలు వచ్చినప్పుడు ఇద్దరి కలిసి ఉన్న ఫోటోలు, వీడియోలతో బెదిరింపులకు దిగడం వంటి ఘటనలు సైతం తెరపైకి వస్తున్నాయని అంటున్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా యువత ఇలాంటి కో లివింగ్ రిలేషన్స్?లో ఉంటున్నారని అది మంచిది కాదని అంటున్నారు సామాజికవేత్తలు. కో లివింగ్ హాస్టలు హైదరాబాద్ నగరంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని, సాధారణమైన హాస్టల్స్?కు ఎలాంటి అనుమతులు, నిబంధనలు ఉంటాయో వీటికి కూడా అవే వర్తిస్తాయని అంటున్నారు న్యాయ నిపుణులు.

## హాస్టల్ నిర్వాహకుల దందా

కొందరు హాస్టల్ నిర్వాహకులు అమ్మాయిలను మీ రూమ్ మేట్గా సెట్ చేస్తామంటూ అబ్బాయిలను దోచుకుంటున్నారు. అదే సమయంలో కొందరు కో-లివింగ్ విషయం గురించి తల్లిదండ్రులకు చెబుతామంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్న ఘటనలూ చోటు చేసుకుంటున్నాయి. అలా జరిగేంత వరకు తమ పిల్లలు మరొకరితో కలిసి ఉంటున్నారనే విషయం పేరెంట్స్కు తెలియట్లేదు. పిల్లల కదలికలపై పేరెంట్స్ కూడా ఓ కన్నేయాలని సజెస్ట్ చేస్తున్నారు. కో లివింగ్ కల్చర్ ప్రస్తుతం నగరంలో చర్చనీయాంశంగా మారింది. కో లివింగ్ కల్చర్?ను కొందరు సమర్థిస్తే మరికొందరు మత్రం తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరిస్తున్నారు.

## ట్రెండ్ పేరిట బోల్తా పడొద్దు

ట్రెండ్ ఫాలో అవ్వాలనో, ఎంజాయ్ చేద్దామనే ఉద్దేశంతోనే, స్వేచ్ఛ దొరికిందనో కో-లివింగ్కు మొగ్గు చూపొద్దని పలువురు సూచిస్తున్నారు. అనాలోచితంగా తీసుకునే నిర్ణయాలకు జీవితాంతం మూల్యం చెల్లించాల్సిన పరిస్థితులు ఎదురవుతాయని హెచ్చరిస్తున్నారు.

## షేరింగ్, కేరింగ్ తప్ప మరే ఆలోచనా లేదు..

కలిసి ఉంటున్నారంటే శారీరక సంబంధమేనన్న ఆలోచన నుంచి బయటకు రావాలని పలువురు కో-లివింగ్ పార్ట్నర్స్ అంటున్నారు. కాలానుగుణంగా నైతిక విలువలు, సామాజిక కట్టుబాట్లు మారుతూ ఉంటాయని చెబుతున్నారు. తాము 6 నెలలుగా కలిసే ఉంటున్నామని, తమ మధ్య షేరింగ్, కేరింగ్ తప్ప మరే ఆలోచనలు లేవని వినయ్, రోజా(పేర్లు మార్చాం) పేర్కొన్నారు. కో-లివింగ్ వల్ల అండర్స్టాండింగ్, సర్దుకుపోయేతత్వం తెలుస్తుందని అన్నారు.

## ఈ కల్చర్ విదేశాల్లో సాధారణమే

కో-లివింగ్ కల్చర్ విదేశాల్లో ఎన్నో దశాబ్దాల నుంచి ఉంది. మన దేశం నుంచి చదువు, ఉద్యోగాల కోసం అమెరికా, కెనడా, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా, ఉక్రెయిన్ వంటి దేశాలకు వెళ్లేవారు ఇలా కో-లివింగ్కు మొగ్గు చూపుతున్నారు. ఒకే దేశం, ఒకే ప్రాంతం వాళ్లమనే భావన కోసం, ఖర్చులు తగ్గించుకోవడం, భద్రత, నమ్మకం తదితర కారణాలతో బాయ్స్, గర్ల్స్ కలిసే ఉంటున్నారు. వారి తల్లిదండ్రులకూ ఈ విషయం తెలుసు. దీన్ని సాధారణ విషయంగానే భావిస్తారు. సింగపూర్, మలేషియా, థాయ్లాండ్, జపాన్ లాంటి దేశాల్లో అయితే ఆర్థిక భారం తగ్గించుకోవడానికి ఒకే ఇంటిని షేర్ చేసుకుంటుంటారు. డబుల్, త్రిబుల్ బెడ్ రూం ఇళ్లలో రెండు మూడు చిన్న కుటుంబాలు కలిసి ఉంటుంటాయి. కిచెన్, లివింగ్ ఏరియాను షేర్ చేసుకుంటాయి. కో-లివింగ్ పీజీ హాస్టల్స్ కుప్పలుతెప్పలుగా వెలుస్తున్నాయి. అమ్మాయిని మీరే తెచ్చుకున్నా సరే.. మమ్మల్ని అరేంజ్ చేయమన్నా ఓకే అంటూ కొందరు హాస్టల్ ఓనర్స్ బరితెగిస్తున్నారు. ఒకే గదిలో అమ్మాయి, అబ్బాయి ఉండొచ్చంటూ.. ఊరిస్తూ ప్రకటనలు ఇస్తున్నారు. పోలీసులే మా పార్ట్నర్లు అంటూ కో-లివింగ్ పీజీ హాస్టల్ ఓనర్స్ చీకటి దందా నడిపిస్తున్నారు.

## ఏసీపీ మా వాడే..

డెయిలీ, వీక్లీ, మంత్లీ రూమ్స్ అందుబాటులో ఉంచి.. చీకటి దందాను సాగిస్తున్నారు. ఈ దరిద్రంలో పోలీసులు కూడా భాగస్వాములు అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ దందాకు సంబంధించి తాజాగా ఓ వీడియో బయటకు వచ్చింది. దాంట్లో హాస్టల్ నిర్వాహకుడు ఓ ఏసీపీ పేరు చెప్పి.. అతను తమవాడేనని స్పష్టం చేశాడు. ఈ వ్యవహారం ఇప్పుడు హైదరాబాద్లో సంచలనంగా మారింది.

## కొన్నిచోట్ల గలీజు పనులు..



కో-లివింగ్ హాస్టల్స్ అనేవి సాధారణ హాస్టల్స్ లాగానే ఉంటాయి. కాకపోతే ఇక్కడ వివిధ వయసుల వారు, వివిధ రకాల ఉద్యోగాలు చేసేవారు కలిసి ఒకే చోట ఉంటారు. ఇక్కడ ఉండడం వల్ల కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. చాలామంది ఉద్యోగస్తులు, విద్యార్థులు ఇలాంటి హాస్టల్స్లో ఉండడానికి ఇష్టపడతారు. హైదరాబాద్లో చాలా కో-లివింగ్ హాస్టల్స్ ఉన్నాయి. ముఖ్యంగా మాదాపూర్, జూబ్లీహిల్స్, కొండాపూర్, హైటెక్ సిటీ, బేగంపేట్, కూకట్పల్లి, క్యూ సిటీ, హఫీజ్పేట్ వంటి ప్రాంతాలలో ఎక్కువగా ఉన్నాయి. కొన్నిచోట్ల వీటిని అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా మార్చేస్తున్నారు.

## అద్దె ఖర్చులు తక్కువని..



కో-లివింగ్ హాస్టల్స్లో వైఫై, ఏసీ గదులు, భోజన సౌకర్యం, వాషింగ్ మెషీన్, 24 గంటలు నీటి సౌకర్యం, భద్రత మొదలైన సౌకర్యాలు ఉంటాయి. ఒక్కొక్క హాస్టల్లో ఒక్కో రకమైన సౌకర్యాలు ఉంటాయి. ఇక్కడ ఒంటరిగా ఉండాల్సిన అవసరం ఉండదు. కొత్త వ్యక్తులతో స్నేహాలు ఏర్పడతాయి. అద్దె ఖర్చులు తక్కువగా ఉంటాయని.. ఎక్కువమంది కో-లివింగ్ హాస్టల్స్లో ఉంటారు.

## ఈ జాగ్రత్తలు తీసుకోవాలి..



కో-లివింగ్ హాస్టల్స్ ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. హాస్టల్ భద్రతా సౌకర్యాలను పరిశీలించాలి. హాస్టల్ శుభ్రతను పరిశీలించాలి. హాస్టల్ నియమ నిబంధనలను తెలుసుకోవాలి. హాస్టల్లో ఉండే ఇతర వ్యక్తుల గురించి తెలుసుకోవాలి. హాస్టల్ అద్దె, ఇతర ఖర్చులను తెలుసుకోవాలి. ఈ జాగ్రత్తలను పాటించకపోతే.. మోసపోయే అవకాశం ఉంది.

# చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్

## నాలుగవ టెస్ట్ డ్రా

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇంగ్లండ్ గడ్డపై ఓ టెస్ట్ సిరీస్‌లో 700 పరుగుల మార్కును తాకిన తొలి ఆసియా ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా జరుగుతున్న నాలుగో మ్యాచ్‌లో గిల్ ఈ ఫీట్‌ను సాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లో 85 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద గిల్ ఈ సిరీస్‌లో 700 పరుగులు పూర్తి చేసుకున్నాడు.గతంలో ఇంగ్లండ్ గడ్డపై ఓ టెస్ట్ సిరీస్‌లో 700 పరుగుల మైలురాయిని ఏ ఆసియా బ్యాటర్ తాకలేదు. గిల్‌కు ముందు పాకిస్తాన్ బ్యాటర్ మొహమ్మద్ యూసఫ్ అత్యధికంగా 631 పరుగులు (2006 పర్యటనలో) సాధించాడు.ఇంగ్లండ్ గడ్డపై ఓ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆసియా బ్యాటర్లు

శుభ్‌మన్ గిల్ (ఇండియా)- 700లి- 2025లో- అత్యుత్తమ స్కోరు 269

మొహమ్మద్ యూసఫ్ (పాకిస్తాన్)- 631- 2006లో- అత్యుత్తమ స్కోరు 202

రాహుల్ ద్రవిడ్ (ఇండియా)- 602- 2002లో- అత్యుత్తమ స్కోరు 217

విరాట్ కోహ్లి (ఇండియా)- 593- 2018లో- అత్యుత్తమ స్కోరు 149

సునిల్ గావస్కర్ (ఇండియా)- 542- 1979లో- అత్యుత్తమ స్కోరు 221.

ఓవరాల్‌గా ఇంగ్లండ్ గడ్డపై ఓ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఆసీస్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ పేరిట ఉంది. బ్రాడ్‌మన్ 1930 ఇంగ్లండ్ పర్యటనలో 5 మ్యాచ్‌ల్లో ఏకంగా 974 పరుగులు చేశాడు. బ్రాడ్‌మన్ తర్వాత ఇంగ్లండ? గడ్డపై అత్యధిక పరుగులు చేసిన రికార్డు (విదేశీ ఆటగాళ్లు) మార్క్ టేలర్ (839), వివ్ రిచర్డ్స్ (829), స్టీవ్ స్మిత్ (774), బ్రియాన్ లారా (765) పేరిట ఉంది.నాలుగో బ్యాటర్ ప్రస్తుత ఇంగ్లండ్ పర్యటనలో 700 పరుగుల మార్కును తాకిన గిల్ భారత్ తరఫున ఓ టెస్ట్ సిరీస్‌లో ఈ ఘనత సాధించిన నాలుగో బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు.భారత్ తరఫున ఓ టెస్ట్ సిరీస్‌లో 700 కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్లు

774 - సునీల్ గవాస్కర్ వెస్టిండీస్, 1971 (బయట)

732 - సునీల్ గవాస్కర్ వెస్టిండీస్, 1978/79 (హోం)

712 - యశస్వి జైస్వాల్ ఇంగ్లండ్, 2024 (హోం)

701లి - శుభ్‌మన్ గిల్ ఇంగ్లండ్, 2025 (బయట)

మ్యాచ్ విషయానికొస్తే.. 311 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమిండియా పోరాడుతోంది. తొలి ఓవర్లో ఖాతా తెరవకుండానే రెండు వికెట్లు కోల్పోయి భారత్‌ను శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ ఆదుకున్నారు. వీరిద్దరు మూడో వికెట్‌కు 188 పరుగులు జోడించారు. ఆదిలోనే షాక్ :అయితే చివరి రోజు భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. 90 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద కేఎల్ రాహుల్ బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూ అయ్యాడు. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ 90, వాషింగ్టన్ సుందర్ 4 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. భారత్ స్కోర్ 193/3గా ఉంది.



# జాదవ్‌కు స్వర్ణం పర్నీత్‌కు రజతం



- పాయింట్ తేడాతో పర్నీత్‌కు 'పసిడి' దూరం
- ప్రపంచ వర్సిటీ క్రీడలు

రుర్ ఎసెన్ (జర్మనీ): ప్రపంచ యూనివర్సిటీ క్రీడల్లో భారత ఆర్చర్ సాహిల్ జాదవ్ స్వర్ణంపై పెట్టిన గురి కుదిరింది. పురుషుల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో అతను బంగారు పతకం సాధించాడు. అయితే మహిళల కాంపౌండ్లో పర్నీత్ కౌర్కు తృటిలో పసిడి పతకం చేజారింది. ఆర్చర్లు ఐదు పతకాలతో ఈ పోటీలను ముగించారు. మిగతా మూడు పతకాలు టీమ్ ఈవెంట్లో వచ్చాయి. మిక్స్‌ టీమ్ స్వర్ణం, పురుషుల టీమ్ రజతం, మహిళల టీమ్ కాంస్యం గెలుచుకుంది. ఒలింపిక్ క్రీడ అయిన రికర్వ్లో మాత్రం భారత ఆర్చర్లు నిరాశపరిచారు. పురుషుల కాంపౌండ్ టైటిల్ పోరులో సాహిల్ జాదవ్ గురి అదిరింది. మొత్తం 15 బాణాలను సంధించగా... ఇందులో ఏకంగా 14 షాట్లు కచ్చితత్వంతో లక్ష్యాన్ని చేరాయి. దీంతో పదికి పది పాయింట్లు లభించగా, ఆఖరి బాణం 9 పాయింట్లు తెచ్చింది. దీంతో జాదవ్ 149-148 స్కోరుతో అజయ్ స్కాట్ (బ్రిటన్)పై గెలిచి బంగారం అందుకున్నాడు. అంతకుముందు భారతీయుల మధ్యే జరిగిన సెమీస్లో సాహిల్ 148-148తో కుశాల్ దలాల్తో సమంగా నిలిచాడు. అయితే షూటాఫ్లో సాహిల్ జాదవ్ మెరుగైన స్థితిలో ఉండటంతో ఫైనల్ చేరాడు.

మహిళల కాంపౌండ్లో ఆసియా క్రీడల టీమ్‌ఈవెంట్ స్వర్ణ పతక విజేత అయిన పర్నీత్ కౌర్ దాదాపు స్వర్ణంపైనే గురిపెట్టింది. కానీ ఆఖరి మెట్టుపై అనూహ్యంగా ఒత్తిడికి గురై తృటిలో పసిడి పట్టలేకపోయింది. చివరకు పాయింట్ తేడాతో బంగారాన్ని దూరం చేసుకున్న పర్నీత్ రజతంతో సరిపెట్టుకుంది. ఫైనల్లో ఆమె 146-147 స్కోరుతో మూన్ యాన్ (దక్షిణ కొరియా) చేతిలో ఓడింది. అంతకుముందు క్వాలిఫికేషన్ రౌండ్లో టాపర్గా నిలిచింది. సెమీస్లో 145-144తో ఐదో సీడ్ కిమ్ సూయెన్ (దక్షిణ కొరియా)ను కంగుతినిపించింది.

# నోరిస్‌కు పోల్




స్పా-ఫ్రాంకోర్చాంప్స్ (బెల్జియం): ఫార్ములావన్ బెల్జియం గ్రాండ్ప్రి క్వాలిఫయింగ్ టోర్నీలో మెక్లారెన్ డ్రైవర్ లాండో నోరిస్ పోల్ పొజిషన్ దక్కించుకున్నాడు. శనివారం జరిగిన క్వాలిఫయింగ్ రేసులో నోరిస్ 1 నిమిషం 40.562 సెకన్లలో ల్యాప్ను పూర్తిచేసి అగ్రస్థానం దక్కించుకున్నాడు. ఆదివారం జరగనున్న ప్రధాన రేసును నోరిస్ పోల్ పొజిషన్ నుంచి ప్రారంభించనున్నాడు. 2012లో జాన్సన్ బటన్ తర్వాత బెల్జియం గ్రాండ్ప్రిలో పోల్ పొజిషన్ దక్కించుకున్న తొలి మెక్లారెన్ డ్రైవర్గా నోరిస్ నిలిచాడు. మెక్లారెన్కే చెందిన ఆస్కార్ పియాస్ట్రి 1 నిమిషం 40.647 సెకన్లలో ల్యాప్ను ముగించి రెండో స్థానం దక్కించుకోగా... ఫెరారీ డ్రైవర్ లెక్లెర్క్ 1 నిమిషం 40.903 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. నాలుగుసార్లు ప్రపంచ చాంపియన్, రెడ్బుల్ డ్రైవర్ మ్యాక్స్ వెర్స్టాపెన్ (1 నిమిషం 40.903 సెకన్లు) నాలుగో స్థానంలో నిలవగా... ఏడుసార్లు ప్రపంచ చాంపియన్, ఫెరారీ డ్రైవర్ లూయిస్ హామిల్టన్ (1 నిమిషం 41.939 సెకన్లు) 16వ స్థానానికి పరిమితమయ్యాడు. అంతకుముందు జరిగిన స్ప్రింట్ రేస్లో రెడ్బుల్ డ్రైవర్ మ్యాక్స్ వెర్స్టాపెన్ విజేతగా నిలిచాడు. 24 రేసులో తాజా సీజన్లో ఇప్పటి వరకు 12 రేసులు ముగియగా... డ్రైవర్స్ చాంపియన్షిప్లో పియాస్ట్రి 241 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా... నోరిస్ 232 పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. డిఫెండింగ్ చాంపియన్ వెర్స్టాపెన్ 173 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు.

# అరంగేట్రంలోనే 10 వికెట్లు తీయాలా? కపిల్ దేవ్ ఫైర్



టీమిండియా అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్‌కు దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ అండగా నిలిచాడు. అతనిపై వచ్చిన విమర్శలను తిప్పికొట్టాడు. అరంగేట్రంలోనే 10 వికెట్లు తీయాలా? అని విమర్శకులను ప్రశ్నించాడు. ఓ కుర్రాడి నుంచి అసాధారణ ప్రదర్శన ఆశించడం ఏంటని అసహనం వ్యక్తం చేసాడు. ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌తో అన్షుల్ కంబోజ్ అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. సీనియర్ పేసర్లు ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ గాయపడటంతో అన్షుల్ కంబోజ్‌కు టీమిండియా తరఫున ఆడే అవకాశం దక్కింది. అతను తొలి ఇన్నింగ్స్‌లో 18 ఓవర్లు వేసి 89 పరుగులు ఇచ్చి ఒకే ఒక్క వికెట్ తీసాడు. దాంతో అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. తాజాగా ఈ విమర్శలపై స్పందించిన కపిల్ దేవ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'ఓ అరంగేట్ర పేసర్ నుంచి ఏం ఆశిస్తున్నారు? తొలి మ్యాచ్‌లోనే 10 వికెట్లు తీస్తాడని భావించారా? అతని సత్తాను అంచనా వేయండి పర్వలేదు. అతను తప్పకుండా పుంజుకొని అద్భుత ప్రదర్శన చేస్తాడు. తొలి మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఏ ఆటగాడికైనా కాస్త బెరుకుగా ఉంటుంది. ఎవరైనా సరే కాస్త ఇబ్బంది పడుతారు. అన్షుల్ బౌలింగ్‌లో మంచి నైపుణ్యం ఉంది. తప్పకుండా మెరుగవుతాడు. అతనిపై విమర్శలు గుప్పించడం సరికాదు.'

అని కపిల్ దేవ్ చెప్పుకొచ్చాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు కూడా కాస్త సమయం ఇవ్వాలని సూచించాడు.నాలుగో టెస్ట్‌లో దారుణంగా విఫలమైన జస్‌ప్రీత్ బుమ్రాకు కూడా కపిల్ దేవ్ అండగా నిలిచాడు. 'ఒక్కో బౌలర్ పరిస్థితి భిన్నంగా ఉంటుంది. కాలం మారుతోంది. శరీరాలు సహకరించడం కూడా వేర్వేరుగా ఉంటుంది. జస్‌ప్రీత్ బుమ్రా ప్రస్తుతం ఉన్న పేసర్లలో టాప్ ఆటగాడు. అతని బౌలింగ్ యాక్షన్ కూడా చాలా ప్రత్యేకమైనది. నిలకడగా బంతులేయడం చాలా కష్టం. అతను ఇంత కాలం ఆడుతాడని కూడా అనుకోలేదు. ఇప్పటికీ అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. విలక్షణమైన బౌలింగ్ శైలితో ఇన్నాళ్లు కొనసాగడమే గొప్ప. జస్‌ప్రీత్ బుమ్రాకు హ్యాట్సాఫ్'అని కపిల్ దేవ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో టీమిండియా డ్రా కోసం పోరాడుతోంది. శనివారం ఆట ముగిసే సమయానికి 63 ఓవర్లలో 2 వికెట్లకు 174 పరుగులు చేసింది. 311 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా ఒక్క పరుగు చేయకుండానే యశస్వి జైస్వాల్(0), సాయి సుదర్శన్(0) డకౌట్‌గా వెనుదిరిగారు. క్రిస్ వోక్స్ తన తొలి ఓవర్‌లోనే ఈ ఇద్దర్నీ స్లిప్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఇలాంటి పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(210 బంతుల్లో 8 ఫోర్లతో 87 నాటౌట్), శుభ్‌మన్ గిల్(167 బంతుల్లో 10 ఫోర్లతో 78 నాటౌట్) జట్టును ఆదుకున్నారు. మూడో వికెట్‌కు అజేయంగా 174 పరుగులు జోడించారు. భారత్ ఇంకా 137 పరుగుల వెనుకంజలో అంతకుముందు 544/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ 157.1 ఓవర్లలో 669 పరుగుల కుప్పకూలింది.

# స్విమ్మింగ్‌లో ఐదుగురు అక్కాచెల్లెళ్లు ప్రతిభ

## రాష్ట్ర, జిల్లాస్థాయి పోటీల్లో పతకాల పంట- పోలీస్ శాఖలో జాబ్స్!




నేటికీ ఎంతోమంది ఆడపిల్లలను చిన్నచూపు చూస్తుంటారు. ఆడపిల్లల కంటే మగపిల్లలకే ఎక్కువ ప్రోత్సాహాన్ని అందిస్తుంటారు. వారికే అదనపు సౌకర్యాలను కల్పిస్తుంటారు. కానీ ఓ నిరుపేద కుటుంబం తమ ఆరుగురు ఆడపిల్లలను వెన్నుతట్టి ప్రోత్సహించింది. వారిలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగాలను సంపాదించారు. తమ అక్కల స్ఫూర్తితో ముగ్గురు చెల్లెళ్లు సైతం ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు. ఈ అక్కాచెల్లెళ్లను అందరూ జలకన్యలు అని పిలుస్తున్నారు. తల్లిదండ్రులు గర్వించేలా చేసి, ఆడపిల్లల సత్తా ఏమిటో నిరూపించిన పటేల్ సిస్టర్స్పై 'ఈటీవీ భారత్' స్ఫూర్తిదాయక కథనమిది.అవమానాలను దాటుకొని విజయతీరాలకు ఉత్తరప్రదేశ్లోని వారణాసికి చెందిన అజిత్ పటేల్ పెళ్లి వేడుకలకు ఎలక్ట్రికల్ సామగ్రిని సప్లై చేస్తుంటారు. దీంతోపాటు తన కుటుంబాన్ని పోషించేందుకు ఇతరత్రా పనులూ చేస్తారు. ఈయన సతీమణి పేరు లక్ష్మీ పటేల్. ఈ దంపతులకు ఆరుగురు ఆడపిల్లలు. దీంతో లక్ష్మీ పటేల్ ఎన్నో అవమానాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. కొందరు బంధువులు వారిని ఎగతాళి చేసేవారు. అయినా అవేం పట్టించుకోకుండా, తమ పిల్లలు ముస్కాన్ పటేల్, నాన్సీ పటేల్, ఖుషీ పటేల్, రియా పటేల్, అనన్య పటేల్, వ్రిద్ధి పటేల్లను చదువుల్లో, క్రీడల్లో ప్రోత్సహించారు. అజిత్ పటేల్, లక్ష్మీ పటేల్ గొప్ప సంకల్పం సిద్ధించింది. వారి ముగ్గురు పిల్లలకు ప్రభుత్వ జాబ్స్ వచ్చాయి. ముస్కాన్ పటేల్, నాన్సీ పటేల్లకు స్పోర్ట్స్ కోటాలో ఉత్తరప్రదేశ్ పోలీసు శాఖలో 2023లో హెడ్ కానిస్టేబుల్లుగా ఉద్యోగాలు లభించాయి. ప్రయాగ్ రాజ్లో వారికి పోస్టింగ్ ఇచ్చారు. మూడో కుమార్తె ఖుషీ పటేల్కు బనారస్ (వారణాసి)లోనే స్విమ్మింగ్ కోచ్గా గవర్నమెంటు ఉద్యోగం వచ్చింది. తమ కుమార్తెలు సాధించిన ఈ సక్సెస్ను చూసి అజిత్ పటేల్, లక్ష్మీ పటేల్ ఎంతో సంతోషిస్తున్నారు, గర్విస్తున్నారు. వారణాసిలోనే స్విమ్మింగ్లో ఓనమాలు ముస్కాన్, నాన్సీ, ఖుషీలకు ప్రభుత్వ ఉద్యోగాలు అంత ఈజీగా రాలేదు. అందుకోసం వాళ్లు చిన్నప్పటి నుంచే చాలా శ్రమించారు. 2011 సంవత్సరంలో అందరు పిల్లల్లాగే వాళ్లు కూడా స్విమ్మింగ్ నేర్చుకోవడం మొదలుపెట్టారు. వారణాసిలోని దర్భంగ ఘాట్ వద్దనున్న సరస్వతీ స్విమ్మింగ్ క్లబ్లో వారు ముగ్గురు స్విమ్మింగ్లో ఓనమాలు నేర్చుకున్నారు. ముస్కాన్, నాన్సీ, ఖుషీల ప్రతిభను అప్పట్లో బనారస్ స్విమ్మింగ్ క్లబ్ సెక్రెటరీగా ఉన్న విశ్వనాథ్ భట్టాచార్య గుర్తించారు. స్విమ్మింగ్లో మరిన్ని మెళకువలను నేర్పించేందుకు వారణాసి నగరంలోని సంపూర్ణానంద స్పోర్ట్స్ స్టేడియానికి వారిని ఆయన పంపించారు. ప్రొఫెషనల్గా స్విమ్మింగ్ చేయడం ఎలాగో అక్కడే ముగ్గురు అక్కాచెల్లెళ్లు నేర్చుకున్నారు. 2013లో సబ్ జూనియర్ స్థాయి ఈతల పోటీల్లో పాల్గొనేందుకు ముస్కాన్, నాన్సీ, ఖుషీ ప్రయత్నించారు. కానీ వారికి ఆ అవకాశం దక్కలేదు. అయినా వారు నిరుత్సాహపడలేదు. తమ ప్రాక్టీస్ను కొనసాగించారు. దీంతో అదే ఏడాది వారణాసి పరిధిలో జరిగిన పాఠశాలల జిల్లా స్థాయి పోటీల్లో వీరికి నాలుగు మెడల్స్ వచ్చాయి. 2014 నుంచి 2023 వరకు పతకాల పంట 2014లో ఉత్తరప్రదేశ్లోని లఖ్నవూలో జరిగిన పాఠశాలల రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ ముగ్గురు అక్కాచెల్లెళ్లు సత్తా చాటారు. 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ స్విమ్మింగ్ విభాగంలో మూడో స్థానంలో, ఫ్రీ స్టైల్ రిలే విభాగంలో 2వ స్థానంలో, బ్యాక్ స్ట్రోక్ విభాగంలో 2వ స్థానంలో నిలిచారు. దీంతో వారికి అదే ఏడాది మహారాష్ట్రలోని పుణెలో జరిగిన పాఠశాలల జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే ఛాన్స్ లభించింది. 2015లోనూ పుణెలో జరిగిన ప్రత్యేక ఈతల పోటీల్లో ముస్కాన్, నాన్సీ, ఖుషీ పాల్గొని మెడల్స్ సాధించారు. 2016లో యూపీలోని మీరట్లో జరిగిన ఈతల పోటీల్లోనూ వారు మెడల్స్ కైవసం చేసుకున్నారు. 2023లో పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చే సమయానికి ముస్కాన్కు మొత్తం 72 మెడల్స్ వచ్చాయి. వీటిలో 31 గోల్డ్, 30 రజతాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. 2023లో హెడ్ కానిస్టేబుల్ ఉద్యోగం పొందే నాటికి నాన్సీకి మొత్తం 45 మెడల్స్ వచ్చాయి. వీటిలో 20 గోల్డ్, 12 రజతాలు, 13 కాంస్య పతకాలు ఉన్నాయి. ఖుషీ పటేల్ పాటియాలాలో ఉన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ (ఎన్ఐఎస్)లో డిప్లొమా కోర్సు చేసింది. ఆమె స్విమ్మింగ్లో 2019 నుంచి 2024 వరకు 34 గోల్డ్, 21 రజతాలు, 16 కాంస్య పతకాలను సాధించింది. దీంతో వారణాసిలోనే స్విమ్మింగ్ కోచ్గా ప్రభుత్వ జాబ్ వచ్చింది. పోలీసుశాఖలోనూ ముస్కాన్, నాన్సీ మెరుపులు ముస్కాన్, నాన్సీ ఉత్తరప్రదేశ్ పోలీసు శాఖలో చేరిన తర్వాత కూడా స్విమ్మింగ్లో తమ విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. పోలీసు శాఖ తరఫున పలు పోటీల్లో పాల్గొని వారు మెడల్స్ను గెల్చుకున్నారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ పోలీసు శాఖ తరఫున జాతీయ స్థాయి ఈతల పోటీలకు సన్నద్ధం అవుతున్నారు. ఇందుకోసం వారికి మధ్యప్రదేశ్లోని ఇండోర్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. బటర్ ఫ్లై స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్, బ్యాక్ స్ట్రోక్ రకాల స్విమ్మింగ్ చేయడంలో ముస్కాన్, నాన్సీలకు మంచి పేరుంది. అక్కల బాటలోనే ముగ్గురు చెల్లెళు తమ ముగ్గురు అక్కల విజయగాథను చూసి చెల్లెళ్లు రియా పటేల్, అనన్య పటేల్, వ్రిద్ధి పటేల్ స్ఫూర్తిని పొందుతున్నారు. రియా పటేల్, అనన్య పటేల్ ఇప్పటికే సబ్ జూనియర్ జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొన్నారు. రియాకు 2 గోల్డ్, 2 రజతాలు, 8 కాంస్య పతకాలు లభించాయి. ప్రస్తుతం ఈమె బనారస్లో జరుగుతున్న సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి ఈతల పోటీల్లోనూ పాల్గొంటోంది. 12 ఏళ్ల అనన్య ఇప్పటివరకు జూనియర్ లెవల్ పోటీల్లో 3 బంగారు పతకాలు, 3 రజత పతకాలు, 2 కాంస్య పతకాలను సాధించారు. 8 ఏళ్ల వ్రిద్ధి పటేల్ సైతం ప్రస్తుతం ఈత నేర్చుకుంటోంది. నా కూతుళ్ల శ్రమ ఫలించింది అజిత్ పటేల్ 'మా ముగ్గురు అమ్మాయిలు ముస్కాన్, నాన్సీ, ఖుషీ చాలా శ్రమించారు. అందుకే జాతీయ స్థాయి ఈతల పోటీల్లోనూ పాల్గొనగలిగారు. వారికి ప్రభుత్వ జాబ్స్ వచ్చాయి. వారిని చూస్తే గర్వంగా ఉంది. ఆడపిల్లలూ ఏదైనా సాధించగలరు. అయితే వారిని తల్లిదండ్రులు తప్పకుండా ప్రోత్సహించాలి'అని అజిత్ పటేల్ తెలిపారు.పటేల్ సిస్టర్స్ నా ఆరుగురు కూతుళ్లను చూస్తుంటే గర్వంగా ఉంది లక్ష్మీ పటేల్'నా ఆరుగురు కూతుళ్లను చూస్తుంటే గర్వంగా ఉంది. వాళ్లు మాకు సమాజంలో గుర్తింపు సాధించి పెడుతున్నారు. ఆడపిల్లలను చిన్నచూపు చూడటం ఇప్పటికైనా అందరూ మానుకోవాలి. ఆడపిల్లలు ఉన్నారని, చాలామంది మమ్మల్ని గతంలో అవహేళన చేశారు. మా అమ్మాయిలు సాధిస్తున్న విజయాలతో, అలాంటి వాళ్ల నోళ్లకు తాళాలు పడ్డాయి' అని లక్ష్మీ పటేల్ చెప్పారు.

# వెన్నెల, తన్విలకు కాంస్యాలు




సోలో (ఇండోనేషియా): ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్పు భారత షట్లర్లు వెన్నెల కలగొట్ల, తన్వి శర్మ కాంస్యాలతో ముగించారు. శనివారం మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో వెన్నెల 15-21, 18-21తో లూసి యా (చైనా) చేతిలో ఓడింది. రెండో గేమ్లో వెన్నెల పోరాటం ఆకట్టుకుంది. 15-20తో వెనుకబడిన స్థితిలో మూడు మ్యాచ్ పాయింట్లను కాచుకుంది. కానీ కీలక సమయంలో చేసిన తప్పిదం ఆమెకు ఓటమిని మిగిల్చింది. మరో సెమీస్లో తన్వి 13-21, 14-21తో ఎనిమిదో సీడ్ యిన్ కింగ్ (చైనా)కు తలొంచింది. తొలి గేమ్లో ఓడినా.. రెండో గేమ్లో తన్వి 6-1తో ఆధిక్యంలో నిలిచింది. తర్వాత తడబడి గేమ్తో పాటు మ్యాచ్ను కోల్పోయింది. ఈ టోర్నీలో సింగిల్స్లో ఇద్దరు భారత అమ్మాయిలు పతకాలు గెలవడం ఇదే తొలిసారి.

suryachitramagazine@gmail.com



# రష్మిక మందన్న మైసా షూటింగ్ ప్రారంభం




నేషనల్ క్రష్ రష్మిక మందన్న రవీంద్ర పుల్లె డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్న 'మైసా' అనే పవర్‌ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తో రాబోతున్నారు. ఈ చిత్రం ఇప్పటికే ఆసక్తికరమైన టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో బజ్‌ను సృష్టించింది. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ మైసాను భారీ బడ్జెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మైసా ఈ రోజు పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. దీనికి కోర్ టీం హాజరయ్యారు. సురేష్ బాబు క్లాప్ కొట్టారు. రవి కిరణ్ కోలా కెమెరా స్విచ్ ఆన్ చేశారు. స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేసిన హను రాఘవపూడి ముహూర్తపు షాట్‌కు గౌరవ దర్శకత్వం చేశారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ రేపు హైదరాబాద్‌లో ప్రారంభమవుతుంది. మొదటి షెడ్యూల్‌లో రష్మిక టీంలో జాయిన్ కానుంది. మైసా గోండ్ తెగల బ్యాక్ డ్రాప్ లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది. రష్మిక మందన్న ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవాతర్ లో కనిపిస్తుంది. ఈ చిత్రానికి సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు. మిగతా టెక్నీషియన్స్ విషయంలో సర్‌ప్రైజెస్ వుంటాయి. మొదటగా మ్యూజిక్ డైరెక్టర్ ఎవరో రివీల్ చేయబోతున్నారు. మరిన్ని ఎక్సైటింగ్ అప్‌డేట్స్ రానున్నాయి.

## ఆగస్ట్ 8న థియేటర్స్ లో 'బాలుగాడి లవ్ స్టోరీ'

ఆకుల అఖిల్, దర్శక మీనన్, చిత్రం శ్రీను, గడ్డం నవీన్, చిట్టిబాబు, రేవతి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం 'బాలుగాడి లవ్ స్టోరీ'. శ్రీ ఆకుల భాస్కర్ సమర్పణలో భామ క్రియేషన్స్ పతాకంపై ఆకుల మంజుల నిర్మిస్తున్న చిత్రానికి యల్. శ్రీనివాస్ తేజ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న బాలుగాడి లవ్ స్టోరీ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆగస్ట్ 8న విడుదల కాబోతోంది. ఈ సినిమాను 'సిల్వర్ స్క్రీన్' గణేష్ భారీ రిలీజ్ చేయబోతున్నారు, బాలుగాడి లవ్ స్టోరీ సినిమా ఆద్యాంతం నేటి యూత్ కు నచ్చేలా రొమాన్స్, యాక్షన్, సస్పెన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉండబోతున్నాయి. ఈ సినిమా పట్ల చిత్ర యూనిట్ కు మంచి విశ్వాసం ఉంది. ఆకుల అఖిల్, దర్శక మీనన్, చిత్రం శ్రీను, జబర్దస్త్ గడ్డం నవీన్, జబర్దస్త్ చిట్టిబాబు, రేవతి, లక్ష్మి, రాఘవరావు, మహేష్, సూరజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సమర్పణ శ్రీ ఆకుల భాస్కర్, బ్యానర్ భామ క్రియేషన్స్, రైటర్, డైరెక్టర్ యల్. శ్రీనివాస్ తేజ్, నిర్మాత ఆకుల మంజుల, డి.ఓ.పి రవి కుమార్ నీర్ల, మ్యూజిక్ డైరెక్టర్ ఘనశ్యామ్, ఎడిటర్ యాదగిరి కంజారాలుగా వ్యవహరిస్తున్నారు.



## 'కామాఖ్య' లాంచ్

సమైరా, సముద్రఖని, అభిరామి ప్రధాన పాత్రల్లో అభినయ కృష్ణ దర్శకత్వంలో రూపొందనున్న థ్రిల్లింగ్ 'కామాఖ్య'. మై ఫిల్మ్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై వడ్డేపల్లి శ్రీ వాణీనాథ్, యశ్వంత్ రాజ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా లాంచింగ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సినిమా ప్రారంభోత్స వానికి మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. ఈ వేడుకలో మూవీ టీం అందరూ పాల్గొన్నారు. డైరెక్టర్ అభినయ కృష్ణ ఈ సినిమా కోసం మిస్టీరియస్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ యూనిక్ కథని సిద్ధం చేశారు. ఈ చిత్రంలో ఆనంద్, శరణ్య ప్రదీప్,వైష్ణవ్, ధనరాజ్, రాఘవ, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి గ్యాని సంగీతం అందిస్తున్నారు. రమేష్ కుశేందర్ రెడ్డి డీవోపీగా వర్క్ చేస్తున్నారు. భూపతి యాదగిరి ఆర్ట్ డైరెక్టర్. ఈ చిత్రానికి సంబధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.



## 'మోతెవరి లవ్ స్టోరీ' ట్రైలర్



భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన జీ5లో ఓ అచ్చమైన, స్వచ్ఛమైన తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో 'మోతెవరి లవ్ స్టోరీ' అనే సిరీస్ రాబోతోంది. అనిల్ గీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్‌ను శివ కృష్ణ బుర్రా రూపొందించారు. ఈ విలేజ్ కామెడీ, లవ్ సిరీస్ అందరినీ ఆకట్టుకునేందుకు ఆగస్ట్ 8న జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్ అందరినీ మెప్పించింది. ఇక తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను ఆదివారం నాడు తరుణ్ భాస్కర్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. 'ఇగో ఇదే మా ఊరు.. ఆరె పల్లి.. ఊరుఊరుకో మోతెవరి ఉన్నట్టు.. మా ఊరికి ఓ మోతెవరి ఉన్నడు..' అంటూ ప్రియదర్శి వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన ట్రైలర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. హీరో అనిల్ పరిచయం, హీరోయిన్ వర్షిణితో లవ్ ట్రాక్, ఊర్లోని పెద్దలు, భూ సమస్య, ప్రేమ వంటి అంశాలతో ట్రైలర్‌ను చక్కగా కట్ చేశారు. ఈ ట్రైలర్‌ను చూస్తుంటే ఈ సిరీస్‌ను ఆద్యంతం వినోద భరితంగా మలిచారని అర్థం అవుతోంది. 'పర్శిగాడంటేనే పర్‌ఫెక్ట్', 'ఉశికే ఉడికించుడే' అనే డైలాగ్స్ నవ్వులు పూయించేలా ఉన్నాయి. 'అమ్మాయిలు భలేగా ఉంటరే.. మోసాన్ని కూడా ముద్దుగ చెప్తరే' అంటూ సాగే డైలాగ్ ఎమోషనల్ డెప్త్‌ను కూడా చూపిస్తోంది. ఆగస్ట్ 8న ఈ సిరీస్ అందరినీ అలరించేందుకు రాబోతోంది.

# 'కింగ్‌డమ్'తో ఘన విజయం సాధిస్తా

తెలుగులో రూపొందుతోన్న భారీ చిత్రాల్లో 'కింగ్‌డమ్' ఒకటి. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్స్‌లో 'కింగ్‌డమ్' ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. విజయ్ దేవరకొండ ఖాతాలో మరో ఘన విజయం చేరనుందనే భరోసాను ఈ ట్రైలర్ ఇస్తోంది. 'కింగ్‌డమ్' ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, "గత సంవత్సర కాలంగా 'కింగ్‌డమ్' గురించి ఆలోచిస్తున్నాను. నాకు ఒక్కటే అనిపిస్తుంది. మన తిరుపతి ఏడు కొండల వెంకన్న స్వామి నా పక్కనుండి నడిపిస్తే.. చాలా పెద్దోడిని అయిపోతాను. ఎప్పటిలాగే ఈ సినిమాకి కూడా కోసం ప్రాణం పెట్టి పనిచేశాను. దర్శకుడు గౌతమ్, సంగీత దర్శకుడు అనిరుధ్, నిర్మాత నాగవంశీ గారు, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే అందరూ కూడా ప్రాణం పెట్టి పనిచేశారు. ఇప్పటికీ పనిచేస్తూనే ఉన్నారు. ఆ వెంకన్న స్వామి దయ, మీ అందరి ఆశీస్సులు ఉంటే.. ఈ సినిమాతో ఘన విజయం సాధిస్తాను. జూలై 31న థియేటర్లలో కలుద్దాం." అన్నారు.




నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, "ఈ 'కింగ్‌డమ్' సినిమా మా రెండున్నరేళ్ల కష్టం. నేను, గౌతమ్ 2018లో జెర్సీ సినిమా చేసి జాతీయ అవార్డు అందుకున్నాం. ఆ తర్వాత గౌతమ్ ఐదేళ్ళ నుంచి కష్టపడి రాసిన కథ ఇది. రెండున్నరేళ్ల నుంచి ప్రొడక్షన్ లో ఉంది. తెలుగు ప్రేక్షకులకు ఒక కొత్త రకమైన యాక్షన్ గ్యాంగ్ స్టర్ సినిమాని చూపించబోతున్నాము. మీరు ట్రైలర్ లో చూసింది శాంపిల్ మాత్రమే. విజయ్ దేవరకొండ గారి అభిమానులు గత నాలుగైదు సంవత్సరాలలో ఏం మిస్ అయ్యారో.. ఆ ఇంటెన్సిటీ ఈ సినిమాలో ఖచ్చితంగా కనిపిస్తుంది. అర్జున్ రెడ్డి సినిమాలో విజయ్ గారి కళ్ళలో ఏ ఇంటెన్సిటీ చూశారో.. అది ఇందులో ఉంటుంది. విజయ్ గారి కోసం నేను, గౌతమ్ 100 శాతం ఎఫర్ట్ పెట్టి.. మంచి అవుట్ పుట్ ఇవ్వడానికి ప్రయత్నం చేశాము. జూలై 31 విడుదలవుతున్న ఈ సినిమాని అందరూ థియేటర్లకు వచ్చి ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

# 'చైనా పీస్' టీజర్ చాలా నచ్చింది తప్పకుండా మంచి విజయాన్ని సాధిస్తుంది

నిహాల్ కోధాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాధ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ ని క్రియేట్ చేసింది. మేకర్స్ మేకర్స్ ఈ సినిమా టీజర్ ని రిలీజ్ చేశారు. పీపుల్ స్టార్ సందీప్ కిషన్ టీజర్ లాంచ్ ఈవెంట్ కి ముఖ్య అతిధిగా విచ్చేసి టీజర్ ని లాంచ్ చేశారు. యూనిక్ కాన్సెప్ట్, ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్ ,హ్యూమర్



ఎలిమెంట్స్ తో టీజర్ అదిరిపోయింది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో పీపుల్ స్టార్ సందీప్ కిషన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈవెంట్‌తో మీ అందరిని కలవడం చాలా ఆనందంగా ఉంది. టీమ్ అందరితో కలిసి ఈ టీజర్ ని సెలబ్రేట్ చేసుకోవడం వెరీ హ్యాపీ. నేను ఈవెంట్ కి రావడానికి కారణం నిహాల్. తను టీజర్ పంపించాడు. నాకు చాలా నచ్చింది. తను సినిమాని ప్రేక్షకుల వద్దకు చేరవేయానే ఆరాటం నాకు చాలా నచ్చింది. తను ఈ వేడుకలో మాట్లాడిన మాటలు కూడా నాకు చాలా నచ్చాయి. ఒక సినిమాను తీసి రిలీజ్ చేయడమే పెద్ద సక్సెస్. ప్రేక్షకులకు సినిమా నచ్చితే అదంతా బోనస్ అని భావించాలి. మన ఆలోచనల్ని దేశం మొత్తం చెప్పడానికి బెస్ట్ ప్రాసెస్ సినిమానే. ఫేమస్ అవ్వాలనుకుంటే రీల్స్ చేసి కూడా ఫేమస్ అవ్వచ్చు. ఇది ఒక స్పై ఫిల్మే కాదు స్పై కామెడీ, సీరియస్ కామెడీ కూడా ఉంది. దర్శకుడు ఈ కథని నమ్మాడు. నమ్మింది చిత్రీకరించాడు నిహాల్ సూర్య వీళ్ళందరిలోనూ ఒక నిజాయితీ ఉంది. తప్పకుండా ఆ నిజాయితీని మనందరం అప్రిషియేట్ చేయాలి. ఒక కొత్త ఫిలిం మేకర్స్ కొత్త నటించినప్పుడు ఆ సినిమాకు వెళ్లి వాళ్ళ ఆలోచన ని చూడడం ఒక బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. టీజర్ చాలా బాగుంది. సినిమా కూడా చాలా బాగుంటుందని కోరుకుం టున్నా' అన్నారు.

# 'వన్ వే టికెట్' ఘనంగా ప్రారంభం

డిఫరెంట్ ప్రాజెక్ట్‌లతో, విభిన్నమైన కంటెంట్‌తో వరుణ్ సందేశ్ నిత్యం ప్రేక్షకుల్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం వరుణ్ సందేశ్ హీరోగా 'వన్ వే టికెట్' అనే కొత్త చిత్రాన్ని ప్రారంభించారు. శ్రీపద్మ ఫిల్మ్స్, రంగస్థలం మూవీ మేకర్స్ సంయుక్తంగా ఈ మూవీని జొరిగే శ్రీనివాసరావు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు ఏ. పళని స్వామి దర్శకత్వం వహిస్తున్నారు. వరుణ్ సందేశ్, కుష్బూ చౌదరి హీరో హీరోయిన్లుగా తెరకెక్కనున్న ఈ మూవీ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ చిత్ర ప్రారంభోత్సవ వేడుకకు వచ్చిన ముఖ్య అతిథులు ప్రముఖ నిర్మాతలు సి. కళ్యాణ్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టగా, హర్షిత్ రెడ్డి స్క్రిప్ట్ అందజేశారు. దర్శక, నిర్మాత త్రినాధరావు నక్కిన తొలి సన్నివేశానికి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమానికి టీ ఎస్ రావు అతిథిగా విచ్చేశారు. అనంతరం.. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ .. "వన్ వే టికెట్' టైటిల్ విన్న వెంటనే నాకు కొత్తగా అనిపించింది. పళనిగారు చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. శ్రీనివాసరావు గారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నేను ఇందులో కొత్త పాత్రను పోషించబోతోన్నాను. ఈ స్క్రిప్ట్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. మా సినిమాకు కార్తీక్ మంచి మెలోడీస్ ఇవ్వబోతోన్నారు. త్వరలోనే షూటింగ్ ప్రారంభించబోతోన్నాం. కుష్బూ, మనోజ్ ఈ చిత్రంలో ముఖ్య పాత్రల్ని పోషించనున్నారు. మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన త్రినాధరావు నక్కిన, సి. కళ్యాణ్, హర్షిత్ రెడ్డి, నిందా డైరెక్టర్ జగన్నాథ్ గారికి, టీ ఎస్ రావు గారికి థాంక్స్. అందరి ఆశీస్సులు మా సినిమాకు, టీంకు ఉండాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



# దివి స్టన్నింగ్ లుక్



టాలీవుడ్‌లో గ్లామర్‌తో పాటు అటిట్యూడ్‌కి కూడా ఓ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్న యంగ్ బ్యూటీ దివి వాద్య. బిగ్‌బాస్ షోతో పాపులర్ అయిన ఈ గ్లామరస్ బ్యూటీ ఆ తర్వాత సినిమాలు, ఫ్యాషన్ షోస్, వెబ్ కంటెంట్‌తో మంచి హైప్ తెచ్చుకుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో దివి చేసే ఫోటోషూట్లు తరచూ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా బాలి ట్రిప్‌లో ఆమె వేసుకున్న గ్రీన్ డ్రెస్‌లో ఆమె పెట్టిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హీటెక్కిస్తున్నాయి. గ్రీన్ మల్టీషేడెడ్ డిజైనర్ అవుట్‌ఫిట్‌లో దివి చేసిన ఈ ఫోటోషూట్ గ్లామర్, నేచురల్ వాతావరణం కలబోతగా ఆకట్టుకుంటోంది. ఫీల్డ్ బ్యాక్‌డ్రాప్ మధ్యలో ఆ డ్రెస్‌లో ఆమె చలాకీగా ఇచ్చిన పోజులు అందాన్ని ఓ కొత్త కోణంలో చూపిస్తున్నాయి. తళతళలాడే స్కిన్ టోన్, లాంగ్ హెయిర్, సింపుల్ మేకప్‌తో దివి ఇచ్చిన అటిట్యూడ్ కూడా ఈ లుక్స్‌కు హైలైట్ అయ్యింది. ఈ గ్లామరస్ లుక్ బికినీకి ఏమాత్రం తీసిపోనిది అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దివి కెరీర్ విషయానికి వస్తే, మోడలింగ్ ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ బ్యూటీ, బిగ్‌బాస్ షో ద్వారా మాస్ ఆడియెన్స్‌కి పరిచయమైంది. ఆ తర్వాత 'ఏటిఎం', 'రుద్రంగి' వంటి సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసింది. అయితే ఆమె అందానికి టాలీవుడ్‌లో ఇంకా అంతగా క్లిక్కయ్యే రోల్స్ రాలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఆమె క్రేజ్ రెట్టింపైపోతోంది. ఈ మధ్యకాలంలో దివి ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లపై కూడ కొన్ని వెబ్ షోస్, షార్ట్ ఫిలిమ్స్‌లో నటిస్తోంది. ట్రెడిషనల్ నుండి ట్రెండీ ఫ్యాషన్ వరకూ ఆమె ఫోటోషూట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గ్లామర్‌తో పాటు క్యారెక్టర్ నెరేటివ్ ఉన్న పాత్రలపై దివి ఆసక్తిగా ఉంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044